# ANDHRA PRADESH
# LEGISLATIVE ASSEMBLY DEBATES

అధికార నివేదిక

OFFICIAL REPORT

గురువారము, మార్చి 13, 2003

11వ శా. స. X స. వాల్యూం -- IV నంబరు --1

శక సంవత్సరము - 1924, ఫాల్గుణం - 22

**THURSDAY, THE 13th MARCH, 2003**

**11 L.A. X S. VOL-- IV No. - 1**

22 - PHALGUN , 1924 - S.E.

#

శాసనసభ సచివాలయము

పబ్లిక్ గార్డెన్స్

హైదరాబాదు - 500 004.

**LEGISLATURE SECRETARIAT**
**PUBLIC GARDENS**
**HYDERABAD**
500 004.

ఆంధ్రప్రదేశ్ శాసనసభ

ప్రధాన అధికారులు

సభాపతి : శ్రీమతి కె. ప్రతిభా భారతి

| | | |
|---|---|---|
| ఉప సభాపతి | : | శ్రీ కె. హరీశ్వరరెడ్డి |
| అధ్యక్షుల పేర్ల పట్టిక | : | శ్రీ ఎం .వి. కృష్ణారావు<br>శ్రీమతి బి. శోభానాగిరెడ్డి<br>శ్రీ కె. జయరాం<br>శ్రీ ఆర్. ప్రకాష్ రెడ్డి<br>శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్<br>డా. కె. హరిబాబు |
| కార్యదర్శి | : | శ్రీ కె. తుల్జానంద్ సింగ్ |
| సంయుక్త కార్యదర్శి | : | శ్రీ ఎస్. వి. రామిరెడ్డి |
| ఉప కార్యదర్శులు | : | శ్రీమతి వి. జయకుమారి<br>శ్రీ పి.కాశిరాజు<br>శ్రీ కె. హరినారాయణ రావు<br>శ్రీ పి. వెంకటరామారావు<br>శ్రీ ఎం .ఎ.సిద్దిఖి |
| సహాయ కార్యదర్శులు | : | శ్రీ ఎస్.ఆర్.సి. నర్సరాజు<br>శ్రీ బి. పద్మారెడ్డి<br>శ్రీ జి. ఎస్. గోపాలకృష్ణ<br>శ్రీ జి . నారాయణరెడ్డి<br>కుమారి బి.కె.ఆర్.లక్ష్మి<br>శ్రీ ఐ. రాధాకృష్ణమూర్తి<br>శ్రీ ఎస్. వెంకటేష్<br>శ్రీ ఎస్. రాజ సదారామ్<br>శ్రీ యు. జగదీశ్వర్ |
| చీఫ్ రిపోర్టర్ | : | శ్రీ ఎం. పాండురంగాచార్య |

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు
## అధికార నివేదిక

## ( పదవ సమావేశము )
**గురువారము, మార్చి 13, 2003**

**సభ ఉ. గం. 8.30 ని.లకు సమావేశమైనది**

**( గౌ. సభాపతి అధ్యక్ష స్థానములో ఉన్నారు )**

----------

### విషయ సూచిక

1. సభా కార్యక్రమము
2. నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు
3. నక్షత్రపు గుర్తు లేని ప్రశ్నలు – వ్రాతపూర్వక సమాధానములు
4. జీరో అవర్
5. అర్జీల సమర్పణ
6. సభా సమక్షంలో ఉంచిన పత్రము
7. 2003–04 సం.నకు గాను వార్షిక ఆదాయ, వ్యయ పట్టిక (బడ్జెట్)
   గ్రాంట్ల కొరకు అభ్యర్థన

అభ్యర్థన నెం. V (5) – రెవిన్యూ, రిజిస్ట్రేషన్ మరియు సహాయం
అభ్యర్థన నెం. X (10) – హోం శాఖ
అభ్యర్థన నెం. VI (6) – ఆబ్కారీ
అభ్యర్థన నెం. VII (7) – వాణిజ్య పన్నులు
అభ్యర్థన నెం. VIII (8) – రవాణా
(ప్రతిపాదించబడినవి)

8. 304వ నియమం క్రింద ప్రస్తావించబడిన అంశం
రాష్ట్రంలో ఇ-సేవ మరియు ఇతర ఐటి సేవల ములు గురించి

9. 2003-04 వ సంవత్సరమునకు వార్షిక ఆదాయ, వ్యయ పట్టిక (బడ్జెట్)
డిమాండ్స్‌పై చర్చ
అభ్యర్థన నెం. XXX (30) – సహకారం
అభ్యర్థన నెం. XXVII (27) – వ్యవసాయం
అభ్యర్థన నెం. XXXVIII (38) – పౌర సరఫరాల నిర్వహణ
అభ్యర్థన నెం. XXVIII (28) – పశుసంవర్థన, మత్స్యాగారము

10. ప్రకటన
గౌ. సభ్యుడు శ్రీ ఆర్. సాయినాథ్‌గౌడ్ అరెస్ట్ గురించి

----------

## సభా కార్యక్రమము

**(The Hon'ble Members belonging to Congress Party and CPM were on their legs and pleaded to take up their adjournment motion notices.)**

MADAM SPEAKER: The adjournment motion notice given by Dr. Y.S. Rajasekhara Reddy and others, regarding forcible collection of water cess from the farmers and reduction of ration cards from the poor and downtrodden by the state government on the conditions laid down by the world bank inspite of severe drought prevailing in the state has been disallowed.

The second notice for adjournment motion given by Sri N. Narasimhaiah and others regarding, cancellation of ration cards on the conditions of world bank during drought situation in the state and issue of new cards thereby reducing 40-45% ration cards and rice subsidy has also been disallowed.

(Interruptions)

శ్రీ జె.సి. దివాకరరెడ్డి(తాడిపత్రి): మేము ఇన్ని ఎడ్జర్న్‌మెంట్ మోషన్స్ ఇచ్చినప్పటికీ మీ అయిదేళ్ల పీరియడ్‌లో ఒక్కటైనా ఎలౌ చేశారా?

శ్రీ నోముల నర్సింహయ్య(నక్రెకల్): మాకు ఈ ఇబ్బందేమిటి మేడమ్? అయిదున్నర లక్షల కార్డ్స్ తీసేశారు. మల్టీపర్పస్ సర్వే పేరుతో 40% నుండి 45% కార్డ్స్ ఊడపీకుతున్నారు. మంత్రివర్యులు వస్తే నేను తీసుకెళ్లి చూపిస్తాను.

శ్రీ ఎన్. రఘువీరారెడ్డి(మడకశిర): సబ్జక్ట్‌లోకి పోను. మాట్లాడటానికి అవకాశం ఇవ్వండి మేడమ్.

MADAM SPEAKER: You give notice, I will post it on Monday, the 17th March, 2003 and allow you to discuss.

SRI N. RAGHUVEERA REDDY: Kindly give us opportunity to convince the chair, madam. స్టేట్‌మెంట్ ఇవ్వమని చెప్పండి మేడమ్.

డా. వై.ఎస్. రాజశేఖరరెడ్డి(పులివెందుల): అధ్యక్షా, ఇంత తీవ్రమైన కరువు రాష్ట్రంలో నెలకొని ఉన్నది. రాష్ట్రంలో ఇంత కరువు ఉన్నప్పటికీ వరల్డ్‌బ్యాంక్ రేషన్‌కార్డ్స్ రెడ్యూస్ చేయమని, వాటర్‌సెస్ వసూలుచేయమని డైరెక్షన్స్ ఇచ్చిందట. ఇది నిజం అవునా, కాదా? Whether it is a fact or not? వరల్డ్‌బ్యాంక్ ఈవిధమైన డెసిషన్ ఇచ్చిందనే విషయం నిజమా, కాదా?

SRI Y. RAMAKRISHNUDU: I fully object to this, madam. Once the adjournment motion is rejected, no Member is entitled to speak any thing on the subject. It is very clear. If they want to discuss the subject, let them give notice, we are prepared to answer it. But demanding a statement from the Minister or from the Government cannot be a routine practice. If there is any thing extraordinary thing then we will come out with a statement.

SRI PONNALA LAKSHMIAH(Janagom): Madam, the Minister for Legislative Affairs is accepting that it is an ordinary thing.

DR. Y.S. RAJASEKHARA REDDY: I will not go into the subject. ఇది మేము సీరియస్ ఇష్యూ అని అనుకుంటున్నా దురదృష్టవశాత్తు వారు ఆ మేరకు అనుకోవటంలేదు. వారికి ఇది సీరియస్ ఇష్యూ అని అన్పించటంలేదు. ప్రజలకు సంబంధించి ఇంత సీరియస్ ఇష్యూను ఏవిధంగా పరిష్కరిస్తే బాగుంటుందో ఆలోచించమనండి. ఒక స్టేట్‌మెంట్ అయినా ఇప్పించండి. పేపర్లో వచ్చింది నిజమా, కాదా అనే ఒక్క మాట చెప్పమనండి. మీరు 304కు ఒప్పుకుంటున్నారు. కాని ఇప్పటికే ఇచ్చిన 304లు చాలా పెండింగ్‌లో ఉన్నాయి.

మేడమ్ స్పీకర్: మీరు ప్రయారిటీ డిస్కస్ చేసి ఇస్తే అట్లాగే పోస్ట్ చేస్తాను.

డా. వై.ఎస్. రాజశేఖరరెడ్డి: రోజుకు ఒక ప్రయారిటీ వస్తూంటుంది. ప్రజలకు సంబంధించిన సమస్యలు వస్తూంటాయి. వాటిని పట్టించుకోకుంటే ఎట్లా?

శ్రీ నోముల నర్సింహయ్య: మంత్రిగారు వేరే ఫామ్‌లో రమ్మంటున్నారు. ఇప్పటిదాకా ఎన్నో 304లు డిస్కషన్‌కు రాలేదు. షార్ట్‌నోటీస్ క్వశ్చన్‌లు మాత్రం 1, 2 వచ్చాయి. ప్రజలను, సభను ప్రభుత్వం కాన్ఫిడెన్స్‌లోకి తీసుకోవాలా, వద్దా? ప్రపంచబ్యాంక్ పెట్టిన అవసరంలేని కండిషనాలిటీస్ లెటర్ మీకు కావాలంటే పంపిస్తాను.

MADAM SPEAKER: No, I will not allow you to go into the subject.

SRI NOMULA NARASIMHAIAH: This is the letter. If they want, through you I will send it to them.

శ్రీ వై. రామకృష్ణుడు: ఏదైనా సీరియస్ ఇష్యూ ఉన్నప్పుడు ఎదుటివారితో ఇది సీరియస్ ఇష్యూ అని చెప్పించుకోవలసిన అవసరం ప్రభుత్వానికి లేదు. If there is any serious issue, the Government is attending to them. We are taking all serious issues into consideration and we are attending every thing. మనకు అసెంబ్లీలో ఒక ప్రొసీజర్, పద్ధతి ఉంది. ఆ ప్రొసీజర్ ప్రకారం రండి. We are ready to answer it.

**ఉ.8.40**

## నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు
## ''బ్రైట్ బాయిస్ స్కీం '' నిధుల స్వాహా

**ప్రశ్న నెం.171(5998)**

సర్వశ్రీ ఎమ్.వి.మైసూరా రెడ్డి (కమలాపురం), జె.సి.దివాకర్ రెడ్డి,పి.రామచంద్రారెడ్డి(పీలేరు), సంబాని చంద్రశేఖర్(పాలేర్),కన్నా లక్ష్మీనారాయణ(పెదకూరపాడు),టి.జీవన్ రెడ్డి (జగిత్యాల) – గౌరవనీయులైన గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారాః

అ. రాష్ట్రంలో గిరిజన సంక్షేమ శాఖ bright boys పథకాన్ని అమలు చేస్తున్న విషయం వాస్తవమేనా?

ఆ. అధికార్లు, దిగువ శ్రేణి సిబ్బంది అధిక మొత్తంలో సదరు పథకం యొక్క నిధులను స్వాహా చేసిన విషయం ప్రభుత్వ దృష్టికి వచ్చిందా?

ఇ. అయితే, అవినీతికి పాల్పడిన వ్యక్తులపై ప్రభుత్వం తీసుకున్న చర్య ఏమిటి?

**గిరిజన సంక్షేమం, వికలాంగుల సంక్షేమ శాఖ మంత్రి(శ్రీమతి ఎమ్.మణి కుమారి):**

అ. అవునండీ.

ఆ. అవునండీ. రంగారెడ్డి, హైదరాబాదు జిల్లాలలో దుర్వినియోగ సంఘటన ఒకటి ప్రభుత్వ దృష్టికి వచ్చింది.

ఇ.	తప్పు చేసిన అధికారిని ప్రభుత్వ సర్వీస్ నుండి తొలగించడమయింది. ఇప్పటికే క్రమశిక్షణ చర్య ప్రారంభించడమయింది.

డా.ఎమ్.వి.మైసూరా రెడ్డిః స్పీకర్ మేడమ్, ఇది చిన్న ప్రశ్న లాగా కనిపిస్తుంది కాని తీగ లాగితే డొంకంతా కదిలినట్లు ఇందులో పెద్ద అవినీతి కుంభకోణమే వుంది. Bright boys scheme కు సంబంధించి ప్రీ-మెట్రిక్ స్కాలర్‌షిప్పులకు సంబంధించిన కుంభకోణం లాగా దీనిలో కూడా smart officers ప్రజాధ నాన్ని దుర్వినియోగం చేసిన సంఘటన వెలుగులోకి వచ్చింది. మంత్రి గారు కూడా ఇది జరిగిందని ఒప్పుకున్నారు. ఒక అధికారిని కూడా తొలగించడం జరిగిందన్నారు. అయితే దీనిలో చాలామంది అధికారులు involve అయ్యారు. వారి మీద ఎందుకు చర్య తీసుకోలేదు? ఈ కుంబకోణం మీద ప్రభుత్వం తీసుకున్న చర్యల గురించి స్పష్టంగా చెప్పలేదు. ఇదేదో స్మాల్ ఇన్సిడెంట్ లాగా తీసుకున్నారు. కాని, ఇందులో కమీషనరు వరకు పెద్ద అధికారులంతా ఇన్‌వాల్వ్ అయ్యారు. ప్రీ మెట్రిక్ చదివే గిరిజన విద్యార్థులు మంచి మంచి పెద్ద స్కూళ్లలో చదవడం కోసం, వారిలో న్యూనతా భావం తగ్గించడం కోసం ఆ విధ్యార్థులను ఆ స్కూళ్లలో చదివించడానికి ఒక స్కీమ్ వుంది. అందుకు గాను విద్యార్థులను సెలెక్ట్ చేయడానికి ఒక సెలక్షన్ కమిటీ వుంటుంది. ఆ కమిటీకి కమీషనర్ అధ్యక్షత వహిస్తారు. హైదరాబాదులోని గీతాంజలి, గుడ్‌షెఫర్డ్ ఇలాంటి మంచి స్కూళ్లలో అర్హత గల గిరిజన విద్యార్థులను చేర్పించడం జరుగుతుంది. ఇలాంటి సందర్భాలలో గిరిజన సంక్షేమ శాఖ అధికారులు అలాంటి స్కూళ్ల యాజమాన్యాలతో కుమ్మక్కై కోట్లాది రూపాయల నిధులను దుర్వినియోగం చేస్తున్నారు. దీనికి సంబంధించి విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్‌వారు కూడా ఒక నివేదిక ఇవ్వడం జరిగింది. ఆ నివేదిక కంటే ముందే ఈ విషయంలో జరుగుతున్న అవకతవకలపై ఆడిట్ రిపోర్ట్‌లో కూడా పేర్కొన్నారు. కాని, ఆ ఫైల్‌ను తొక్కిపెట్టి అధికారుల తప్పిదాలను దాచిపెట్టడానికి ప్రభుత్వం ఎందుకు ప్రయత్నిస్తుందో చెప్పాలి.

శ్రీమతి ఎం . మణికుమారి : అధ్యక్షా, గతంలో గీతాంజలి స్కూలులో చదువుకున్న విద్యార్థుల రిజల్ట్ సరిగ్గా రానందువల్ల, ఆ స్కూలును DTWO విజిట్ చేసినప్పుడు ఆ స్కూలు వాళ్లు తీసుకున్నంత గ్రాంట్ల మేరకు విద్యార్థుల సంఖ్య లేనందువల్ల కొంత మంది విద్యార్థులను ఆ స్కూలు నుండి తీసివేయడమైనది. విజిలెన్స్ రిపోర్టు మేరకే ఒక DTWO ను, ఒక జూనియర్ అసిస్టెంటును సర్వీసు నుండి రిమూవ్ చేయడం అయినది. మిగిలిన వారి మీద యాక్షన్ తీసుకోవడం జరుగుతున్నదని గౌరవ సభ్యులకు చెప్పడం జరిగింది. ఇప్పటివరకు అక్కడ జరిగిన మిస్‌యూజ్ కు సంబంధించి పై వారి దగ్గర నుండి వడ్డీతో సహా రికవరీ చేయడం జరిగింది.

శ్రీ జె.సి. దివాకర రెడ్డి: అధ్యక్షా,ఈ కేసులో ఎంతోమంది అధికారులు ఇన్‌వాల్వ్ అయితే మంత్రిగారు చెపుతున్నది కేవలం ఒకరినో ఇద్దరినో సస్పెండ్ చేశామని. అయితే వారి పేర్లు ఏమిటో చెప్పవలసిందిగా కోరుతున్నాను. కాని విజిలెన్సు వారుఈ కేసుకు సంబంధించి మొత్తం పన్నెండు మంది ఆఫీసర్ల పైన రిపోర్ట్ చేశారు. మరి వారి పై యాక్షన్ తీసుకోకుండా ఎందుకు వివక్షత చూపించారు? అదేవిధంగా వరంగల్ జిల్లాకు చెందిన తెలుగు మహిళ అధ్యక్షురాలు సత్యవతి రాథోడ్ అనే ఆమె ఇందులో ఇన్‌వాల్వ్ అయింది. ఆమె నర్సింగరావు అనే ఒక బ్యాంకు ఆఫీసరు పరిచయంతో డబ్బు డ్రా చేయడం జరిగింది. ఇది మొదటి సారి కాదు, రెండవ సారి ఈ విషయం వెలుగులోకి వచ్చింది. దీనికి సంబంధించి ఆఫీసర్ల పైన యాక్షన్ తీసుకోకుండా కేవలం ఒక జూనియర్ అసిస్టెంటు పైన యాక్షన్ తీసుకోవడం ఈ ప్రభుత్వానికి తగునా?

డా. కె. లక్ష్మణ్(ముషీరాబాద్): మేడమ్ స్పీక ర్, మంత్రి గారు చెప్పిన ఈ ఉదంతంలో కోట్లాది రూపాయలు గల్లంతయింది. ఈ స్కీముకు సంబంధించి జిల్లాల వారీగా విద్యార్థులను గుర్తించడంలో ఈ సంక్షేమ శాఖ వారు సంబంధిత స్కూళ్లతో కుమ్మక్కై, బోగస్ పేర్లతో అనామకులైన విద్యార్థులను ఆ స్కూళ్లలో చేర్పించినట్లు చూపిస్తున్నారు. కాని, ఆవిద్యార్థులు ఆ స్కూళ్లల్లో చదువుతున్నారా లేదా అని పరిశీలించే యంత్రాంగం లేదు. ఏ ప్రాతిపాదికన ఆ విద్యార్థులను ఆయా స్కూళ్లలో

చేర్పిస్తున్నారు. ఇంతవరకు మీరు ఆ స్కూళ్లలో చేర్పించిన విద్యార్థుల వివరాలను జిల్లాల వారీగా ఇవ్వాలని కోరుతున్నాను. దీనికోసం ఎంత బడ్జెట్ కేటాయిస్తున్నారు? అదే విధంగా విద్యార్థులు ఆయా స్కూళ్లలో వున్నారా లేరా అనే విషయాన్ని తెలుసుకోవడానికి ఒక యంత్రాంగాన్ని ఏర్పాటు చేస్తారా?

అధ్యక్షా, ఇది చాలా పెద్ద ఉదంతం . రాష్ట్రవ్యాప్తంగా అనేక జిల్లాలలో ఈ స్కీమ్ కింద కోట్లాది రూపాయల ప్రభుత్వ ధనం దుర్వినియోగం అవుతున్నది కాబట్టి ఈ విషయాలన్నీ వెలుగులోకి తీసుకువచ్చి సమగ్రంగా విచారించడానికి ఒక సభా సంఘాన్ని ఏర్పాటు చేస్తే అన్ని వాస్తవాలు బయటికి వచ్చే అవకాశముంది. కాబట్టి ఈ వుదంతంపై ఒక సభా సంఘాన్ని నియమించాలని మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ సున్నం రాజయ్య(భద్రాచలం): అధ్యక్షా, the best available schools కి సంబంధించి జిల్లాల వారీగా ఎంత కేటాయిస్తున్నారు? మీరు కేటాయించే మొత్తం జనాభా ప్రాతిపదికన కేటాయిస్తున్నారా లేదా? ఈ పథకం సక్రమంగా అమలు జరుగుతున్నదా లేదా అన్న విషయాన్ని మానిటరింగ్ చేయడానికి జిల్లా స్థాయిలో అధికారులను పెట్టాలని కోరుతున్నాను. వాటి పర్యవేక్షణ బాధ్యతలను ప్రజాప్రతినిధులకు అప్పగిస్తారా. అదే విధంగా గవర్నింగ్ బాడీ మీటింగ్స్‌లో వారు చేసే సూచనలను పరిగణనలోకి తీసుకుంటారా? మిగతా సంక్షేమ శాఖలోని విద్యార్థులకు ఈ స్కీం క్రింద ఇరవై వేల రూపాయలు యూనిట్ కాస్ట్ క్రింద ఇస్తున్నారు. కాని, ఈ శాఖలో కేవలం ఏడు వేల రూపాయలు మాత్రమే ఇస్తున్నారు. అది కూడా మధ్యదళారీలు దండుకునే పరిస్థితి వుంది. కాబట్టి ఈ యూనిట్ కాస్ట్‌ను పెంచాలని కోరుతున్నాను.

శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్(డోర్నకల్): అధ్యక్షా, ఈ స్కీం క్రింద ఇప్పటి వరకు ఎంత మంది విద్యార్థులను ఐడెంటిఫై చేసి మంచి స్కూళ్లలో చేర్పించడం జరిగింది. ఈ సంవత్సరం అనగా 2003-2004 లో ఎంత మంది విద్యార్థులను చేర్పించాలని టార్గెట్ ఫిక్స్ చేశారు. హైదరాబాదుకు సంబంధించి రామంతపూర్ పబ్లిక్ స్కూల్, బేగంపేట్ పబ్లిక్ స్కూల్ ఈ బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ పరిధిలో వున్నాయా?
ఉ. 8.50

గౌరవ మంత్రిగారు అన్నారు. బ్రైట్ బాయిస్ స్కీమ్ అమలు అవుతోందా అంటే అవును అని చెప్పారు. నాకు తెలిసిన సమాచారం ప్రకారం గత సంవత్సరమే ఈ స్కీమును రద్దు చేశారు. 23 సంవత్సరాల నుంచీ గిరిజనులు పిల్లలు చదువుకోడానికి, వారిని పైకి తీసుకురావడానికి కాంగ్రెస్ ప్రభుత్వం పెట్టిన స్కీము. రాష్ట్రంలో సుమారుగా వేల మంది పిల్లలకు సంబంధించిన స్కీము. ఇంట్లో ఎలుకలున్నాయని ఇల్లు తగలబెట్టుకోవడంగా ఉంది. స్కాలర్‌షిప్స్ మిస్‌యూజ్ చేసిన వారిపై చర్య తీసుకోవాలి. ఆ రకంగా చేసిన అధికారులను గుర్తించి చర్య తీసుకోండి. డిస్‌మిస్ చెయ్యండి, కేసులు బుక్ చెయ్యండి, రికవరీ చెయ్యండి. అటువంటి పని చెయ్యకుండా మిస్ యుటిలైజ్ అవుతోందని స్కీమును రద్దు చేయడం బాగా లేదు. స్కీము అమలువుతోందని అన్నారు కనుక ఈ సంవత్సరం బడ్జెట్‌లోఎంత పెట్టారు? ఎంత మంది గిరిజనుల పిల్లలను ఈ సంవత్సరం తీసుకోబోతున్నారు? మంత్రిగారేమో ఉందంటున్నారు కానీ నాకు తెలిసి స్కీము రద్దు చేశారు. చాలా అన్యాయం. ఎస్.సి పిల్లలకు ఉంచి, గిరిజనులు పిల్లలకు తీసివేయడం మంచిది కాదు.

శ్రీమతి ఎం. మణికుమారిః దీనిలో ఎక్కువ మంది అధికారులున్నారని చెప్పారు. అది వాస్తవం కాదు. డి.టి.డబ్ల్యు.వో మహమ్మద్ మొయినుద్దీన్, గంగాధర్, గణేష్‌లు ఉన్నారు. గణేష్ ను సర్వీస్ నుంచి తొలగించామని చెప్పడం జరిగింది. రాష్ట్రవ్యాప్తంగా 5,562 మంది విద్యార్థులు ఈ స్కీములో చదువుతున్నారు. ఏ ప్రాతిపదిక మీద సెలెక్ట్ చేస్తారని అడిగారు. రు. 24 వేల లోపు సంవత్సర ఆదాయం గల వారి పిల్లలలో 80 శాతం వరకూ విద్యార్థులకు అవకాశం ఇచ్చాము. రు. 24 వేలకు మించి

ఆదాయం ఉంటే 20 శాతం సీట్లు కేటాయించి, జిల్లాలలో గల స్కూల్స్ పి.వొ, ఐ.టి.డి.ఏ పరిధిలో ఉంటే పి.వొ, కలెక్టర్ వారికి ఎగ్జామినేషన్ పెట్టి, పాసయిన వారికి సీట్లు ఇస్తారు. సుమారుగా రు. 6 కోట్లు సంవత్సరానికి దీని కింద ఖర్చు చేస్తున్నాము. 117 స్కూల్స్‌లో అన్ని జిల్లాలలోకూడా విద్యార్థులు చదువుకోవడం జరుగుతోంది. అంతే కాకుండా ఈ స్కీము క్లోజ్ చెయ్యడం జరిగిందంటున్నారు. పూర్తిగా క్లోజ్ చెయ్యలేదు. రన్ అవుతోంది. ప్రస్తుతం ఈ స్కీములో ఎక్కువ మంది పిల్లలు గల జిల్లాలో మాత్రం 10వ తరగతి పాసయిన పిల్లలలో 50 శాతం మాత్రమే తీసుకుంటున్నాము. కొన్ని జిల్లాలలో తక్కువ మంది గిరిజన పిల్లలు ఉన్న చోట 100 శాతం ఫిలప్ చేస్తున్నాము. స్కీము రన్ అవుతోంది. ఇక మీదట కూడా కొనసాగుతుంది.

డా. ఎం.వి. మైసూరా రెడ్డిః అధ్యక్షా, మంత్రిగారు ముగ్గురు అధికారుల మీద బాధ్యత ఉందన్నారు. ముగ్గురిలో ఒకరిని రిమూవ్ చేశారు. మిగతా వారి మీద డిపార్ట్‌మెంటల్ యాక్షన్ అన్నారు. ఇప్పటికే పోస్ట్ మెట్రిక్ స్కాలర్‌షిప్స్ మీద సభా సంఘం ఉంది. ప్రీ మెట్రిక్ స్కాలర్‌షిప్స్ కేసులెన్ని ఉన్నాయి? ప్రస్తుతం గల సభాసంఘానికి వీటిని కూడా పంపుతారా? గిరిజన సంక్షేమ శాఖలోచాలా అవినీతి జరుగుతోంది. కమీషనర్‌గారు నిబంధనలు పాటించకుండా నాలుగు సినిమాలు తీశారు. గిరిజన బాలుర, బాలికల స్కూల్స్‌ను సెలెక్ట్ చేస్తున్నారు.దళిత విద్యార్థులను, గిరిజన విద్యార్థులను సెపరేట్ చేస్తున్నారు. ఎందుకు ఈ వివక్షత? అందరికీ ఒకే స్కూల్ పెట్టవచ్చు కదా? సెపరేట్ చెయ్యడంలో అధికారుల కుంభకోణం ఉంది. ఈ శాఖలో నాలుగు సినిమాలు తీశారు. టెండర్స్ పిలవకుండా బంధువులకు ఇచ్చారని ఆరోపణలున్నాయి. మొత్తం ఫైల్ ఉంది. కమీషనర్ గారి నిర్వాకం. మీకు పంపుతాను. అధికారుల ఇన్‌వాల్వ్‌మెంట్ ఉంది. 1997లో అధికారి కుంభకోణం ఉన్నా, పనిష్‌మెంట్ కూడా లేకుండా ప్రమోషన్ ఇచ్చారు. ఎన్నో జరుగుతున్నాయి. సీనియర్ ఐ.ఎ.ఎస్ అధికారితో ఈ కార్యక్రమాలన్నిటి మీదా విచారణ చేయిస్తారా?

శ్రీమతి ఎం. మణికుమారిః వేరే విషయాలు అడిగారు. వేరే ఫార్మ్‌లో వస్తే సరైన సమాధానం చెబుతాను.

డా. ఎం.వి. మైసూరా రెడ్డిః ప్రీ మెట్రిక్ స్కాలర్‌షిప్స్ గురించి అడిగాను. వేరే ప్రశ్న అంటున్నారు. సరే. పది మంది పేదలకు ఉపయోగ పడాలని డబ్బు వినియోగిస్తున్నాము. ఆ ధనం అధికారుల చేతిలో దుర్వినియోగం అవుతోంది. ఎ.సిలు పెట్టుకుంటున్నారు. రకరకాల వ్యాపారాలు చేస్తున్నారు. సినిమాలు తీస్తున్నారు. నా దగ్గరున్న వివరాలు ఇప్పుడు ఇవ్వను. వేరే ప్రశ్న అన్నారు కనుక తరువాత అడుగుతాను. వదలను. ప్రీ మెట్రిక్ స్కాలర్‌షిప్స్ దుర్వినియోగానికి సంబంధించి, ఇప్పుడున్న హౌస్ క మిటీకి అప్పగిస్తారా?

శ్రీమతి ఎం. మణికుమారిః ఆల్‌రెడీ యాక్షన్ తీసుకున్నాము. దానికి మళ్లీ వేరే విధానం మంచిది కాదు అని అనుకుంటున్నాను.

డా. ఎం.వి. మైసూరా రెడ్డిః స్కూల్స్ మీద కాదు.

శ్రీమతి ఎం. మణికుమారిః యాక్షన్ తీసుకుని రికవరీ చేశాము. డబ్బు తీసుకున్న వారి నుంచి, రికవరీ చేశాము.

డా. ఎం.వి. మైసూరా రెడ్డిః ఈ కుంభకోణం ముగ్గురు అధికారులదే కాదు. ట్రెజరీ ఆఫీసులో ఉద్యోగస్థులు, స్కూల్స్‌లోఉండే సిబ్బంది తరువాత ఆ ముగ్గురూ కుమ్మక్కయితేనే తప్ప జరిగేది కాదు. స్కూల్స్ మీద ఏం చర్యలు తీసుకున్నారు? అవకతవకలు జరిగిన వాటి మీద చర్య ఏం తీసుకున్నారు? ట్రెజరీ అధికారుల మీద తీసుకున్న చర్య ఏమిటి? చిన్న వారిని బలిపశువుని చేసి, ఆయనను పంపి, మొత్తం కుంభకోణం బయటకు రాకుండా ఉండాలనే ఉద్దేశం తప్ప మరొకటి కాదు.

చిత్తశుద్ధి ఉంటే, ఈ వ్యవహారం అంతా, ఇప్పుడున్న హౌస్ కమిటీకి అప్పగించండి. ఆ స్కూల్స్ మీద, ట్రెజరీ అధికారులు ఏం చేశారనేది బయటకు వస్తుంది.

శ్రీమతి ఎం. మణికుమారిః గీతాంజలి స్కూల్ మాత్రమే మా దృష్టికి వచ్చింది. దాని మీద యాక్షన్ తీసుకోవడం జరిగింది. ఆ విషయం చెప్పాను. వివరాలు ఇంకేవయినా ఉంటే ఎంక్వయిరీ చేసి, తగిన చర్య తీసుకోవడం జరుగుతుంది.

(ఇంటరప్షన్స్)

శ్రీ జె.సి. దివాకర రెడ్డిః ఒక జూనియర్ అసిస్టెంట్ మీద యాక్షన్ తీసుకున్నామన్నారు. కానీ పే అండ్ ఎకౌంట్స్‌లో వెంకటేశ్వర రావు, శాస్త్రి, రమణారావు, నర్సింగరావు అనే ఇన్స్‌పెక్టర్ పేర్లు విజిలెన్స్ రిపోర్ట్‌లో వచ్చాయి. చాలా స్పష్టంగా వీరు బాధ్యులని ఇచ్చారు. వారి మీద ఏం చర్య తీసుకున్నారు?

శ్రీమతి ఎం. మణికుమారిః  ముగ్గురి మీద యాక్షన్ తీసుకున్నాము. రిపోర్ట్ ప్రకారం ఒకరిని డిస్‌మిస్ చేశాము. ఇద్దరి మీద ఎంక్వయిరీ జరుగుతోంది అని ముందుగానే చెప్పాను.

శ్రీ జె.సి. దివాకర రెడ్డిః బాగానే ఉంది. మేము చెబుతున్నాము కదా?

శ్రీమతి ఎం. మణికుమారిః వివరాలు ఇస్తే, యాక్షన్ తీసుకుంటామని చెప్పాను కదా?

శ్రీ జె.సి. దివాకర రెడ్డిః విజిలెన్స్ రిపోర్ట్‌లోపేర్లున్నాయి. వారి మీద తీసుకున్న యాక్షన్ ఏమిటి? వివరాలుంటే నేను ఇచ్చేదేమిటి? అధికారులున్నారు కదా?

శ్రీమతి ఎం. మణికుమారిః వివరాలు ఇస్తే తప్పకుండా చర్య తీసుకుంటాను.

డా. ఎం.వి. మైసూరా రెడ్డిః అందుకే ఉన్న సభాసంఘానికి దీనిని కూడా జతచెయ్యమని అన్నాము. పత్రికలలో వచ్చింది. నల్గొండ, శ్రీశైలం, విశాఖపట్నం, కరీంనగర్, నిజామాబాద్ ...

(ఇంటరప్షన్స్)

డా. కె. లక్ష్మణ్ః  నాకు అవకాశం ఇవ్వండి.

శ్రీ జె.సి. దివాకర రెడ్డిః మూడున్నర కోట్ల కుంభకోణం. బయటకు తియ్యకొపోతే ఎట్లా? క్లియర్‌గా పేర్లు చెబుతున్నాము.

ఉ.9.00

డా. ఎం .వి. మైసూరా రెడ్డి:   అధ్యక్షా, ఒక గీతాంజలీ స్కూలే కాదు. హైదరాబాద్ పబ్లిక్ స్కూల్, గుడ్ షెఫర్డ్ స్కూల్, నల్గొండ, వరంగల్, విశాఖ పట్టణం, కరీం నగర్ జిల్లాలలో కూడా అనేక అవకతవకలు జరుగుతున్నాయని పత్రికలలో వచ్చాయి, ప్రతి చోట వినవస్తున్నాయి.  ఇంత కుంభకోణం జరుగుతుంటే, ప్రభుత్వం ఏమి చేయడం లేదు.  సభా సంఘం ఆల్‌రెడీ వుంది. ప్రీ

మెట్రిక్ స్కాలర్‌షిప్స్ వీటిని కూడా వారికి చేరిస్తే విచారం చేస్తారు కదా. పేద విద్యార్థుల నోట్లో దుమ్ముకొడుతుంటే చూస్తు ఊరుకుంటుంది ఈ ప్రభుత్వం. ఎందుకు ప్రభుత్వం దీనిని కప్పిపుచ్చాలి అని అడుగుతున్నాను.

శ్రీమతి ఎం. మణి కుమారి: అధ్యక్షా, గౌరవసభ్యులు అడిగిన ప్రశ్నకు పూర్తి స్థాయిలో సమాధానం చెప్పడం జరిగింది. మా దృష్టికి వచ్చింది హైదరాబాద్ గీతాంజలి స్కూల్ మాత్రమే. దాని మీద అన్నిచర్యలు తీసుకోవడం జరిగింది. ఏమైనా ఇన్‌ఫర్‌మేషన్ వుంటే స్పసిఫిక్‌గా ఇవ్వండి.

( అంతరాయం )

Madam Speaker: Minister for Legislative Affairs - do you want to say anything in this regard?

వై. రామకృష్ణుడు: అధ్యక్షా, హౌజ్ కమిటీ వేయవలసిన అవసరం వుందని నేను అనుకోవడం లేదు. కాకపోతే ఎగ్జిస్టింగ్ కమిటీ ట్రైబల్ వెల్ఫేర్ కమిటీ ఒకటి మనకు వుంది. అది లెజిస్లేచర్ కమిటీ. This Committee has got every right to look into the matter. Let that Committee look into the matter and report to the Assembly.

శ్రీ ఎన్.ఇంద్రసేనా రెడ్డి(మలక్‌పేట): అధ్యక్షా, , కొత్తగా హౌజ్ కమిటీ వేయవద్దని నేను ఫైనాన్స్ మినిస్టర్ గారిని రిక్వస్ట్ చేస్తున్నాను. ఇంతకు ముందున్న ఈ స్కాలర్‌షిప్స్‌లో చాలా కోట్లు గడబిడయ్యాయని హౌజ్ కమిటీ వేశాము. ఆ హౌజ్ కమిటీకి ఇది కూడా రిఫర్ చేస్తే వాళ్లు ఏదైనా ఉంటే దానిని కూడా చెక్ చేస్తారు. దానికి అభ్యంతరం వుండనవసరం లేదు. కొత్త కమిటీ అంటే ఇబ్బంది వస్తుంది.

శ్రీ వై. రామకృష్ణుడు: హౌజ్ కమిటీ అయిన వెల్ఫేర్ కమిటీ అయిన both the Committees are headed by the Representatives of this House. There is no much difference between the two. అందుచేత వెల్ఫేర్ కమిటీ ట్రైబల్ వెల్ఫేర్ కమిటీ మనకు వుంది. మెంబర్స్ కూడా వున్నారు. That Committee can look into the matter and report to the House.

డా. ఎం .వి. మైసూరా రెడ్డి: అధ్యక్షా, మేము అడిగేది వేరు. పోస్ట్ మెట్రిక్ స్కాలర్‌షిప్స్ మీదనే ప్రత్యేకంగా హౌజ్ కమిటీ వుంది. ఈ గిరిజన విద్యార్థులకు సంబంధించి ప్రీ మెట్రిక్ స్కాలర్‌షిప్స్ లో జరిగిన కుంబకోణాల గురించి ఒక స్కూలే కాదు, అన్నింటిలోను ఇదే భాగవతం జరుగుతుంది. ఇది పేద విద్యార్థుల నోట్లో మట్టి కట్టడం అని మనవి చేస్తున్నాను. ప్రభుత్వానికి చిత్తశుద్ధి వుంటే దీనిని విచారించి తగు నివేదిక ఇస్తారని దాని మీద ఇది రిఫర్ చేయవచ్చు కదా. పోస్ట్ మెట్రిక్ స్కాలర్‌షిప్ కమిటీకే ఇది కూడా రిఫర్ చేయవచ్చు.

మేడమ్ స్పీకర్: మైసూరా రెడ్డి గారు మీరు ప్రశ్న చూడండి, you are a senior member I need not tell you. ప్రశ్నకు సంబంధించి ట్రైబ్‌ట్రిబిడ్ స్కీమ్, దానికి సంబంధించినటువంటి ప్రీ మెట్రిక్, పోస్ట్ మెట్రిక్ స్కాలర్‌షిప్స్ అంటే ఎట్లా. మళ్లీ దీనికోసం ఇరవై నిమిషాలు అయిపోయింది.

వై. రామకృష్ణుడు: అధ్యక్షా, It may be referred to the existing Committee. There is no problem.

MADAM SPEAKER: Question No.172(7308) postponed at the request of the Member.

## ఖమ్మం జిల్లా, జాలిమూడి ఆనకట్ట మంజూరు

ప్రశ్న నెం . 173 (5906-ఆర్)

శ్రీ కొండబాల కోటేశ్వర రావు(మధిర) – గౌరవనీయులైన భారీ, మధ్యతరహా సాగునీటి శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

అ) ఖమ్మం జిల్లా, మధిక నియోజక వర్గంలోని జాలమూడి ఆనకట్ట కోసం ఏదైనా సర్వేను చేపట్టారా?

ఆ) అయితే, ప్రస్తుతం ఇది ఏ దశలో వుంది?

**భారీ, మధ్యతరహా సాగునీటి శాఖ మంత్రి (కడియం శ్రీహరి)**

అ) లేదండీ.

ఆ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ కొండబాల కోటేశ్వర రావు: అధ్యక్షా, This is a very important proposal in my constituency. ముఖ్యమంత్రి గారు మా కాన్స్‌టిట్యూయెన్సీకి వచ్చినప్పుడు ఒక అస్యూరెన్స్ ఇచ్చారు. దాదాపుగా రెండు సంవత్సరాలుగా గేజ్ స్ట్రక్చర్స్ వైరా రివర్‌లో ఇన్‌స్టాల్ చేయబడి వున్నాయి. సాగర్‌ఆయకట్టులో వుండేది టేలండ్ ఆయకట్టే, మధిర నియోజక వర్గంలో మొత్తం కవర్‌అవుతుంది. ఈ సంవత్సరమే కాకుండా నార్మల్ కోర్స్‌లో ఈ ఆయకట్టుకు ఎక్కడా నీరు లేక ఇబ్బందులు పడే పరిస్థితులు ప్రతి సంవత్సరం వస్తున్నాయి. To standardise the existing NSP ayacut and to provide an additional ayacut to the extent of 10 thousand acres we have put forward a proposal and the Hon'ble CM made an assurance during his visit to my constituency. అట్లాగే సర్వే కూడా. The C.E (Investigation) has written to the Government to sanction an amount of Rs. 2.67 lakhs for conducting the survey and taking up the matter immediately. I request the Minister for Major and Medium Irrigation for sanction of the amount required for conducting the survey and see that the project is completed within a short time to safeguard the interests of the farming community of my constituency.

శ్రీ కడియం శ్రీహరి: అధ్యక్షా, జాలమూడి గ్రామం మధిక మండలం దగ్గం వైరా నది పైన ఆనకట్ట నిర్మాణం చేయడం ద్వారా పది వేల ఎకరాలకు సాగు నీరు అందించే అవకాశం వుంటుందని గౌరవ సభ్యులు మా శాఖ దృష్టికి తీసుకొచ్చిన విషయం వాస్తవమే. ఈ ఆనకట్ట నిర్మాణానికి ముందు అక్కడ హైడ్రాలసిస్ స్టడీ చేయడానికి గేజ్ స్టేట్ ఎలక్ట్ చేయడం జరిగింది, అబ్జర్‌వేషన్స్ కూడా ప్రారంభించాము. అంతేకాకుండా, స్టేజ్ 1 ఇన్‌వెస్టిగేషన్ కోసం 267 వేలు అడ్మిషన్లో శాంక్షన్ చేయడం జరిగింది. ఇన్‌వెస్టిగేషన్ టేకప్ చేస్తామని తమరి ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

## తిరుమల నివాసులను తిరుపతికి తరలించుట

ప్రశ్న నెం . 174(6039)

సర్వశ్రీ జక్కంపూడి రామమోహన్ రావు(కడియం), డి. శ్రీధర్ బాబు(మంథెని), శ్రీమతి జి. కుతూహలమ్మ(వేపంజేరి) – గౌరవనీయులైన దేవాదాయ శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

అ) తిరుమల తిరుపతిలో నివసిస్తున్న వారిని తిరుపతికి తరలించేందుకు ప్రభుత్వం వద్ద ఏదేని ప్రతిపాదన వుందా:

ఆ) తిరుమల తిరుపతి దేవస్థానం అధికారులు తిరుమలలో నివసించే వారిని తరలించాలని ఉత్తర్వులను జారీచేసిన విషయం వాస్తవమేనా;

ఇ) తిరుమలలో నివసించే వారికి తిరుమలలోనే వసతిని సమకూర్చడం జరుగుతోందని గౌరవ ముఖ్యమంత్రి గారు ప్రకటించిన విషయం కూడా వాస్తవమేనా?

**దేవాదాయ శాఖ మంత్రి ( శ్రీ దండు శివరామ రాజు)**

అ) అవునండీ.

ఆ) లేదండీ.

ఇ) లేదండీ, అయినప్పటికీ ప్రభుత్వం తిరుపతిలో వసతిని సమకూరుస్తున్నాం .

శ్రీ జక్కం పూడి రామమోహన్ రావు: అధ్యక్షా, తిరుమలలో నివాసం వుంటున్న వారందరూ కూడా గవర్నమెంట్‌కి రిప్రజెంట్ చేసుకోవడం జరిగింది. అక్కడ ఆల్టర్‌నేటివ్‌గా కాలనీలు నిర్మాణం చేసి పైనే వాళ్లందరిని ఉంచమని ఇటీవల ముఖ్యమంత్రి గారు అక్కడ పర్యటనకి వెళ్లినప్పుడు వారికి హామి ఇచ్చినట్లు పత్రికలలో వచ్చాయి. మినిస్టర్ గారేమో వాళ్లను క్రిందికి పంపడానికి ఏ విధమైన జీ.ఒ ఇష్యూ చేయలేదు అంటున్నారు. G.O.Ms.No. 528, dated 31.8.2002. జీ.వో కాపి కూడా మీకు పంపిస్తాను. అందుకు పునరాలోచన చేసి వారి మనోభావాలకు అనుగుణంగా వారిని అక్కడే వుంచే ప్రయత్నం చేస్తే బాగుంటుందని విజ్ఞప్తి చేస్తూ, ఇటువంటి ప్రపోజల్ ఏమైనా వుందా అని అడుగుతున్నాను.
ఉ.9.10

శ్రీ దండు శివరామరాజు :– గౌరవసభ్యులు చెప్పినట్లుగా జీవో . ఇవ్వలేదని నేను చెప్పలేదు. తిరుమల తిరుపతి దేవస్థానం ప్రత్యక్ష దైవం . హిందువులకు ఆరాధ్య దైవం, భారతదేశ, ప్రపంచ దేశాల హిందువులకు అదృష్టం కొద్ది ఈ ఆంధ్రప్రదేశ్‌లో వెలసిన మహానుభావుడు ఆయన . ఆయన స్థలం వుంది . ఆయన సొత్తు . దానిని కొంత వివరంగా తమద్వారా ఈ సభకు మనవి చేస్తున్నాను . ఆ ప్రకారంగా నా సమాధానం సవినయంగా మనవి చేసుకుంటాను . జీవో నేను ఇచ్చాను . తిరుపతికి సంబంధించి ప్రభుత్వం వద్ద ఏది అయితే ప్రతిపాదన వుందో అనే దానికి జీవో వుంది . రెండవ ప్రశ్నకు లేదండి . జీవో నేను ఇచ్చాను . ప్రభుత్వంలో ప్రతిపాదన వుంది . ఆ జీవోలో లాస్టు పేరాలో అక్కడ వున్న అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్‌ను దానిని ఇంప్లిమెంటు చేయమన్నాము . అది ఆయన ఇంతవరకు వారికి ఈ జీవో గురించి నోటీసులు జారీ చేయలేదు . కాబట్టి, లేటు అయింది . మూడవ ప్రశ్నకు – ముందు నేను ప్రతిపాదన కిందకు పంపించడానికి జీవో ఇచ్చాను . ఇళ్లు, వారికి వసతి కలుగచేస్తామని అన్నాము . తరువాత మీ ఇష్టం వచ్చిన ప్రశ్నలు అడుగవచ్చు . ఇది రాజకీయం కాదు . దైవానికి సంబంధించిన వ్యవహారం – ఆలోచించి మీరు రియాక్టు కండి. ఇవాళ, మేడమ్ ఎంత టైమ్ ఇస్తే అంత చక్కగా దైవసన్నిధిని శాసనసభకు తీసుకువచ్చి వివరిస్తాను . భారతదేశానికి ఒక మచ్చుతునక మీరందరు కలిసారు .

(అంతరాయం )

అమ్మా, 1974లో బ్రిటిష్ ప్రభుత్వం రోజుల్లో , ఆ బ్రిటిష్ వారు హిందువులు కాకపోయినప్పటికి , హిందువుల సంప్రదాయన్ని దెబ్బ తీయకూడదని ఆ కొండపై వున్న 10 1 /3 చ . కి . మి . విస్తీర్ణం ఈ దైవానికే 1887లో దఖలు పర్చడం జరిగింది . దాని ప్రకారం 1956లో ఆంధ్రప్రదేశ్ ఫారమ్ అయిన తరువాత దానిని ప్రభుత్వం కంట్రోలులోకి తీసుకున్నది . 1960 తదుపరి, 1975లో ఆనాటి ప్రభుత్వమే తిరుపతి దేవస్థానాన్ని ఒక మాస్టరు ప్లానుతో మంచి పుణ్యక్షేత్రంగా చెయ్యాలని ఉద్దేశ్యంతో చేసింది . ఆ మాస్టరు ప్లాను ప్రకారం ఇంప్లిమెంటు చేయడానికి ప్రైవేటు ఒనర్సు, టెనెంట్సుగాని ఖాళీ చేస్తేగాని ఆ మాస్టరు ప్లానును అమలు చేయలేము . హక్కు దేవస్థానానికి వున్నా, వారసులుగా వున్నవారికి కాంపెన్సేషన్ ఇచ్చారు . అక్కడ వున్న ఒనర్సుకు ఒక కాలని ఏర్పాటు చేసి, టెనెంట్సును తిరుమలకు తీసుకెళ్లి, తిరుమలలో హక్కు లేకపోయినా, వారికి ఇళ్లు కట్టించారు . అది కథ . చుట్టుప్రక్కల వున్న కొండమీదనే చేయగలిగారు . 1980 – 82లో వెంకటేశ్వరస్వామి చుట్టూ వున్న ఆ రోడ్డును మాడా వీధి అంటారు . అందులో వున్నవారందరిని కూడా ఖాళీచేయమని నోటిసులు ఇవ్వడం జరిగింది . కిందికి పొమ్మని మామూలుగా ఒక నిర్ణయం తీసుకోవడం జరిగింది . ఆ నిర్ణయం తీసుకుని వారికి కాపెన్సేషన్ కూడా ఇచ్చారు . అయినా వారు మాడా స్ట్రీట్ నుంచి కదలలేదు . తమరు కూడా చూసి వుంటారు . రథోత్సవం, అనేక వాహనాల మీద స్వామివారు ఊరేగుతారు . అక్కడ వారు ఖాళీ చేయకపోతే ఆనాటి ట్రస్టు బోర్డు వారు వారికి కాంపెన్సేషన్ ఇచ్చిన తరువాత మీకు ఇళ్లు కేటాయిస్తామని కమిట్ అయింది . తదుపరి, ప్రభుత్వం 1996లో ఆ ట్రస్టు బోర్డు తీసుకున్న నిర్ణయాన్ని తక్షణమే తెలియచేస్తూ, ఇది ఎందుకు రద్దు చేయకూడదని ప్రభుత్వం చెప్పింది . ఆ జీవో మీద అక్కడ వున్నవారంతా హైకోర్టును ఆశ్రయించారు . హైకోర్టును ఆశ్రయిస్తే, హైకోర్టు స్ట్రిక్చర్సు పాసు చేసింది . కాంపెన్సేషన్ ఇవ్వకూడదు అనేదా మాములుగా ముందు వున్న తీర్పు ప్రకారం వుండాలి . అయినాసరె కాంపెనసేషన్ ఇచ్చిన తరువాత మీరు మళ్లీ వారికి సైట్ ప్రొవైడ్ చేస్తామని ఇచ్చిన హామీ ఎంతవరకు సమంజసమని, బోర్డు వారు ఆలోచించుకోవాలని తక్షణమే తెలుపుతూ, ఇది, రాష్ట్ర భ్రుత్వమే తగు నిర్గయం తీసుకోవాలని రాష్ట్రప్రభుత్వాన్ని ఆదేశించింది హైకోరు . అప్పుడు నేను వచ్చాను . నేను వుండగా ఆదేశాలు ఇచ్చారు . ది. 14.5.2001లో నేను స్వయంగా మంత్రి అయిన తరువాత తిరుమలలో ఈ అకృత్యాలు ఉన్నాయని తెలిసి మంచినీరు ఇచ్చిన వాడ్ని నేను . మంచినీరు లేదని తిరుమలలో దానికి ముఖ్యమంత్రిగారు రియాక్టు అయి 1985లో శ్రీ వైెస్ . రాజశేఖరరెడ్డి, శ్రీ నోముల నర్సింహయ్య, బిజెపి లీడర్లతో మీటింగు పెట్టి వీరి సమక్షంలో టెండర్లు పిలువ వద్దు అని, కళ్యాణి డామ్ నుంచి మంచినీరు పంపించడం జరిగింది . ఇది పవిత్రత కోసం చేస్తున్న వ్యవహారం .

(అంతరాయం )

ప్రతి ఇల్లు నేను తిరిగాను . అక్కడ కలక్టరు, ఇతర ఆఫిసర్లు ప్రతి ఇల్లు మాడా స్ట్రీట్లో వెళ్లి పరిశీలించారు . ఓనరుకు ఆదేశాలు ఇచ్చాము . టెనెంటు వుంటే, ఆ టెనెంటు మరో టెనెంటుకు ఇవ్వడం, మళ్లీ ఇంకొక టెనెంటుకు ఇవ్వడం జరిగింది . నాకు వున్న అధికారంతో స్వయంగా అన్ని ఇళ్లు మాడా స్ట్రీట్లో తిరిగాను . తిరగడమే కాకుండా , పూర్వం ఎవరికి అయితే ఇల్లు కట్టారో, ఏ పరిస్థితిలో చేశారో అది కూడా చూశాను . ఎంప్లాయిస్ కాలని కట్టారు . అది కూడా పరిశీలించాను . ఎన్ని అకృత్యాలు అంటె లెక్క లేదు. ''పాల వ్యాపారం చేసుకునేదానికి వేరె చోట చేసుకుని దీనికి న్యాయం చేయాలనే ఉద్దేశ్యంతో అక్కడ మాకు కిందికి పంపించారు . మా జీవనోపాధి పోతుందని'' వారు రిప్రజెంటేషన్ చేశారు . ఎటువంటి తప్పు అయినా ఒక్క క్షణం కూడా మంత్రి పదవిలో వుండను . రాజీనామా ఇస్తాను . మళ్లీ రాను ఈ హౌసులోకి . వాస్తవాలు ఎవరికి చెప్పుకోవాలి ? ఇది రాజకీయమా? దైవ కార్యము . ఈ సభ హిందూ మతానికి, హిందూ

దేశానికి జవాబుదారి . నమ్మకం పోకూడదు . కాబట్టి, అందరిని కూర్చోబెట్టినప్పుడు కొంతమంది ''మమ్మల్ని కిందకు దింపుతే జీవనోపాధి కోల్పోతాము'' అని చెప్పారు .

(అంతరాయం )

ఉ.9.20

అయ్యా, మాకు జీవనోపాధి కలుగచేయాలని, మమ్మల్ని ఇక్కడే వుంచమని వారుకోరారు . నేను తిరుమలలోనే కోర్టు పెట్టి నిర్ణయం తీసుకుంటాను అన్నాను . హైదరాబాదు కు వస్తామని అన్నారు . ఇక్కడికి వచ్చి మీ విన్నపాలు విని నాకు తోచిన జడ్జిమెంటు ఇస్తాను, అది మీకు నచ్చకపోతే, ఏదైనా చేసుకోవచ్చు అని అంటే, అక్కడే హైదరాబాదులో పెట్టండని, కోరారు . ఇక్కడ అయితే ఎక్కువ జనం వస్తారని అంటే, ఇక్కడ నేను కోర్టు నిర్వహించాను . సుమారు 750 మంది తరఫున అడ్వొకేట్స్, ఇతరులు వచ్చారు . విన్నవించుకున్నారు . ఇది రాజకీయం కాదు . వున్న మాట వాస్తవం . దాన్ని మీరు విశ్వసించండి . నేను ఏమి అన్నాను అంటె, మీ జీవనోపాధి, పవిత్రత కోసం చేస్తున్న వ్యవహారం . 750 మంది టెనెంట్సుకు కింద తిరుపతిలో హౌసింగు సొసైటి ద్వారా మీకు ఇళ్లు కట్టించి ఆ ఇంటిలో కొబ్బరి కాయ కొట్టి గృహప్రవేశం చేయించి, ఎఫై తే ఇక్కడ షాపులు వున్నాయో, వారు యధేచ్ఛగా వ్యాపారాలు నడుపుకోవచ్చని చెప్పాను . మేము కట్టించిన ఇళ్ల దగ్గర నుంచి ప్రతి రోజూ, కొండపై వ్యాపారం చేసుకోవడానికి ఫ్రీ ట్రన్సుపోర్టుకు ఏర్పాటు చేస్తాము అని చెప్పడం జరిగింది. రెండవది, స్వంతంగా వ్యాపారాలు లేనివారికి, ఎవరు అయినా వుంటె, వారికి కూడా తిరుపతిలోనే షాపింగు కాంప్లెక్సు ఏర్పాటు చేసి, జీవనోపాధి కలుగచేస్తామని, వారికి కూడా ఫ్రీ ట్రాన్సుపోర్టు, ఇళ్లు ఏర్పాటు చేస్తామని చెప్పాము . యధేచ్ఛగా జీవించడానికి అవకాశం కలుగుతుంది . తిరుమలలో అవకాశం లేనివారికి తిరుపతిలో షాపులు పెట్టి, ఇల్లు ఇచ్చి స్వేచ్ఛగా జీవించడానికి ఏర్పాటు చేస్తామని చెప్పాను . తిరుమలలో శ్రీ వేంకటేశ్వరస్వామి వారు మన పుణ్యం కొద్ది మన రాష్ట్రంలో వెళిశారు . భక్తులు మంగళ సూత్రాల దగ్గర నుంచి అనేక వస్తువలను, సుమారు 600 కోట్లాది రూపాయలను హుండిలో నింపుతున్నారు . నమ్మకం పోకూడదు . అందరం కలిసి ఆ దైవాన్ని రక్షించుకోవాలి . అందరు కలిసి నిర్ణయం తీసుకోవడం ధర్మం – న్యాయం . ఇది దైవ కార్యం ......

(అంతరాయం )

శ్రీ జక్కంపూడి రామమోహనరావు ః– నేను అడిగిన దానికి సమాధానం చెప్పలేదండి ......

శ్రీ వై. రామకృష్ణుడు ః– అధ్యక్షా, నా తరఫు నుంచి ఒక చిన్న సజెషన్ – హౌసుఆఫ్ కామన్స్‌లో ప్రధాన మంత్రికి సెపరేట్‌గా టైమ్ వుంటుంది . అట్లాగే ఎండోమెంటుకు కూడా సెపరేట్‌గా సమయం పెడితే అందరు వింటారు .

మేడమ్ స్పికరు ః– ప్రతి శనివారం పెట్టమంటారా? .....

శ్రీ జక్కంపూడి రామమోహనరావుః- మంత్రిగారు ఏడు కొండల వాడిని వెలిసేటట్లుగా కృషిచేసినట్లుగా చెప్పారు. అసలు విషయం వదిలసి ఎక్కడికో పోయారు మంత్రిగారు . జీవో గురించి అడిగాము . స్థానికులు రిప్రజెంటేషన్‌లో మాకు ఆల్టర్‌నేటివ్ అక్కడే ఏర్పాటు చేయాలని, ఎట్‌లీస్టు ఒనర్సుకు అయినా ఏర్పాటు చేయాలని కోరారు . మాకు వేరే కాలనీ ఏర్పాటు చేయండన్నారు . అందుబాటులో వుండే విధంగా చూడాలన్నారు . ఆయన, వెంకటేశ్వరస్వామి మాకు స్వామి కానట్లు, బిజేపికి, వీరికి సంబంధం వున్నట్లు వుంది - నాకు అర్థం కావడం లేదు . సమస్యమీత లోకల్‌గా రిప్రజెంటేషన్స్ ఇస్తే, ముఖ్యమంత్రిగారు స్పంధించి, అక్కడ చెప్పారు . వారికి పైన సెపరేట్‌గా కాలని ఎరెంజ్‌మెంటు చేసి, ఇస్తామనే ఆలోచన వుందని చెప్పారు . గతంలో కూడా బోర్డు వారు రెజల్యూషన్ పాస్ చేశారు . ముఖ్యమంత్రిగారు కూడా హామీ ఇచ్చారు . పత్రికల్లో కూడా వార్తలు వచ్చాయ . అట్లాంటి అవకాశం వుందాఅని అడిగితే సమాధానం చెప్పరు భవిష్యత్తులో ఏ ప్రశ్న వేయకూడదనే పరిస్థితి తీసుకు వచ్చారు .

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు ః అధ్యక్షా, శ్రీ రామమోహనరావుగారికి మంత్రిగారు బాగానే సమాధానం చెప్పారని అనుకుంటాను . దేవుడిపై భక్తి వుంటె తప్పకుండా లడ్డు పంపిస్తారు మంత్రిగారు . దేవుడిపై భక్తి లేకుంటె లడ్డు వుండదు . కమ్యూనిస్టు మిత్రులు వున్నారు . వారికి ఎవరి మీద నమ్మకం లేదు . అది వేరే విషయం . అయితే లడ్డూ మాత్రం బాగానే తింటారు వారు .

(అంతరాయం)

ఉ. 9.30

నర్సింహయ్యగారూ మిమ్మల్ని ఏమీ అనలేదు. లడ్డు తిం టారు అని అన్నాను.

శ్రీ పి. వేణుగోపాల రెడ్డి(రాయదుర్గ్)ః లీడర్స్‌కు నమ్మకం లేదు కానీ వారి కుటుంబ సభ్యులకు భక్తి ఉంది.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడుః కుటుంబ సభ్యులకే కాదు. వీరు కూడా లగ్నాలు, ముహూర్తాలు చూస్తారు. కానీ అప్పుడప్పుడు ఆ రకంగా ఉంటారు. చాలాసార్లు నేను చూశాను. సిద్ధాంతాలు వేరు కానీ మనుషులకు బిలీఫ్ ఉంటుంది.

టి.టి.డి విషయానికి వస్తే ముఖ్యంగా తిరుమలలో ఒక ప్రశాంత వాతావరణాన్ని, పవిత్రతను కాపాడాలని అనుకుంటున్నాము. ఇంతకు ముందు వెయ్యి మందికి ఇళ్లు ఇచ్చారు. 1250 మందిని క్రిందకు తెచ్చారు. ఓనర్స్ పైన ఇవ్వడం, టెనెంట్స్‌ను కిందకు తీసుకురావడం జరుగుతోంది. ఇప్పుడు కూడా 350 మంది ఓనర్స్ ఉన్నారు. పైన ఇళ్లు కట్టించాలని అనుకుంటున్నాము. 750 మంది టెనెంట్స్ ఉన్నారు. వారిని తిరుపతికి తెచ్చి, వారి ఆప్షన్ ప్రకారంగా వారు తిరుపతిలో వ్యాపారం చేసుకుంటామంటే షాపింగ్ కాంప్లెక్స్‌లో ఇస్తున్నాము. కొండ మీద వ్యాపారం చేసుకునే వారికి పాస్ ఇచ్చి, వ్యాపారం చేసుకోమంటున్నాము. ఓనర్స్ కొండ మీద ఉంటారు. బాలాజీ నగర్ కాలనీకి వెళ్లాను. డ్యామేజెస్ ఉంటే రు. 3.5 కోట్లు ఇచ్చి, రిపేర్ చేయాలని చెప్పాము. కొండ మీద ఎంప్లాయిమెంట్ జనరేషన్‌కు ఏమేం కావాలో ఆ పని చేపడుతున్నాము. శిక్షణా కార్యక్రమాలు చేపడుతున్నాము. అందరికీ కొండ మీద కావాలంటే కరెక్ట్ కాదు. కింద ఉన్నా, ఇళ్లు కట్టిస్తున్నాము. పాస్ ఫ్రీగా ఇస్తున్నాము. రోజూ వెళ్లి వ్యాపారం చేసుకోవచ్చు.

**ఆంథూరియం పుష్పాల ఎగుమతి**

ప్రశ్న. నెం.175 (6390)

శ్రీమతి పి. వరలక్ష్మి(విశాఖపట్నం), డా. కె. హరిబాబు(విశాఖపట్నం) – గౌరవనీయులైన ఉద్యానవన, చెరకు శాఖ మంత్రి గారు దయచేసి ఈ కింది సమాచారం తెలియచేస్తారాః

అ) వాణిజ్య ప్రాతిపదికపై అంతురీయం పువ్వుల పెంపకాన్ని చేపట్టడానికి విశాఖపట్నం జిల్లాలోని రైతులను ప్రోత్సహించే ప్రతిపాదనలు ఏవయినా ప్రభుత్వం వద్ద ఉన్నాయా?

ఆ) అంతురీయం పువ్వులను హోలెండ్‌కి ఎగుమతి చెయ్యడానికి డిమాండ్ ఉన్న మాట వాస్తవమేనా?

ఇ) అయితే, రాష్ట్రం నుండి పువ్వుల ఎగుమతికి తీసుకున్న చర్యలేమిటి?

**ఉద్యానవన, చక్కెర శాఖ మంత్రి ( శ్రీ పి. నారాయణస్వామి నాయుడు)ః**

అ) అవునండీ

ఆ) అవునండీ. అయినప్పటికీ ప్రారంభ సంవత్సరాలలో ప్రత్యేకంగా నగరాలలో గృహావసరాలు తీర్చడానికి ప్రతిపాదించడం జరిగింది. అంతర్జాతీయ మార్కెటులో అవసరమయిన నాణ్యతను సాధించినట్లయితే పువ్వులను హోలెండ్‌కు ఎగుమతి చేయడమవుతుంది.

ఇ) ప్రస్తుతం, రాష్ట్రంలో ఎగుమతులకు ఉద్దేశించిన అంతురియం పువ్వుల సాగు లేదు. గృహావసరాల, మార్కెట్ అవసరాలను తీర్చడానికి ప్రారంభంలో అంతురియం పువ్వుల సాగును పెంపొందించడం ఎంతో అవసరం. ఆ తరువాత ఎగుమతికి అవకాశాలను అన్వేషించడమవుతుంది.

శ్రీమతి పి. వరలక్ష్మిః అధ్యక్షా, రైతులు ఇతర పంటలతో పాటు కూరగాయలు, పువ్వులు సాగు చేస్తే, అదనపు ఆదాయం వచ్చే అవకాశం బాగా ఉంది. ఇటీవల పువ్వులకు గిరాకీ చాలా ఎక్కువయింది. ప్రతి శుభకార్యంలోను, అన్ని ఫంక్షన్స్‌లోను పువ్వులతో డెకొరేషన్ చెయ్యడం, పువ్వుల వాడకం, బొకేల కల్చర్ ఎక్కువయింది. గిరాకీ బాగా పెరిగింది. ముఖ్యంగా ఈ అంతోరియం పువ్వులకు హోలెండ్‌లో మంచి డిమాండ్ ఉంది. రైతులు ఈ పువ్వులను సాగు చేస్తే, మంచి ఆదాయం వచ్చే అవకాశం ఉంది కనుక గ్లాస్ హౌస్‌లలోపెంచడానికి ఇన్సెంటివ్స్ ఇస్తారా? గ్లాస్ హౌస్‌లో పెంచడం వల్ల అధిక ఉత్పత్తి వచ్చే అవకాశం ఉందని అంటున్నారు. విశాఖపట్నంలో ఈ అంతోరియం పువ్వులు పెంచడానికి అనుకూలమైన వాతావరణం ఉందా? ఉంటే ఏ ఏ ప్రాంతాలలో ఉంది? ఈ పువ్వుల ఉత్పత్తిపై మంత్రిగారు చెప్పింది, ఎక్స్‌పోర్ట్ చెయ్యడానికి తగిన నాణ్యత లేదని అన్నారు. నాణ్యత పెంచడానికి రైతులకు ట్రెయినింగ్ ఏమయినా ఇస్తారా?

శ్రీ పి. నారాయణ స్వామి నాయుడుః గౌరవ సభ్యురాలు అడిగారు. గ్లాస్ హౌస్‌లో సాగుచెయ్యవచ్చు కానీ యూనిట్ కాస్ట్ చాలా ఎక్కువగా ఉంటుంది. అందువల్ల రైతులకు ఖర్చెక్కువయి, నికర లాభం తగ్గుతుంది. షేడ్ నెట్ హౌస్‌లలో సాగు చెయ్యడం లాభదాయకం. విశాఖపట్నం, రంగారెడ్డి జిల్లాలలో పాలీ హౌస్ యూనిట్‌లో ఈ పూల ఉత్పత్తి మొదలయింది. కేరినేషన్, జిర్బరాన్, అంతోరియం లాంటి పుష్పాలు సాగుచెయ్యబడుతున్నాయి. ఈ పువ్వులను రు. 4 చొప్పున విక్రయిస్తున్నారు. కట్ ఫ్లవర్స్‌ను బెంగుళూరు నుంచి దిగుమతి చేసుకుంటున్నారు. విశాఖపట్నంలోని ఆనందపురం పూల మార్కెట్‌లో సంవత్సరానికి సుమారుగా రు 50 లక్షల నుండి రు. 70 లక్షల వరకూ పూల వ్యాపారం జరుగుతోంది అనేది అంచనా. అంతే కాకుండా ఈ పూల ఉత్పత్తి చేసే వారికి ప్రోత్సాహకాలు ఇవ్వడానికి ఈ ప్రభుత్వం కొన్ని కార్యక్రమాలు తీసుకుంది. దానికి 50 శాతం వరకూ సబ్సిడీ

ఇస్తున్నాము. అంతే కాకుండా 2002-03లో విశాఖపట్నంలో 11 పాలీ హౌస్ యూనిట్లు, రంగారెడ్డి, మెదక్ జిల్లాలలో కలిపి మొత్తం 30 పాలీ హౌస్ యూనిట్లు మొదలు పెట్టబడినాయి. వ్యవసాయ మరియు ఆహార సంస్థ (ఎఫ్ ఎ వొ) వారు పాలీ హౌస్ యూనిట్ కాస్ట్‌ను నిర్దేశించారు. ఒక్కొక్క పాలీ హౌస్ యూనిట్ కాస్ట్ రు. 4.5 లక్షల నుంచి రు. 5 లక్షల వరకూ ఉంటుంది విస్తీర్ణం 500 చ.మీ. లలో ఈ కార్యక్రమం చేస్తారు. ఇంతే కాకుండా ఈ పాలీ హౌస్ నిర్మించడానికి అయ్యే ఖర్చు రు. 2.65 లక్షలు. 500 చ. మీలలో డ్రిప్ మరియు ఫాగర్స్‌తో కలిపి మొక్కలకు అయ్యే ఖర్చుతో సహా రు. 4.65 లక్షలు అవుతుంది. ప్రభుత్వ సబ్సిడీ విషయానికి వస్తే, మొక్కలకు అయ్యే ఖర్చులో రు. 75000లకు మించకుండా, పాలీ హౌస్ నిర్మాణానికి రు. 75,000లకు మించకుండా ఈ కార్యక్రమానికి కావలసిన సబ్సిడీని ఇస్తున్నాము.

## తూర్పు గోదావరి జిల్లాలో ఎస్.సి. విద్యార్థులకు విద్యార్థివేతనాల మంజూరు

ప్రశ్న. నెం. 176 (5906-పి)

సర్వశ్రీ ఎం.వి. వేమ, (నగరం) , కె. హరిబాబు, ఎం. దామోదర రావు(కమలాపూర్), బి. సత్యానంద రావు(కొత్తపేట), టి.వి.వెంకటరమణా రెడ్డి (మెట్‌పల్లి)- గౌరవనీయులైన సాంఘిక సంక్షేమ శాఖ మంత్రిగారు దయచేసి ఈ కింది సమాచారం తెలియచేస్తారా:

అ) తూర్పు గోదావరి జిల్లాలో, ఆంధ్ర విశ్వవిద్యాలయంలో ఎస్.సి విద్యార్థుల స్కాలర్‌షిప్స్ మంజూరు కోసం అధిక సంఖ్యలో దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్న విషయం వాస్తవమేనా?
ఆ) అయితే, స్కాలర్‌షిప్ మొత్తాలను ఎప్పుడు విడుదల చేయడమవుతుంది?

**సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి ( శ్రీ జె.ఆర్. పుష్పరాజ్):**

అ) తూర్పు గోదావరి జిల్లాలో, ఆంధ్ర విశ్వవిద్యాలయంలో తిరిగి చెల్లుబాటు చేసిన, నవీకరించిన స్కాలర్ షిప్స్‌లనన్నింటిని మంజూరు చెయ్యడమయింది. కొత్త స్కాలర్ షిప్స్‌లో కొంత భాగాన్ని కూడా మంజూరు చెయ్యడమయింది.
ఆ) విద్యా సంవత్సరం ఆఖరి నాటికి కొత్త స్కాలర్‌షిప్స్‌లో మిగిలిన భాగాన్ని మంజూరు చెయ్యడమవుతుంది.

శ్రీ అయ్యాజీ వేమ, మానేపల్లి: రాష్ట్రవ్యాప్తంగా ఎంత మంది ఎస్.సి విద్యార్థులకు స్కాలర్‌షిప్స్ రిలీజ్ చేశారు? ఆంధ్రా యూనివర్సిటీలో, యూనివర్సిటీ అనుబంధ కళాశాలలలో విద్యార్థులకు ఎంత మందికి స్కాలర్‌షిప్స్ శాంక్షన్ చేశారు? ట్యూషన్ ఫీజు, మెస్ ఫీజు ఎంత రిలీజ్ చేశారు.? గత రెండు సంవత్సరాలుగా పెండింగ్ ఉన్నవి ఎన్ని? ఈస్ట్ గోదావరిలో 500లకు పైగా స్కాలర్‌షిప్స్ పెండింగ్ ఉన్న మాట వాస్తవమా?
ఉ.9.40

శ్రీ జె.ఆర్. పుష్పరాజ్ : మేడమ్ స్పీకర్, తూర్పు గోదావరి జిల్లాకు సంబంధించి రీ-వ్యాలిడేషన్ కింద 1069 మంది ఉంటే 84 లక్షల 72 వేల రూ. లను రిలీజ్ చేయవలసి ఉండగా, మొత్తం రిలీజ్ చేయడం జరిగింది. అదే మాదిరిగా రెన్యూవల్స్‌కు సంబంధించి 9452 మంది స్కాలర్‌షిప్ హోల్డర్స్ ఉంటే 5 కోట్ల 90 లక్షల రూ.లను రిలీజ్ చేయవలసి ఉండగా, ఆ మొత్తాన్ని రిలీజ్ చేయడం అయింది. ఫ్రెష్ స్కాలర్‌షిప్స్‌కు సంబంధించి 9806 మంది ఉంటే, దానికి గాను 74 లక్షల 32 వేల రూ.లను రిలీజ్ చేశాం . ఇంకా 4 కోట్ల 21 లక్షల రూ.లను రిలీజ్ చేయవలసి ఉంటుంది. దానిని ఈ అకడమిక్ ఇయర్ నాటికి రిలీజ్ చేస్తాం .

ఆంధ్రా యూనివర్సిటీ క్యాంపస్‌లో 5 కాలేజీలు ఉంటే దాంట్లో ఫ్రెష్‌గాని, రెన్యూవల్స్ గాని, రీ-వ్యాలిడేషన్ గాని కలుపుకొని ఈనాడు 1421 మంది స్కాలర్‌షిప్ హోల్డర్స్ ఉంటే 2 కోట్ల 53 లక్షల రూ.లు రిలీజ్ చేయడం జరిగింది.

ఇంకా రాష్ట్ర వ్యాప్తంగా ఫిగర్స్ అడిగారు. రాష్ట్ర వ్యాప్తంగా 2,40,321 మందికి స్కాలర్‌షిప్స్ ఇవ్వవలసిన అవసరం ఉంది. దానికి గాను రూ 4172 .19 కోట్ల రూ.లు అవసరం అయితే ఇప్పటి దాకా రూ. 118.17 కోట్లు రిలీజ్ చేసి, 1,43,872 మందికి స్కాలర్‌షిప్స్ మంజూరు చేసి డబ్బులు కూడ రిలీజ్ చేయడం జరిగింది. ఇంకా ఫ్రెష్ స్కాలర్‌షిప్స్‌కు సంబంధించి 96,449 మందికి ఫ్రెష్ స్కాలర్‌షిప్స్ ఇవ్వవలసి ఉంది. వాటన్నింటిని ఈ అకడమిక్ ఇయర్ చివరి నాటికి మంజూరు చేయడం జరుగుతుందని గౌ.సభ్యులకు తెలియచేస్తున్నాను.

## గురుకుల విద్యార్థుల పుస్తకాల సరఫరాలో అవకతవకలు

ప్రశ్న నెం. 177(7024)

సర్వశ్రీ జి. నాగేష్(బోధ్), కాగిత వెంకట్రావు(మల్లేశ్వరం), శ్రీమతి హైమావతి దేవి(శృంగవరపుకోట),శోభ, డి. నరేంద్రకుమార్(పొన్నూరు)- గౌ. గిరిజన సంక్షేమ శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారాః

(అ) గురుకులాలలోని విద్యార్థుల పుస్తకాలు, బట్టలు, భోజనం తదితర కనీస అవసరాల కోసం ఏదైనా మొత్తాన్ని కేటాయించడమయిందా? ఎంత మొత్తం నిధులను ఖర్చు చేశారు?
(ఆ) ఏ సంస్థల ద్వారా వాటిని సరఫరా చేయడమయింది ?
(ఇ ) ఆ విద్యా సంస్థలన్నింటిలోని ప్రతి విద్యార్థికి పుస్తకాలు బట్టలు, సరైన భోజనం సరఫరా అయ్యేటట్లు చూడడటానికి ఏ పద్ధతిలో పర్యవేక్షణను నిర్వహిస్తున్నారు?
(ఈ ) ఏవైనా అవకతవకలను కనుగొనడం జరిగిందా?
(ఉ) అయితే ఈ విషయంలో తీసుకున్న చర్యలేమిటి ?

**గిరిజన సంక్షేమ శాఖ మంత్రి (శ్రీమతి ఎం . మణికుమారి ):**

(అ) అవునండీ . 2002-03 ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఈ ప్రయోజనం కోసం రూ. 263.21 లక్షల మొత్తాన్ని సమకూర్చడమయింది. సదరు మొత్తం నుండి రూ. 211.76 లక్షల మొత్తాన్ని ఇదివరకే ఖర్చు చేయడం జరిగింది.
(ఆ) ఈ క్రింది సంస్థలు సామగ్రిని సరఫరా చేశాయి. అవేవంటే :

(1) ఆప్‌కో
(2)మెస్సర్స్ శేషాచలం హోసియరీ ప్రయివేట్ లిమిటెడ్, హైదరాబాద్
(3) ఫ్రెండ్స్ షూ కంపెనీ, లూథియానా
(4) లార్సన్ ఇండస్ట్రీస్, ముంబాయి
(5) మనీషా పేపర్ ప్రొడక్ట్స్, హైదరాబాద్
(6) ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వాణిజ్య సంస్థ, హైదరాబాద్

(ఇ) సంబంధిత ప్రిన్సిపాలు, యూనిఫారం, నోటు పుస్తకాలు మొదలైన వాటి సక్రమ పంపిణీని పర్యవేక్షిస్తారు. ప్రిన్సిపాలు, డెప్యూటీ వార్డన్, పాఠశాల స్థాయిలో విద్యార్థులందరికీ ఆహార సరఫరాను పర్యవేక్షిస్తారు. సమగ్ర గిరిజనాభివృద్ధి సంస్థల ప్రాజెక్టు అధికారిపై సామగ్రి సరఫరాను నియతి కాలికంగా సమీక్షించి, పర్యవేక్షిస్తారు. రాష్ట్ర స్థాయిలో గురుకులం కార్యదర్శి ప్రతి రెండు నెలలకు సంవత్సరంలో రెండు పర్యాయాలు వరుసగా ప్రాజెక్టు అధికార్లతో ప్రిన్సిపాళ్లతో, సమీక్ష జరుపుతారు. పైవాటికి తోడు, సమగ్ర గిరిజనాభివృద్ధి సంస్థ ప్రాజెక్టు అధికారి, గురుకులం అధికార్లు, గిరిజన సంక్షేమ శాఖ కమీషనర్, కార్యాలయంలోని అనుసంధాన అధికార్లు సంస్థలను సందర్శించినపుడు వారు కూడ సమీక్షిస్తారు.

(ఈ ) లేదండీ

(ఉ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీమతి హైమావతి దేవి, శోభ : గిరిజన ప్రాంతాల్లోని గురుకుల విద్యా సంస్థల విద్యార్థులకు కావలసిన నోట్ పుస్తకాలు, షూస్ సరఫరా చేసే విధానం ఏమిటి? కొటేషన్స్ కాల్ ఫర్ చేస్తారా, లేక సంస్థలకు నామినేషన్ పద్ధతిలో కేటాయిస్తారా? యూనిఫారం సప్లయ్ చేయడానికి ఎన్ని సంస్థలు ఇందులో పాల్గొన్నాయి ? అదే విధంగా నోటు పుస్తకాలు సరఫరా చేయడానికి ఎన్ని సంస్థలు టెండరులో పాల్గొన్నాయి, అవి కోట్ చేసిన ధరలేమిటి? అదే విధంగా విద్యార్థులకు షూస్ సప్లయ్ చేయడానికి ఎన్ని సంస్థలు ముందుకు వచ్చాయో తెలుపవలసిందిగా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీమతి ఎం . మణికుమారి : ఆప్కో సంస్థ ద్వారా యూనిఫామ్‌కు కావలసిన బట్టను కొనుగోలు చేయడం అవుతున్నది. ఇంతకు ముందు చెప్పినట్లుగా శేషాచలం , మనీషా పేపర్ ప్రొడక్ట్స్ వంటి సంస్థలు కావలసిన యూనిఫామ్స్‌ను, బుక్స్ మెటీరియల్‌ను సప్లయ్ చేస్తున్నాయి. అదే విధంగా నోటు పుస్తకాల సరఫరాకు సంబంధించి, సోషల్ వెల్ఫేర్ డిపార్టుమెంట్ ఏ విధమైన పద్ధతి అవలంభిస్తున్నదో అదే విధానాన్ని ట్రైబల్ వెల్ఫేర్ డిపార్టుమెంట్ కూడ అవలంభిస్తున్నది.

## కొత్త పద్ధతిలో ఇంటర్‌మీడియట్ పరీక్షలు

ప్రశ్న నెం. 178(6280)

శ్రీ ఆనం వివేకానంద రెడ్డి(నెల్లూరు), శ్రీ ఆనం రామనారాయణ రెడ్డి(రాపూర్) – గౌ. ఉన్నత విద్యాశాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారాః

అ) ప్రస్తుత విద్యా సంవత్సరం నుండి కొత్త విధానంలో ఇంటర్మీడియేట్ పరీక్షలు నిర్వహించే ప్రతిపాదన ఏదైనా ఉందా?

ఆ) అయితే, ఈ విషయంలో రూపొందించిన మార్గదర్శక సూత్రాల వివరాలేమిటి?

**ఉన్నత విద్యా శాఖ మంత్రి ( శ్రీ ఎస్. ఎండి. ఫరూక్ ):**

(అ)లేదండీ

(ఆ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు

శ్రీ ఆనం వివేకానంద రెడ్డి : నమస్కారం అమ్మా ! ఇంటర్మీడియేట్ పరీక్షా విధానంలోనూ, ఎంసెట్‌లోనూ, జోనల్ విధానంలోనూ మార్పులు తీసుకొని వస్తున్నట్లుగా ఇటీవల పేపర్లో వార్తలు వస్తున్నాయి. ఇంటర్మీడియేట్ అన్నది ప్రతి విద్యార్థికి it

is a stepping stone. ఆంధ్రప్రదేశ్‌లో చాల మంది పేరెంట్స్ కూడ తమ పిల్లల ఇంటర్మీడియేట్ ఎగ్జామినేషన్ విషయంలో ఇన్‌వాల్వ్ అవుతూ ఉంటారు. అదే విధంగా కాలేజీ నుండి ఒక విద్యార్థి బయటకు వచ్చేటప్పుడు, అటు అకడమిక్ సైడ్, ఇటు కల్చరల్, స్పోర్ట్స్ సైడ్‌లో కూడ పరిపూర్ణమైన విద్యార్థిగా రావాలంటే, కాలేజీల్లో పరిపూర్ణమైన మౌలిక సదుపాయాలు ఉండాలి. విద్యా విధానంలో తీసుకొని రావలసిన మార్పుల గురించి గతంలో కొఠారి కమీషన్ ఒక నివేదిక ఇచ్చింది. దానిని ఎప్పటిలోగా అమల్లోకి తీసుకొని వస్తారు? ఈనాడు ఎంసెట్ కోచింగ్ సెంటర్ల నుండి బయటకు వచ్చే విద్యార్థులు కేవలం ఎమ్‌సెట్ వరకు మాత్రమే పరిమితమైన విద్యార్థులుగా బయటకు వస్తున్నారు. వారికి ఇతరత్రా కార్యకలాపాల్లో పాల్గొనే అవకాశం కలగడం లేదు. అదే విధంగా ర్యాంకుల ప్రకటన, వేయిటేజ్ మార్కుల విషయంలో కూడ చాల పెద్ద ఎత్తున తర్జనభర్జనలు జరుగుతున్నాయి. ఇంతవరకు దాని విషయంలో ఎటువంటి నిర్ణయం తీసుకోకపోవడం వల్ల విద్యార్థుల్లో అయోమయం చోటు చేసుకుంటున్నది. దీని విషయంలో వెంటనే ఒక నిర్ణయం తీసుకోవాలని మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను. ఈనాడు విద్యారంగాన్ని సామాజిక దృక్పథంతో చూడాలనే అభిప్రాయం అంతటా ఉంది. ప్రతిసారీ సంస్కరణలు తీసుకొని వచ్చినపుడు, కార్పోరేట్ కాలేజీలే బెనిఫిట్ అవుతున్నాయి. దానికి కారణం ఏయిడెడ్ మరియు గవర్నమెంట్ కాలేజీల్లో సుమారు 2500 లెక్చరర్ పోస్టులు ఖాళీగా ఉండటమే. దానికి తోడు మనం ప్రయివేట్ కాలేజీలకు అనుమతి ఇస్తున్నాం కాని, వాటిల్లో ఫెసిలిటీస్ ఉండటం లేదు, స్టూడెంట్స్ స్ట్రెంథ్‌ను మేయిన్‌టేయిన్ చేయడం లేదు. దానిని మనం పర్యవేక్షించాలి. అదే విధంగా అక్కడ సరైన వాతావరణం ఉండేటట్లు చూడాలి. ఇకపోతే అమ్మా, స్పాట్ వాల్యుయేషన్‌లో కార్పోరేట్ లెక్చరర్లను నియమిస్తుండటం వల్ల మెరిట్ స్టూడెంట్స్‌కు చాల అన్యాయం జరుగుతున్నది. దానిని కూడ ఒకసారి దృష్టిలో పెట్టుకోవాలి. అదే విధంగా ఎగ్జామ్స్ అయ్యాక, రీ-వాల్యుయేషన్‌కు అవకాశం ఉంది. రీ-వాల్యుయేషన్ పరిస్థితి ఉత్పన్నం కాకుండా ఉండే పరిస్థితులను మనం ఇంటర్మీడియేట్ బోర్డులో సృష్టించాలని మీ ద్వారా మంత్రిగారికి సూచిస్తున్నాను.

శ్రీ ఎన్. ఎండి.ఫరూక్ : అధ్యక్షా, గౌరవ సభ్యులు ఇంటర్మీడియేట్ పరీక్షా విధానల గురించి, ప్రయివేట్ కాలేజీల నిర్వహణ గురించి, కార్పోరేట్ కాలేజీల సంస్కృతి గురించి చెప్పారు. అయితే ప్రశ్నలో వారు అడిగింది ఇంటర్మీడియేట్ పరీక్షలను కొత్త విధానంలో నిర్వహించే ప్రతిపాదన ఉందా అని అడిగారు. గతంలో షార్ట్ క్వశ్చన్స్ 15 కు 15 ఆన్సర్ చేయవలసి ఉండగా, ఇప్పుడు దానిని 10 కి కుదించడం అయింది. కార్పోరేట్ కాలేజీలు డామినేట్ చేయకుండా ఉండేందుకే ఈ విధమైన నిర్ణయం తీసుకోవడమయింది. కొఠారి కమీషన్ గురించి చెప్పారు, ఆ రిపోర్టును తెప్పించుకొని పరిశీలన చేస్తాను.

శ్రీ ఆనం వివేకానంద రెడ్డి : This is a very valuable thing. ప్రతిసారి పరీక్షా విధానాలను మారుస్తూ ఉండటం వల్ల అటు విద్యార్థుల్లోనూ, ఇటు తల్లిదండ్రుల్లోనూ ఫ్రస్ట్రేషన్ వస్తున్నది. మీరు మార్పులను తీసుకొని వచ్చిందా వాస్తవమా కాదా తెలియచేయండి.

శ్రీ ఎన్. ఎండి.ఫరూక్ : మేడమ్ స్పీకర్, వారే ఇందాక చెప్పారు. కార్పోరేట్ కాలేజీలు డామినేట్ చేస్తున్నాయని. అందుకే వాళ్ల డామినేషన్ ఉండకూడదనే ఉద్దేశ్యంతోనే ఎడ్యుకేషన్ స్టాండర్డ్స్ పెంచాలనే ఉద్దేశ్యంతోనే పరీక్షా విధానంలో కొన్ని మార్పులు చేశాం . అదే విధంగా కాలేజీల్లో సరైన ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ లేదని, బిల్డింగ్స్ లేవని చెప్పారు, దానికి సంబంధించి సెపరేట్ క్వశ్చన్ వేస్తే చెపుతాను.

ఉ.9.50

## రాష్ట్రంలో త్రాగు నీటి సమస్య

ప్రశ్న సెం. 179(7130)

సర్వశ్రీ ఎం . వెంకట సుబ్బయ్య(రేపల్లె), శ్రీమతి ఆర్ శోభ(మదనపల్లి), కె.రేవతిపతి(టెక్కలి), జి. బుచ్చయ్య చౌదరి(రాజమండ్రి), కె. అచ్చమాంబ(బూరుగుపూడి), జి. అప్పల సూర్యనారాయణ(శ్రీకాకుళం) – గౌ. పంచాయితీరాజ్ శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారాః

(అ) రాష్ట్రంలో త్రాగునీటి సమస్య ఉన్న విషయం వాస్తవమేనా?
(ఆ)అయితే, ఈ సమస్యను పరిష్కరించడానికి ప్రభుత్వం తీసుకున్న చర్యలేమిటి?

**పంచాయితీరాజ్ శాఖ మంత్రి (డా.ఎన్. జనార్దన్ రెడ్డి ):**

(అ) ప్రస్తుతమున్న అనావృష్టి పరిస్థితుల వల్ల రాష్ట్రంలోని కొన్ని ప్రాంతాలలో త్రాగునీటి సమస్య ఉన్నది. త్రాగునీటి సమస్యను ఉపశమింపచేయడానికి ప్రభుత్వం అవసరమైన అన్ని చర్యలు తీసుకున్నది. రాష్ట్రంలో ప్రస్తుతం ఉన్న అనావృష్టి పరిస్థితులను అధిగమించేందుకు గ్రామీణ నీటి సరఫరా రంగానికి ప్రభుత్వం రూ. 195.50 కోట్ల మొత్తాన్ని విడుదల చేసింది.
(ఆ) అనావృష్టి పరిస్థితులను ఉపశమింపచేయడానికి తీసుకున్న చర్యలు :

(1) బోరుబావుల త్రవ్వకాన్ని క్రమబద్ధీకరించడం
(2) ప్రయివేట్ వనరుల సేకరణ
(3) వాటర్ హార్వెస్టింగ్ స్ట్రక్చర్లను నిర్మించడం
(4)సాగునీటి ప్రాజెక్టుల నుండి నీటిని క్రమబద్ధీకరించడం ద్వారా ఎస్ఎస్ ట్యాంకులను నింపడం
(5)ప్రత్యేక శ్రద్ధతో పథకాలను, బోరు బావులను మరమత్తు చేయడం
(6)అవసరత ప్రాతిపదికపై కొత్త బోరుబావుల త్రవ్వకం
(7) పవర్ పంపులతో లోతైన బోరుబావుల త్రవ్వకం
(8)బోరుబావుల ఫ్లషింగ్
(9) అవసరమైన ప్రాంతానికి నీటిని రవాణా చేయడం

శ్రీ డి నాగేందర్ : మేడమ్, ఇది ఇంపార్టెంట్ కశ్చన్. కాబట్టి అందరూ మాట్లాడేందుకు వీలుగా ఈ క్వశ్చన్‌ను పోస్ట్‌పోన్ చేయండి.

మేడమ్ స్పీకర్ : మెంబర్ అడగాలి అది. కూర్చోండి.

శ్రీ ఎం .వెంకట సుబ్బయ్య : అధ్యక్షా, రాష్ట్ర వ్యాప్తంగా 40 సంవత్సరాల నుండి ఎప్పుడూ లేని విధంగా వర్షాభావ పరిస్థితులు నెలకొన్న సందర్భంగా మంచి నీటికి చాల ఎద్దడిగా ఉంది. ఈ ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా 198 కోట్ల రూ.లు శాంక్షన్ చేసి, ఈ కార్యక్రమాన్ని పకడ్బందీగా చేయడానికి గాను కృషి చేస్తున్నందుకు వారికి ముందుగా ధన్యవాదాలు తెలియచేస్తున్నాను. నీటి ఎద్దడి ఉన్న దగ్గర బోర్లు వేసుకొందామంటే, ఇప్పుడు కొత్తగా నిబంధనలు తెచ్చారు. అయితే అవసరం ఉన్న చోట నిబంధనలు సడలిస్తే బాగుంటుంది. ఎందుకంటే తక్కువ ఖర్చుతోబోరు బావుల త్రవ్వకం జరుపుకొని మంచి నీటి సమస్యను అధిగమించవచ్చు. కాబట్టి అవసరం ఉన్న దగ్గర బోరు బావుల త్రవ్వకానికి అనుమతినివ్వవలసిందిగా మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

అలాగే కృష్ణా వెస్టన్ డెల్టా ప్రాంతంలో రేవేంద్రపాడు, కూచినపూడి, రేపల్లే వరకు ఉన్న కాలువకు నీళ్లు వదిలి చాల రోజులయింది. మొన్న శివరాత్రి పండుగ సందర్భంగా కూడ నీళ్లు వదలకపోవడంతో అక్కడి ప్రజలు చాల ఇబ్బంది పడ్డారు. రేపల్లె మున్సిపాల్టీలో రోజుకు రెండుసార్లు నీళ్లు ఇచ్చేవారు, ఇప్పుడు దానిని కూడ ఇవ్వడం లేదు. ట్యాంకులు ఖాళీ అయిపోయాయి. దయఉంచి ఈ విషయాన్ని మంత్రిగారు, ఇరిగేషన్ శాఖ మంత్రిగారికి చెప్పి, రేవేంద్రపాడు నుండి వెళ్లే కాలువకు నీరు వదలేటట్లు చర్యలు తీసుకోవలసిందిగా కోరుతున్నాను. ఆ విధంగా నీరు వదిలినట్లయితే, మినుము పంట కూడ వేసుకోవడం, తద్వారా వచ్చే పశుగ్రాసాన్ని పశువులకు వేయడానికి కూడ ఉపయోగపడుతుంది.

డా. ఎన్. జనార్దన్ రెడ్డి : అధ్యక్షా, రాష్ట్రంలో ఈనాడు కరవు పరిస్థితుల దృష్ట్యా ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటున్నది. ఉపాధి కల్పించడమే కాకుండా, పశుగ్రాసంతోపాటు, పశువులకు తాగేందుకు నీటిని, అదే విధంగా ప్రజలకు తాగేందుకు నీటిని సరఫరా చేసే విషయంలో ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నది. ప్రతి సోమవారం గ్రామ పంచాయితీ కార్యదర్శులను మండల హెడ్ క్వార్టర్స్‌కు పిలిపించి, అక్కడ వారితో సమీక్షించి, ఏ యే గ్రామాల్లో నీటి సమస్య ఉందో తెలుసుకొని, వెంటనే వాటిని పరిష్కారం చేయడం జరుగుతున్నది. అంతేకాకుండా ఆల్టర్‌నేటివ్ సోమవారంనాడు గ్రామ సచివాలయ కార్యదర్శులను, సర్పంచ్‌లను పిలవడం జరుగుతున్నది. వారి ద్వారా సమాచారాన్ని సేకరించి మంచి నీటి ఎద్దడిని ఎదుర్కొనేందుకు ఈ ప్రభుత్వం కృషి చేస్తున్నదని మీ ద్వారా గౌ.సభ్యులకు మనవి చేసుకొంటున్నాను.

వెంకటసుబ్బయ్యగారు ఎ.పి. వాల్టా చట్టం గురించి చెప్పారు. విపరీతంగా బోర్లు వేయడాన్ని నిరోధించడానికే ఈ చట్టాన్ని తీసుకొని రావడం జరిగింది. అయితే వారు చెప్పినట్లుగాఅవసరం ఉన్న చోట బోర్లు వేసుకోవడానికి ఆ జిల్లా అడ్మినిస్ట్రేషన్ చర్యలు తీసుకోవచ్చు. ఆ ప్రకారంగా అవసరం ఉన్న చోట బోర్లు వేసుకోవడానికి అవకాశం ఉందని గౌ.సభ్యులకు మనవి చేస్తున్నాను. రేపల్లె మున్సిపాల్టీకి సంబంధించిన కాలువకు నీళ్లు వదిలే విషయం గురించి చెప్పారు . దానిని నేను ఇరిగేషన్ మినిస్టర్‌గారి దృష్టికి తీసుకొని వెళ్లి ఆ నీటిని సప్లయ్ చేసేందుకు ప్రయత్నం చేస్తానని మీ ద్వారా గౌ.సభ్యులకు తెలియచేస్తున్నాను.

## మక్కామసీదు సమీపాన వాణిజ్య సమూహం నిర్మాణం

ప్రశ్న నెం. 180 (5904)

సర్వశ్రీ అసదుద్దీన్ ఓవైసీ(చార్మినార్), సయ్యద్ సజ్జాద్(కార్వాన్), ముంతాజ్ అహ్మద్‌ఖాన్(యాకుత్‌పుర) – గౌ. ఉన్నత విద్య, అల్పసంఖ్యాక వర్గాల సంక్షేమ శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారాః

అ)గౌ.ముఖ్యమంత్రిగారు 15-8-2002వ తేదీన హైదరాబాద్ లోని చార్మినార్, మక్కామసీదు పశ్చిమాన ఉన్న ప్రాంతాన్ని సందర్శించి సదరు మసీదు వద్ద రెసిడెన్షియల్ కమ్ కమర్షియల్ కాంప్లెక్స్‌లను నిర్మిస్తానని తెలియచేసిన విషయం వాస్తవమేనా?

ఆ) ఇప్పటి వరకు సదరు పనిని ప్రారంభించలేదన్న విషయం కూడ వాస్తవమేనా?

ఇ) సదరు పనిని ఎప్పుడు ప్రారంభిస్తారు ?

ఈ ) ఆ ప్రాంతంలో నివాసం ఉంటున్న మహాజీర్ల సంఖ్య ఎంత?

**ఉన్నత విద్య, అల్ప సంఖ్యాక వర్గాల సంక్షేమ శాఖ మంత్రి (శ్రీ ఎన్. ఎం .డి. ఫరూక్ ):**

అ)అవునండీ

ఆ)అవునండీ

ఇ)ఈ విషయం ప్రభుత్వ పరిశీలనలో ఉంది

ఈ) 235 మహాజీర్లు నివశిస్తున్నారు.

MADAM SPEAKER: Madam Speaker, more than five months have passed since the Hon'ble Chief Minister visited and announced construction of this housing complex and ground floor area for commercial purpose. I would like to know from the Hon'ble Minister what is the cost of the whole project. When the Hon'ble Chief Minister has announced that with free of cost this slum would be developed and given to the people residing in that area. The Housing Board officials are asking to pay default amount of Rs. 7,000. This is going contrary to the announcement by the Chief Minister on 15th August when he visited Mecca Masjid. It would have been nice if this is answered by the Minister for Housing. I request the Hon'ble Minister for Minorities Welfare to answer. The beneficiaries who are identified already have to be identified once again because at least 20 to 30 names are bogus. I would like to know from the Hon'ble Minister as to what steps are taken?

శ్రీ ఎన్. ఎండి. ఫరూక్ : మేడమ్ స్పీకర్, అక్కడ కమర్షియల్ కాంప్లెక్ మరియు రెసిడెన్షియల్ కాంప్లెక్స్ నిర్మించాలని ఓవైసీగారు సి.ఎం .గారికి చెప్పగా, దానిని సి.ఎం .గారు కూడ ఒప్పుకున్నారు. దానికి సంబంధించిన ఫైల్‌ను కూడ క్లియర్ చేసి, హౌజింగ్ డిపార్టుమెంట్‌కు పంపడం జరిగింది.

SRI ASADUDDIN OWAISI: My question to the Hon'ble Minister is that special care should be taken when it comes to the ground floor area of the whole complex. It should be given on commercial basis to the people who are residing in that area. This is a rule. There are rich people at Lad Bazar. They go over there and exploit the local people. If it is given to the local people they can stay and they can do business. I request the Minister to take care of this. When the Housing Board will take up construction? When this LOC will be given to the Housing Department?

SRI N. Md. FAROOK: It is already given to the Housing Department. Before finalisation I will sit with the Housing Minister.

## తూర్పు గోదావరి జిల్లాలోని పి. గన్నవరంలోనూ, వరంగల్ జిల్లాలోని హసన్‌పర్తి లోనూ 30 పడకల రిఫంల్ ఆసుపత్రుల ఏర్పాటు

ప్రశ్న నెం .180-ఎ (7619-ఎం)

సర్వశ్రీ ఎం .ఎ.వేమ, ఎన్.ఇంద్రసేనారెడ్డి, ఎం.ధర్మారావు(హన్మకొండ), కె. హరిబాబు, ప్రేమ్‌సింగ్‌రాథోడ్(మహరాజ్‌గంజ్), కోట శ్రీనివాసరావు(విజయవాడ), టి. వి. రమణారెడ్డి (మెట్‌పల్లి), కె. సత్యనారాయణ (సంగారెడ్డి)- గౌ. వైద్య, ఆరోగ్య శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారా:

అ)తూర్పు గోదావరి జిల్లా పి.గన్నవరంలోను, వరంగల్ జిల్లా హసన్‌పర్తిలోనూ 30 పడకల రెఫరల్ ఆసుపత్రిని ఏర్పాటు చేయాలనే ప్రతిపాదన ఏదైనా ఉందా?
ఆ)అయితే ఈ పనులను ఎప్పుడు ప్రారంభిస్తారు?

**వైద్య ఆరోగ్య శాఖ మంత్రి (డా.కోడెల శివప్రసాదరావు ):**

అ) పి. గన్నవరంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని (పి.హెచ్.సి.) 30 పడకల ఆసుపత్రిగా స్థాయిని పెంచడం జరిగింది. వరంగల జిల్లా హసన్‌పర్తిలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని 30 పడకల ఆసుపత్రిగా స్థాయిని పెంచడం జరిగింది.
ఆ ) ఈ ప్రశ్నం ఉత్పన్నం కాదు.

శ్రీ అయ్యాజీ వేమ, మానేపల్లి : అధ్యక్షా, నా నియోజకవర్గంలోని పి. గన్నవరంలోని పి.హెచ్.సి.ని 30 పడకల ఆసుపత్రిగా అప్‌గ్రేడ్ చేయడం జరిగింది. అయితే దీనికి కావలసిన భవన నిర్మాణం కొరకు ఆ గ్రామంలో ఉన్న పెద్దలు, పిహెచ్‌సిని ఆనుకొని ఉన్న 50 సెంట్ల భూమిని ఇవ్వాలని కోరితే, 1 లక్షా 50 వేల రూపాయలకు ఆ స్థలం కొని ఇవ్వడం కూడ జరిగింది. కాబట్టి ఆ స్థలంలో ఈ ఆసుపత్రికి కావలసిన భవనాల నిర్మాణం కార్యక్రమాన్ని ఎప్పటిలోగా చేపడతారు? అదే విధంగా హాస్పిటల్‌కు కావలసిన పరికరాలను ఎప్పటిలోగా ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందో తెలుపవలసిందిగా మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ ఎం . ధర్మారావు : అధ్యక్షా, నా నియోజకవర్గం హనుమకొండలోని హసన్‌పర్తిలో బిల్డింగ్ నిర్మాణం జరిగి ఆరు సంవత్సరాలు అయిపోయింది. అది కూలిపోయే స్థితికి వస్తే, వాటికి రిపేర్లు చేశారు. అయితే ఈ రోజు వరకు ఆ భవనాన్ని ఇనాగరేట్ చేయలేదు. ఈ విషయం పత్రికల్లో కూడ వచ్చింది. నేను కూడ ఈ సభలో అయిదుసార్లు ప్రస్తావించడం జరిగింది. దానిని 30 పడకల ఆసుపత్రిగా అప్‌గ్రేడ్ చేశారు కాని దానికి కావలసిన ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కాని, సిబ్బందిని కూడ ప్రొవైడ్ చేయలేదు. ఏ తేదీ లోపల దానిని ఇనాగరేట్ చేస్తారు?

డా. కోడెల శివప్రసాదరావు :అధ్యక్షా, పి. గన్నవరం హాస్పిటల్ ఒరిజినల్‌గా నగరంలో ఉంది. అయితే అక్కడి ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ శాసనసభ్యులు పి. గన్నవరంలో పెట్టాలంటే అక్కడ ఉంచడం జరిగింది. 20 లక్షల రూపాయాలతో భవన నిర్మాణం చేయడమయింది. ఇద్దరు మెడికల్ ఆఫీసర్లను కూడ పోస్ట్ చేయడం అయింది. దానిని ఆంధ్రప్రదేశ్ వైద్య విధాన పరిషత్ కిందకు తీసుకొని వచ్చేందుకు ప్రయత్నాలు చేస్తున్నాం .
ఉ.10.00

కాగానే దానికి కావలసిన ఎక్విప్‌మెంట్, సిబ్బంది యిస్తామని చెప్పాము. హసన్‌పర్తిలో యింతకుముందున్న భవనం వుంది. దానికి మూడు కిలోమీటర్ల దూరంలో రు. 50 లక్షలతో అగ్రేడెడ్ ప్రైమరీ హెల్త్ సెంటర్ నిర్మాణం చేయడం జరిగింది. ఓల్డ్ బిల్డింగ్‌లోనే వుండాలని ధర్మారావు గారు, ఇతర ప్రజా ప్రతినిధులు అన్నారు. అలా చేస్తే ఇప్పుడు కట్టిన రు. 50 లక్షల బిల్డింగ్ వేస్ట్ అవుతుంది, యుటిలైజేషన్ వుండదు. వారు కావాలని స్థలం యిచ్చారన్నారు. రు. 50 లక్షల భవనం ఏమి చే యాలో ఆలోచించండి. వారు కోరిన చోట నిర్మాణం చేయడానికి ఆలోచిస్తామని తెలియజేస్తున్నాను.

శ్రీ యం . ధర్మారావు: అధ్యక్షా, హసన్‌పర్తి కేంద్రంలో భవన నిర్మాణం జరిగింది. దానిలోనే ఏర్పాటు చేయండని కోరుతున్నాము. వేరే నిర్మాణం చేయమని కోరడం లేదు.

డాక్టర్ కోడెల శివప్రసాదరావు: నాకు చెప్పింది ఏమంటే, కొత్తగా కట్టిన భవనం యాక్సెసబుల్ కాదు, ఓల్డ్ బిల్డింగ్‌లోనే వుంచాలని అన్నారు. వారు కోరితే కొత్త బిల్డింగ్‌లోకి వెంటనే మార్చుతాము.

శ్రీ యం . ధర్మారావు: ఎప్పటిలోగా చేస్తారు?

డాక్టర్ కోడెల శివప్రసాదరావు: సబ్జెక్ట్ టు కరెక్షన్, గౌరవసభ్యులు యింతకుముందు మార్చవద్దు అన్నట్లు నాకు సమాచారం . వారు కోరితే వెంటనే మార్చుతాము. కొత్త భవనంలోకి మార్చడానికి నాకు అభ్యంతరం లేదు. As per their request only it is kept there. If they want it will be shifted.

శ్రీ అయ్యాజీ వేమ, మానేపల్లి: అధ్యక్షా, పి. గన్నవరంలో ప్రైమరీ హెల్త్ సెంటర్ ఆల్‌రెడీ కొత్త భవనంలో వుంది. నగరం పిహెచ్‌సి అప్‌గ్రేడ్ చేసిన దాన్ని కాన్‌స్టిట్యుయెన్సీ లోపలగా వుంటుందని, పి.గన్నవరంలో 30 బెడెడ్ హాస్పిటల్ యివ్వండని అన్నాము. ఇది కొత్తగా శాంక్షన్ చేసింది కాదు. ఆల్‌రెడీ వున్న పిహెచ్‌సి భవనంలో , అడిషనల్ ఎకామొడేషన్ యివ్వండన్నాము. పబ్లిక్ నుండి కంట్రిబ్యూషన్ వుంది. స్థలం కేటాయించాము. ఆస్థలంలో బిల్డింగ్ కట్టి, యిన్‌ఫ్రాస్ట్రక్చర్ ఎప్పటిలోగా ప్రొవైడ్ చేస్తారని అడిగాను. ఉన్నదాన్ని గురించి ఆయన చెబుతున్నారు.ఆల్‌రెడీ ఎగ్జిస్టెన్స్‌లో వున్న దాన్ని గురించి చెప్పండి. కొత్తవి ఎప్పుడు యిస్తారు? కొత్త స్టాఫ్, డాక్టర్స్‌ను ఎప్పుడు యిస్తారు?

డాక్టర్ కోడెల శివప్రసాదరావు: అధ్యక్షా, సెప్టెంబర్ 2001లో The hospital is upgraded to 30 beded community health centre.దాన్ని పి. గన్నవరంలో యిద్దరు మెడికల్ ఆఫీసర్స్, సిబ్బంది వున్న హాస్పిటల్‌కు మార్చడం జరిగింది. దాన్ని అప్‌గ్రేడ్ చేసి రు. 60 లక్షలతో నూతన భవన నిర్మాణం చేపట్టడం కోసం టెండర్స్ పిలవడం జరిగింది. Because of paucity of funds it is delayed. వీలైనంత త్వరగా చేస్తామని గౌరవసభ్యులకు మనవి చేస్తున్నాను.

## రాష్ట్రంలో గ్యాసు ధర నిర్ణయం

స్వల్ప వ్యవధి ప్రశ్న నెం .180-బి( 7622- జడ్)

శ్రీమతి బి. శోభా నాగిరెడ్డి (ఆళ్లగడ్డ)- గౌరవనీయులైన ఆహార, పౌర సరఫరాల శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారాః

అ) రాష్ట్రంలో ఏ ప్రాతిపదికన గ్యాసు ధరను నిర్ణయించారు?
అ ) ఆ ధరకు గ్యాసు డీలర్లు విక్రయిస్తున్నారా?
ఇ) లేనట్లయితే, తప్పుచేస్తున్న డీలర్ల పైన ఏవయినా చర్యలు తీసుకున్నారా?

**ఆహార, పౌర సరఫరాల శాఖ మంత్రి( శ్రీ సి. ముత్యంరెడ్డి):**

అ) కంపెనీ బిల్లింగ్ రేటు, అమ్మకాల పన్ను, డీలర్ల కమిషన్, డీలర్ల గోదాముకు రిఫైనరీ నుండి అయ్యే రవాణా ఛార్జీలు, పరిగణనలోనికి తీసుకొని చమురు కంపెనీలు యల్‌పిజి రేటును నిర్ణయిస్తాయి.
ఆ, ఇ) మహబూబ్‌నగర్‌లో ఒక కేసు మినహా, అధిక రేటుకు యల్‌పిజి అమ్మకం గురించి ఎటువంటి ఫిర్యాదులు అందలేదు. 1980 ఆంధ్రప్రదేశ్ పెట్రోలియం ఉత్పత్తులు( లైసెన్సింగ్, సరఫరాల క్రమబద్ధీకరణ)ఉత్తరువు క్రింద మహబూబ్‌నగర్ జిల్లా జాయింట్ కలెక్టర్ చర్యను ప్రారంభించారు.

( నో సప్లిమెంటరేస్)

మేడమ్ స్పీకర్: క్వశ్చన్ అవర్ ఈజ్ వోవర్. ఇప్పుడు జీరో అవర్.

# జీరో అవర్

డా. పి. శంకరరావు(షాద్‌నగర్): అధ్యక్షా, ఈనాడు స్వర్గీయ బూర్గుల రామకృష్ణారావు గారి 104వ జన్మదినోత్సవం . ఈ సందర్భంగా లిబర్టీ క్రాస్ రోడ్స్‌లో వారి స్టాట్యూను ముఖ్యమంత్రిగారు అన్‌వీలింగ్ చేస్తున్నారు. చాలా సంతోషకరమైన విషయం . ముఖ్యమంత్రిగారికి థ్యాంక్స్ . బూర్గుల రామకృష్ణారావు గారు ఆంధ్రప్రదేశ్ ఫార్మేషన్ కొరకు తమ పదవిని త్యాగం చేశారు. 250 సంవత్సరాల అజంజాహీ రూల్ తరువాత మొట్టమొదటి తెలుగువాడు అన్‌డివైడెడ్ హైదరాబాదుకు, మరట్వాడాకు కలిపి ముఖ్యమంత్రిగా ఆయన పనిచేశారు. ముఖ్యమంత్రిగారికి తమ ద్వారా ప్రత్యేకంగా మనవి చేస్తున్నాను. కమిటీ హాల్ నంబర్ వన్‌లో వారి విగ్రహాన్ని ఆవిష్కరించాలని ప్రత్యేకంగా మనవి చేస్తున్నాను. అదే విధంగా ముఖ్యమంత్రిగారికి యిప్పుడే ఒక రిప్రజెంటేషన్ యిచ్చాను. టి. అంజయ్య గారు సామాన్య వర్కర్‌గా, లేబర్ లీడర్‌గా వుండి ఎంతో ఉన్నత పదవికి వచ్చారు. పూర్ పీపుల్ యొక్క అప్‌లిఫ్ట్‌మెంట్‌కు , లేబర్ క్లాస్‌కు వారెంతో సేవ చేశారు. వారు మన ముఖ్యమంత్రిగారికి కూడా మంత్రిపదవి యిచ్చారు. వారి స్టేట్యూను నక్లెస్ రోడ్డులో పెట్టాలని యిప్పుడే ముఖ్యమంత్రిగారికి రిప్రజెంటేషన్ యిచ్చాను. వారు దయతో అంగీకరించారు. వారికి మరొకసారి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

SRI P. ASHOK GAJAPATHI RAJU: We have to honour our own great people and there is no doubt about it. We have to honour the memory of great people but, it should be done appropriately. I am extremely happy that the Hon'ble Members of the House are responding to this, which is a trend in the right direction.

శ్రీ అయ్యాజీ వేమ, మానేపల్లి: అధ్యక్షా, ఈ యిస్యూ మునిసిపల్ ఎడ్మినిస్ట్రేషన్‌కు సంబంధించింది. భీమవరం మునిసిపాలిటీ పరిధిలోని 160 మంది టీచర్స్‌ను మునిసిపల్ కమిషనర్‌గారు యిల్లీగల్‌గా ట్రాన్స్‌ఫర్ చేశారు. రాత్రికి రాత్రి ఆర్డర్ యివ్వడం ద్వారా వారు బదిలీ చేశారు. మహిళా ఉపాధ్యాయులను, ఇతర ఉపాధ్యాయులను కూడా దిక్కుతోచని విధంగా బదిలీ చేశారు. మునిసిపల్ మినిస్టర్‌గారు ఆ ఆర్డర్‌ను క్యాన్సిల్ చేసి, వారు ఆందోళనకు గురి కాకుండా చూడాలని కోరుతున్నాను.

శ్రీ బి. వి. మోహన్ రెడ్డి:నోట్ చేసుకున్నాము. తప్పకుండా చూస్తాము.

SRI ASADUDDIN OWAISI:Madam Speaker, this is in relation to the Hon'ble Ministger for Civil Supplies. The Government is not issuing ration cards. In the last Janma Bhoomi in Hyderabad City they have received more than 46,000 applications for ration cards. Your nodal officers along with the concerned MROs are going to the houses of the people who have given applications for ration cards. The conditions that are imposed for the genuine people who really require ration cards for their livelihood are that they should have multi-purpose household card, a card from the MRO and birth certificate from the MRO, a letter from the parents that their name is going to be deleted in the voters list. All these conditions should be fulfilled within four days. I request the Minister to come along with me. I will apply for birth certificate and let him also apply for birth certificate. Let us when it is given. No certificate is given from the concerned MRO. All the process is there. If we go round we will get certificate in three days' time.

మేడమ్ స్పీకర్: జీరో అవర్‌లో ప్రస్తావించాలంటే అరగంట ముందే యివ్వాలి. లాస్ట్ మినిట్‌లో యిస్తే మంత్రులకు వుండమని చెప్పడానికి నాకు వీలవదు.

**ఉ.10.10**

SRI ASADUDDIN OWAISI : Madam Speaker, they have received 46,000 applications in the twin cities. They should give at least 20 days time.

శ్రీ సి. ముత్యంరెడ్డి (దొమ్మాట):- అధ్యక్షా, ఎంపిహెచ్ఎస్ సర్వే అయిపోయింది. ప్రభుత్వం వైట్ కార్డులు ఇచ్చేందుకు ఉత్తర్వులు జారీ చేయడం జరిగింది.

( మంత్రి గారి సమాధానానికి సంతృప్తి చెందని సభ్యులు శ్రీ అసదుద్దీన్ ఒవైసీ, శ్రీ డి. నాగేందర్ ల నుంచి అంతరాయం)

మీరు చెప్పింది నోట్ చేసుకున్నాను. దానిని పరిశీలించి గౌరవ సభ్యులకు తెలియజేయడం జరుగుతుంది. ఎంపిహెచ్ఎస్ సర్వే జరిగిందని చెబుతున్నాను. తగిన చర్యలు తీసుకుంటానని తెలియజేస్తున్నాను.

(అంతరాయం)

స్పీకర్ మేడమ్, గౌరవ సభ్యులు చెప్పింది నోట్ చేసుకున్నాను. పరిశీలిస్తాను.

మేడమ్ స్పీకర్ :- అసదుద్దీన్ గారూ. మనకు డిమాండ్సున్నాయి. మీకు జీరో అవర్లో ఆన్సర్ రాదు. సివిల్ సప్లయిస్ డిమాండ్సున్నాయి. I will give you an opportunity while speaking about Demands.

శ్రీ డి. నాగేందర్ (ఆసిఫ్‌నగర్):- సిటీ ఎమ్మెల్యేలతో మీటింగు పెట్టించండి.

SRI ASADUDDIN OWAISI : Madam, how can the people fulfil the conditions within 5 days.

శ్రీ సి. ముత్యంరెడ్డి :- డిమాండ్సు అయినాక సిటీ ఎమ్మెల్యేలతో మీటింగు పెడతాము. డిమాండ్సు తర్వాత ఒక వారం లోపున మీటింగు పెడతాను. 3 రోజులు సెలవులు వచ్చాయి. తర్వాత మీటింగు పెడతాను.

డా.వై.ఎస్. రాజశేఖరరెడ్డి :- అధ్యక్షా, It is a burning problem. మామూలుగా ఆఫీసర్సు ఆఫీసులో ఉండటం అనేది అరుదైన విషయం. ఎన్నో వేల మంది 3 రోజులలోపు సంబంధిత అధికారులను, 5 డిపార్టుమెంట్సులో పట్టుకుని, అబ్జెక్షను లేదని సర్టిఫికెట్ తేవాలంటున్నారు. ప్రాక్టికల్‌గా ఇబ్బందులున్నాయి. Let the Speaker call a meeting of City MLAs. కొంచెం ఎక్సెస్ టైమిస్తే బాగుంటుంది.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి :- అధ్యక్షా, అప్లికేషన్సు తీసుకోవడం అంతా అస్తవ్యస్తంగా ఉంది ముందు నుంచీ. ఇప్పుడు అప్లికేషను తీసుకున్న వాళ్లకు కండిషన్సు పెట్టి, సర్టిఫికెట్సు తీసుకురమ్మని అడగటం ప్రాబ్లెమేటిక్‌గా ఉంది. మేమడిగేది సింగిల్ విండో కింద వాళ్ల నుంచే వెరిఫై చేయించండి. వీళ్లనే తెమ్మని ఎందుకడుగుతారు? అధికారులనే వెరిఫై చేయమని చెప్పండి. ఎందుకు రిజెక్ట్ చేశారో చెప్పండి. అందుకోసం మీటింగు పెట్టమని చెప్పండి. సజెషన్స్ ఇస్తాము.

శ్రీ నోముల నరసింహయ్య :- మంత్రి గారికి అర్థమయ్యేలా ఒక మాట చెబుతాను. 3 రోజుల టైము ఇచ్చి 10 సర్టిఫికేట్స్ తెమ్మన్నారు. అది సాధ్యపడదు. సిటీ ఎమ్ఎల్ఏలతో వారిని ఒక మీటింగు పెట్టమని చెప్పండి.

శ్రీ సి. ముత్యం రెడ్డి :- సోమవారం సాయంత్రం సిటీ ఎమ్ఎల్ఏలను పిలిచి మీటింగ్ పెడతాను.

డా ఎమ్.వి. మైసూరా రెడ్డి ః– అధ్యక్షా, ఇది సిటీకేనా? లేక ఇతర రూరల్ ఏరియాస్‌కు కూడా ఉందా?

మేడమ్ స్పీకర్ ః– సిటీకే .

శ్రీ నోముల నరసింహయ్య ః– అధ్యక్షా, తమరి ద్వారా ప్రస్తావించే విషయం , విశాఖకు త్రాగు నీటి అవసరం కొరకు గోదావరి నుంచి నీటిని సప్లై చేసే విషయం . ఇందులో ఎత్తిపోతల ద్వారా గోదావరి 5 టిఎమ్‌సి నీరు 52 కి.మీ.లకు పైప్ లైన్ వేయాలనీ, ఇండస్ట్రియల్ వాటర్ సప్లైస్ బాండ్స్ కోరారు. దీనిని పూర్తి చేయడం కోసం విశాఖ స్టీలు ప్లాంటు రూ. 250 కోట్లకు వేస్తామని అంటోంది. ఇరిగేషన్ రూ. 276 కోట్లు అంటున్నారు. అయితే ఎల్ అండ్ టి వారికి రూ. 352 కోట్లకు ఇవ్వాలని ఒక ప్రయత్నం జరుగుతున్నదని మేము మా పార్టీ తరపున ముఖ్యమంత్రి గారికి ఒక లెటర్ రాశాము. అసలే నీళ్లు లేక చస్తున్న విశాఖపట్నం వారికి సుమారు రూ. 100 కోట్లు మతలబు ఎందుకు? దీనిలో కమీషను ఏనుగు చచ్చినా వెయ్యే బతికినా వెయ్యే అన్నట్లు ఎల్ అండ్ టి ద్వారా వాళ్ల కండిషన్స్ ప్రకారం రూ. 32.50 అంటే , మరి ఆల్‌రెడీ స్టీల్ ప్లాంట్ రూ. 5.50 లకు ఇస్తోంది. కార్పొరేషన్‌కు ఉచితంగా ఇస్తోంది. రూ. 32.50 నీళ్ల కొరకు పెడితే జనం బతుకుతారా? ఇది కావాలని చేస్తున్న నాటకంలా ఉంది. నీటి అవసరాలు తీర్చే ఆల్టర్నేట్ ప్రపోజల్స్ ఉన్నాయి. రూ. 80 కోట్లతో ఏలేరు – రైవాడ అభివృద్ధి చేస్తే విశాఖపట్నానికి నీళ్లు వస్తాయి. రూ. 120 కోట్లతో జంజావతి ప్రాజెక్టు పూర్తి చేస్తే నీళ్లు వస్తాయి. చిత్తశుద్ధి వుంటే విశాఖపట్నం వారిచేత నీళ్లు తాగించాలంటే రూ. 32.50 భారం వారి మీద వేయకుండా చేయాలి. ఎల్ అండ్ టి తో రహస్యంగా ఎందుకు చేస్తున్నారు? దీనికి సంబంధించి పారదర్శకత ఎందుకు ఉండటం లేదు? మంగళసూత్రం చెల్లెలు చేసిన దానిలో కూడా వీసమెత్తు కొట్టెయ్యడం, ఎంత దుర్మార్గమైన పరిస్థితి ? మంచి నీళ్లలో ఈ పరిస్థితి ఏమిటి?

శ్రీ కె. విద్యాధరరావు :– అధ్యక్షా, ఇది జీరో అవర్ అని తెలిసి కూడా గౌరవ సిపిఎం నాయకులు ఆరోపణలు చేస్తూ వారికెంత చిత్తశుద్ధి ఉందో నిరూపించుకుంటున్నారు. చిత్తశుద్ధి ఉంటే నోటీసు ఇవ్వండి సమాధానం చెబుతానన్నాను. ప్రభుత్వం నుంచి స్పందించే అవకాశం లేకుండా జీరో అవర్ లో ఆరోపణ చేస్తున్నారు. చిత్తశుద్ధి ఉంటే నోటీసు ఇస్తే ఆ రకంగా సమాధానం వస్తుందని తెలుసు.

**ఉ 10 . 20**

దయచేసి గౌరవసభ్యుడు చెప్పిన దాని గురించి పదే పదే స్పష్టంగా చెప్పాను . విశాఖపట్టణం వాటర్‌సప్లయి గురించి ముఖ్యమంత్రిగారు స్పష్టంగా చెప్పారు . మీకు అనుమానాలు ఉంటే నోటీస్ ఇవ్వండి. Come in another form.

శ్రీ కె మోహన రావు (పాతపట్నం)ః మేడమ్ స్పీకర్, మీద్వారా గౌరవ హోంమంత్రిగారికి .....

శ్రీ నోముల నర్సింహయ్య ః రహస్యంగా చేయడం గొప్పదనమా ? మీకు చిత్తశుద్ధి ఉందా ? ఏమిటి మేడమ్ ఇది ? చిత్తశుద్ధి మాకు ఉందో లేదో నిరూపిస్తాను .

మేడమ్ స్పీకర్ ః జీరో అవర్లో, మీరు ఇట్లా అనిపించుకుంటే ఎట్లా ? నోటీసు ఇవ్వండి . ఈ మాదిరి అయితే నేను పార్టీవైజ్ చేస్తాను .

శ్రీ కె మోహన రావు : అధ్యక్షా, నా నియోజకవర్గం పాతపట్నం, మిర్యాకుర్తి, హీర మండలం ఈ మూడు మండలాల్లోను ఫైర్‌స్టేషన్ లేదు . గత సంవత్సరం ఇదేరోజులలో సుమారు 300 ఇండ్లు హీర మండలంలో కాలిపోవడం జరిగింది . నా నియోజకవర్గం మొత్తానికి అగ్నిమాపక కేంద్రం లేదు . దయచేసి హోంమంత్రిగారు హీర మండలంలో అగ్నిమాపక కేంద్రం ఏర్పాటుచేయాలని తమద్వారా కోరుతున్నాను .

శ్రీ టి దేవేందర్ గౌడ్ : గౌరవశాసనసభ్యులు చెప్పింది నోట్ చేసుకున్నాను . తప్పకుండా పరిశీలించడరం జరుగుతుంది .

శ్రీ ఎన్ గోపాల రావు (కొత్తూరు): అధ్యక్షా, శ్రీకాకుళం జిల్లా కొత్తూరు నియోజకవర్గ పరిధిలోని భామిని మండలంలో గత 5 సంవత్సరాల నుండి వర్షాలు పడకపోవడం వలన అక్కడ వున్న అన్ని ప్రాంతాల రైతులు, రైతు కూలీలు ఇబ్బంది పడుతున్నారు . ముఖ్యంగా భామిని మండలం పక్కనే వంశధార నది ప్రవహిస్తున్నది . ఆ నది నీరు అక్కడ వున్న రైతాంగం వినియోగించుకునే అదృష్టానికి నోచుకోలేదు . వంశధార నది లోతట్టు ప్రంతంలో వుంది . అక్కడి భూములు ఎత్తుప్రాంతంలో ఉన్నాయి కాబట్టి వారు వినియోగించుకునే అవకాశం లేదు . ఈ మధ్య నేను జిల్లా కలక్టరు, ఇంజనీరింగ్ అధికారులు వెళ్లి సమీక్షించాము . బత్తిలి, కాట్రగడ్డ గ్రామాల మధ్య ఓపెన్ హెడ్ ఛానల్ ఏర్పాటుచేస్తే సుమారు 3 వేల ఎకరాలకు నీరు అందించవచ్చు అని ఇంజనీరింగ్ అధికారులు చెప్పారు . కాబట్టి కరువు మండలాన్ని దృష్టిలో పెట్టుకుని మైనర్ ఇరిగేషన్ శాఖ మంత్రిగారు దీనిపై స్పందించి ఓపెన్ హెడ్ ఛానల్ ఏర్పాటుచేస్తే కరువు శాశ్వతంగా నివారణ అవుతుంది . అక్కడ గత 5, 6 సంవత్సరాల నుండి వర్షాలు లేక ఇబ్బంది పడుతున్నారు . అక్కడ వున్న పంచాయతీ, ఇరిగేషన్ శాఖ పనులు కూడా జరగడంలేదు .

శ్రీ కె ఇ ప్రభాకర్ : గౌరవసభ్యులు చెప్పింది నోట్ చేసుకున్నాను . పరిశీలించడం జరుగుతుంది .

## అర్జీల సమర్పణ

శ్రీ ఎన్ రాజ్యలక్ష్మి (వెంకటగిరి): అధ్యక్షా, ఫిబ్రవరి నెలలో జరిగిన కె భార్గవి హత్యకేసులో ఆమె తల్లిదండ్రులను, బంధువులను నిందితుల వైపు నుండి బెదిరిస్తున్నందున వారికి రక్షణ కల్పించవలసిందిగా కోరుతూ ఈ పిటీషన్ సమర్పిస్తున్నారు .

( గౌ. సభాపతికి అర్జీని సమర్పించారు )

శ్రీ సున్నం రాజయ్య : కంట్రాక్టు టీచర్లను రెగ్యులరైజ్ చేయవలసిందిగా వారు పిటీషన్ ఇవ్వడం జరిగింది .

( గౌ. సభాపతికి అర్జీని సమర్పించారు )

శ్రీ ఆర్ ఎస్ డి పి అప్పల నరసింహ రాజు (భీమునిపట్నం): నా నియోజకవర్గం కొత్వాడ గ్రామంలో త్రాగునీరు సమస్య గురించి పిటీషన్ సమర్పిస్తున్నాను . తగుచర్య తీసుకోవలసిందిగా కోరుతున్నాను .

(గౌ. సభాపతికి అర్జీని సమర్పించారు)

శ్రీ ఆర్ శ్రీనివాసు(మిర్యాలగుడ): నాగార్జున సాగర్ ఎడమ కాలువ క్రింద వున్న గ్రామాలు త్రాగునీరు లేక ఇబ్బంది పడుతున్నారు . కాబట్టి వారు చెరువులు నింపుకునేందుకు వీలుగా 4, 5 రోజులు అదనంగా నీరు వదలాలని కోరుతున్నాను .

( గౌ. సభాపతికి అర్జీని సమర్పించారు)

శ్రీ కె ప్రభాకర రెడ్డి (తంబళ్లపల్లి): నా నియోజకవర్గం తంబళ్లపల్లి బ్లాక్‌లో డ్రింకింగ్ వాటర్ సప్లయి సిస్టం ఫెయిలయినందున వెంటనే తగుచర్యలు తీసుకోవలసిందిగా కోరుతున్నాను .

(గౌ. సభాపతికి అర్జీని సమర్పించారు )

MADAM SPEAKER : All Papers deemed to have been laid on the Table of the House.

## సభా సమక్షంలో ఉంచిన పత్రము

A copy of the Ninth Annual Report of Andhra Pradesh State Essential Commodities Corporation Limited for the year 1989-90, in compliance with Section 619-A (3) of the Indian Companies Act, 1956, together with explanatory note on the delay.

## 2003-04 సం.నకు గాను వార్షిక ఆదాయ, వ్యయ పట్టిక (బడ్జెట్)

గ్రాంట్ల కొరకు అభ్యర్థన

| | | |
|---|---|---|
| అభ్యర్థన నెం. **V (5)** | – | రెవిన్యూ, రిజిస్ట్రేషన్ మరియు సహాయం |
| అభ్యర్థన నెం. **X (10)** | – | హోం శాఖ |
| అభ్యర్థన నెం. **VI (6)** | – | ఆబ్కారీ |
| అభ్యర్థన నెం. **VII (7)** | – | వాణిజ్య పన్నులు |
| అభ్యర్థన నెం. **VIII (8)** | – | రవాణా |
| | | (ప్రతిపాదించబడినవి) |

SRI P. ASHOKA GAJAPATHI RAJU : Madam Speaker, with your permission, I beg to move :

" That the Government be granted a sum not exceeding Rs.581,78,58,000/- under Demand No. V (5) - Revenue, Registration and Relief."

SRI T. DEVENDER GOUD : Madam Speaker, with your permission, I beg to move :

" That the Government be granted a sum not exceeding Rs.1339,50,66,000/- under Demand No. X (10) - Home Administration."

SRI T. SEETHARAM : Madam Speaker, with your permission, I beg to move :

" That the Government be granted a sum not exceeding Rs.123,67,81,000/- under Demand No.VI (6) - Excise Administration."

SRI K. VIJAYA RAMA RAO : Madam Speaker, with your permission, I beg to move :

" That the Government be granted a sum not exceeding Rs.198,60,52,000/- under Demand No.VII (7) - Commercial Taxes Administration."

SRI B.V. MOHAN REDDY : Madam Speaker, with your permission, I beg to move :

" That the Government be granted a sum not exceeding Rs.59,60,55,000/- under Demand No.VIII (8) - Transport Administration."

MADAM SPEAKER : All the Demands have been moved. Cut-Motions from 400 to 507 also deemed to have been moved.

Now, the House is adjourned for Tea-Break for ten minutes.

(**The House then adjourned at 10-26 AM for Tea-Break for Ten minutes)**

(సభ తిరిగి ఉ.గం. 10.46ని.లకు సమావేశమైంది)

(శ్రీ ఎం.వి. కృష్ణారావు అధ్యక్ష స్థానంలో ఉన్నారు )

CHAIRMAN: Now, 304 i.e., to raise the matter regarding implementation of e-Seva and other I.T. Services in the State".

SRI N. RAGHUVERRA REDDY: Kindly allow for special mention to be made by Bomma Venkateshwar.

SRI BOMMA VENKATESHWAR(Indurthi): Sir, the matter relates to the Minister for R&B and he is not present in the House. I will raise the matter when the Minister is present in the House.

CHAIRMAN: O.k.

## 304వ నియమం క్రింద ప్రస్తావించబడిన అంశం
## రాష్ట్రంలో ఇ-సేవ మరియు ఇతర ఐటి సేవల అమలు గురించి

శ్రీ దాడి వీరభద్రరావు : అధ్యక్షా, భారతీయ నిపుణులకు, ప్రధానంగా ఆంధ్ర ప్రదేశ్ లో వున్న నిపుణులందరికీ కూడా ప్రపంచంలోనే దాదాపు అన్ని అగ్ర దేశాలలో గుర్తింపు తెచ్చిన వ్యవస్థ సాఫ్ట్‌వేర్ వ్యవస్థ. భారత దేశంలో వున్న అనేక మంది సాఫ్ట్‌వేర్ శాస్త్రజ్ఞులు విదేశాలలో అగ్ర స్థానాలలో వుండి మన దేశానికి, ప్రధానంగా మన రాష్ట్రానికి కూడా మంచి ఖ్యాతిని తీసుకురావడం జరుగుతోంది. అదే విధంగా ఆంధ్ర ప్రదేశ్‌లో చంద్రబాబు నాయుడు గారి సారధ్యంలో సాఫ్ట్‌వేర్ పరిశ్రమకు అత్యంత ప్రాధాన్యతను ఇవ్వడం జరుగుతోంది.

ఇటీవల మలేసియా నుంచి వచ్చిన ఆ దేశ ప్రధాని కూడా ఆంధ్రప్రదేశ్‌లో జరుగుతున్న సాఫ్ట్‌వేర్ పరిశ్రమ యొక్క అభివృద్ధిని చూసి అభినందించడం జరిగింది. సాఫ్ట్‌వేర్ పరిశ్రమ అంటే కేవలం ఒక పరిశ్రమ క్రిందకు మాత్రమే వస్తుందనేది కాకుండా, పరిపాలనా రంగంలోనూ వినియోగదారులకు విశేషమైన సేవలు చేస్తోంది. గతంలో ఈ సాఫ్ట్‌వేర్ పరిశ్రమ అంటే ఇదేదో ఒక పరిశ్రమ, ఇది ప్రజలకు పనికి రాదేమోననే అభిప్రాయం ప్రారంభంలో వుండేది. కాని ఈనాడు దానివల్ల వచ్చే సేవలను ప్రజలు అందుబాటులోకి తెచ్చుకుని, దీనివల్ల ఎన్నో ప్రయోజనాలు వున్నాయనే విషయాన్ని గుర్తించడం జరుగుతోంది. అదే విధంగా పరిపాలనా రంగంలో కూడా ఈ సాఫ్ట్‌వేర్ క్రమంగా ప్రాధాన్యతను సంతరించుకోవడం జరుగుతోంది.

రాష్ట్ర ప్రభుత్వం, కేంద్ర ప్రభుత్వం, 'నాజ్‌డాక్', ఈ మూడూ కలిసి హైదరాబాదులో 'నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ స్మార్ట్ గవర్నెన్స్' అనే సంస్థను నెలకొల్పడానికి కృషి చేస్తున్న విషయం అందరికీ తెలిసిందే. దాని ద్వారా ఈ రాష్ట్రంలో వున్న సాఫ్ట్‌వేర్ పరిశ్రమ మరింత చురుకుగా, శీఘ్రంగా ప్రజలకు అందుబాటులోకి రావడానికి అవకాశం వుంది. బ్రిటిష్ ప్రభుత్వం సహాయంతో ప్రజలకు అందుబాటులో వుండే కార్యక్రమాలకు, వినియోగదారులకు సేవ నందించే కార్యక్రమాలకు 'ఇ-సేవ' కేంద్రాలను స్థాపించడం జరుగుతోంది. 'ఇ-సేవ' కేంద్రాల విషయంలో బ్రిటన్ గవర్నమెంట్ చేస్తున్న కృషిని దృష్టిలో పెట్టుకుని, తెలుగుదేశం ప్రభుత్వం ఆంధ్ర ప్రదేశ్‌లో 'ఇ-సేవ' కేంద్రాల యొక్క ఉనికిని, ప్రాశస్త్యాన్ని గుర్తించి ప్రజలకు, వినియోగదారులకూ 'ఇ-సేవ' కేంద్రాలు అందుబాటులో వుండేలా చేస్తోంది.

ఉ.10.50

వ్యాపారస్థులకే కాకుండా ప్రభుత్వానికి కూడా వినియోగదారుడనే వాడు దేవుడు. వినియోగదారునికి ఏ విధమయిన సేవలు అందించాలని విశేషంగా ఆదరించవలసిన రోజులివి. వినియోగదారునికి రక్షణ కల్పించడానికి కావలసిన చట్టాలు, కోర్టులు

ఈ కాలంలో ఉన్న విషయం మనం మరచిపోరాదు. కాబట్టి ప్రభుత్వంలో వినియోగదారులకు సరయిన సేవలను సకాలంలో శీఘ్రకాలంలో అందించడం అత్యవసరమయిన విషయం. బ్రిటన్ యొక్క రాయబార కార్యాలయంలో డైరెక్టర్ అన్వర్ చౌదరి ఇటీవల ఆంధ్రప్రదేశ్‌కి వచ్చి మన దగ్గర ఇ-సేవ కార్యాలయాన్ని చూసి అక్కడి విషయాలు చెప్పడం జరిగింది. కొనుగోలు, అమ్మకాల విషయంలో బ్రిటన్‌లో 50 శాతం ఆన్‌లైన్‌లో జరుగుతున్నాయి. షాప్‌కి వెళ్లి కొనుక్కోవడం తరహా ఈ రోజు పోయింది. ఆ సాంప్రదాయం పూర్తిగా పోయిన రోజులు వచ్చాయి. రెండవది బ్యాంకింగ్ వారు చేసే సేవలు. మూడవది ప్రభుత్వం చేసే సేవలు. ఈ విధంగా ప్రియారిటి చూస్తే, ప్రభుత్వ సేవల కన్నా, బ్యాంకింగ్ సేవలకన్నా ఇ-సేవ కేంద్రాలు చేసే సేవ బ్రిటన్‌లో 50 శాతం ఉన్న విషయాన్ని వారు చెప్పడం జరిగింది.

ఈనాడు ఈ సేవలలో పబ్లిక్ లైబ్రరీస్ కూడా ఆన్‌లైన్‌లో తీసుకురావడం జరుగుతుంది. పబ్లిక్ లైబ్రరీస్‌లో ఉన్న బుక్స్ పూర్తిగా ఆన్‌లైన్‌లో తీసుకువచ్చి వాటిని ఈనాడు మనం చదువుకునే పరిస్థితి వచ్చింది. భారతదేశంలో యు.జి.సి.వారు దీనిని ప్రవేశపెట్టడం జరుగుతుంది. బ్రిటన్‌లో ఉన్న బిఎఫ్ఐడి ప్రాజెక్ట్ కార్యదర్శి సుమా చక్రవర్తి ఇటీవల హైదరాబాదు వచ్చి వినియోగదారులకు సేవలు అందించడంలో బ్రిటన్ ఏ విధంగా ప్రాధాన్యతను ఇచ్చిందో, అదే విధంగా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి కూడా అటువంటి సేవలు అందించడంలో ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతోందని చెప్పారు. కంప్యూటర్ సొసైటీ ఆఫ్ ఇండియా అవార్డ్‌ను వారు ఆంధ్రప్రదేశ్‌కి ఇవ్వడం జరిగింది. బెస్ట్ ఇ.గవర్నెన్స్ స్టేట్ అవార్డ్‌ను ఆంధప్రదేశ్‌కు ఇచ్చి ప్రాధాన్యతను సంతరించుకునేలా చేసింది. అదేవిధంగా, మహారాష్ట్ర, గుజరాత్ రెండు రాష్ట్రాలకు సంబంధించిన జాయింట్ అవార్డ్‌ను సాంకేతిక రంగంలో వారిద్దరికి ఇవ్వడం జరిగింది. భారతదేశంలో సాంకేతిక రంగంలో ముఖ్యంగా సాఫ్ట్‌వేర్ రంగంలో ప్రాధాన్యతను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి ఇవ్వడం జరిగి ఈనాడు బెస్ట్ ఇ.సేవ గవర్నెన్స్ స్టేట్‌గా రాష్ట్ర ప్రభుత్వాన్ని డిక్లేర్ చేయడం జరిగింది.

ఈ రాష్ట్రంలో ఇ.సేవ కేం ద్రాలు ఆగష్టు 2003 నాటికి షుమారు 229 కేంద్రాలను స్థాపించడానికి అన్ని ఏర్పాట్లు జరిగాయి. 117 మున్సిపాలిటీలలో కూడా వీటిని ప్రారంభించడం జరుగుతుంది. వీటిలో కొన్ని ఇప్పటికే పని చేస్తున్నాయి. మరికొన్ని నిర్మాణంలో ఉన్నాయి. వీటిలో ప్రస్తుతానికి 43 సేవలు అందరికి లభ్యమయి ఉండగా, అదనంగా మరొక 24 సేవలు ప్రజలకు అందించడానికి ఏర్పాట్లు జరుగుతున్నాయి. మొత్తం మీద 67 సేవలు ఇ.సేవ కేంద్రాలద్వారా వినియోగదారులకు అందించడానికి రాష్ట్ర ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేయడం జరిగింది. సామాన్య మానవుడు ఒక బిల్లు కట్టవలసి ఉంటే ఎలక్ట్రికల్ అయితే ఎలక్ట్రికల్ ఆఫీస్‌కి వెళ్లాలి, మున్సిపల్ అయితే మున్సిపల్ ఆఫీస్‌కి, ప్రొఫెషనల్ టాక్స్ ఆఫీస్‌కి, కమర్షియల్ టాక్స్ ఆఫీస్‌కి ఈ విధంగా ఏది కట్టాలో ఆ కార్యాలయం చుట్టూ వెళ్లవలసి వచ్చేది.

ఈనాడు వారు ఇ.సేవ కేంద్రానికి వెళితే సింగిల్ విండో విధానంలో ఏ కస్టమర్ అయినప్పటికీ ఏ డిపార్ట్‌మెంట్‌కి సంబంధించిన పేమెంట్ అయినప్పటికీ అక్కడే చేయడానికి అవకాశం ఉంది. వినియోగదారుడు వివిధ కార్యాలయాలకు వెళ్లకుండా తాను చెల్లించవలసిన బిల్లులు ఒకే కార్యాలయంలో ఇ.సేవ కేంద్రం ద్వారా చెల్లించే సౌకర్యం కలగచేయడం జరిగింది. అన్ని బిల్లులు, అన్ని టాక్స్‌లు, జనన, మరణాల రిజిస్ట్రేషన్ చేయడం, వీటికి సంబంధించిన సర్టిఫికేట్లు తీసుకోవడం, పాస్‌పోర్ట్ అప్లికేషన్స్ రిజిష్టర్ చేసుకోవడం అంతేకాకుండా, సేల్స్‌టాక్స్ రిటర్న్స్ తీసుకొనే విధం, వ్యాపారానికి సంబంధించిన లైసెన్స్ పొందడానికి సౌకర్యం, టెలిఫోన్, టెలిఫోన్ బిల్స్ కట్టే సౌకర్యం ఈ ఇ.సేవ కేంద్రాలలో లభ్యమవుతున్నాయి. కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వం, స్థానిక సంస్థలలో ఎటువంటి వాటిలో అయినా, ఏ విధమయిన చెల్లింపులు చేయవలసి వచ్చినా వీటిలో చెల్లించే అవకాశం ఉంది. రైలు రిజర్వేషన్స్, టి.టి.డి. సేవా కార్యక్రమాలు, సేవా టిక్కెట్లు అన్ని కార్యక్రమాలు ఇ.సేవ కేంద్రాలలో రిజిష్టర్ చేసుకునే అవకాశాలు పూర్తిగా లభ్యమవుతున్నాయి.

ఈ విధంగా ప్రభుత్వం ఇ.సేవ కేంద్రాల ద్వారా విశేష సేవలు, సంక్షేమ రంగంలో, పరిపాలనా రంగంలో, విద్యా, వైద్య అన్ని రంగాలలో సేవలు అందిస్తోంది. అంతేకాకుండా, ప్రభుత్వ రంగంలో కూడా ప్రభుత్వంలో అన్ని శాఖల్లో పనితీరు ఈసాఫ్ట్‌వేర్ మీద ఆధారపడి పని చేసే విధానం దీని ద్వారా జరుగుతోంది. దానిని స్మార్ట్ గవర్నెన్స్‌అనే పేరుతో ఈనాడు రాష్ట్ర ప్రభుత్వం సెక్రటేరియట్ నుండి అన్ని విభాగాలకు సరయిన కమ్యూనికేషన్ గ్యాప్ లేకుండా సౌకర్యాలు కల్పించే అవకాశం ఇవ్వడం జరిగింది. ఫైల్స్ అవీ, ఇవి మిస్ అవుతున్నాయి. అది లేకుండా ఫైల్స్ అవసరం లేకుండా పేపర్‌లెస్ సెక్రటేరియట్, ఒక్క పేపరు కూడా ఫైలులో పెట్టే అవసరం లేకుండా ఒక సెక్రటేరియట్‌ని రూపొందించే అవకాశం దీని ద్వారా రావడం జరుగుతోంది. ఇంతకుముందు ఫైల్స్ విషయంలో సమయం అయ్యేది. ఇప్పుడయితే కార్యాలయంలోనే కూర్చొని ఏ ఫైల్ కావాలంటే అది ఓపెన్ చేసుకొని దానిమీద ఉత్తర్వులు ఏ రోజుకు, ఆ రోజే జారీ చేసి గంటలలో సర్క్యులేట్ చేసే సౌకర్యాన్ని ఈ స్మార్ట్ గవర్నెన్స్‌లొ షుమారు 7 శాఖలలో ఇక్కడ సెక్రటేరియట్‌లో పెట్టడం జరిగింది. ప్రధానంగా ఫైనాన్స్, రెవెన్యూ శాఖలలో ఈ సౌకర్యం ఉంది.

వీటికి సంబంధించిన చట్టాలు కానివ్వండి, ఉత్తర్వులు, రూల్స్, పాలసీలు అదే విధంగా కోర్ట్ నుండి వచ్చే రెఫరెన్స్‌లు కేంద్ర ప్రభుత్వానికి లేదా కేంద్ర ప్రభుత్వం నుండి వచ్చే రెఫరెన్స్‌లు వీటన్నింటిని ఈ ఆన్‌లైన్‌లో పొందుపరచడం జరుగుతుంది. ఈవిధంగా షుమారుగా 36,000 ఫైల్స్‌ని ఈనాడు లోడ్ చేయడం జరిగింది. దీని ద్వారా చురుకుగా పని జరుగుతోంది. మిగిలిన అన్ని శాఖలకు త్వరలోదీనిని విస్తరించే అవకాశం ఉంది. ఇంతకుముందు మీ ధరఖాస్తు అందింది, దాని మీద చర్య తీసుకుంటున్నాము అన్న తరువాత దాని మీద చర్య తీసుకునే పరిస్థితులు చాలా కాలం వరకూ కొనసాగేవి. ఇక్కడ ఏ రోజుకారోజు ఈ ఫైల్స్ అన్నీ స్వీప్ చేసే అవకాశం దీని ద్వారా కల్పించడం జరుగుతోంది. అదే విధంగా, కార్డ్ ( కంప్యూటర్ ఎయిడెడ్ అడ్మినిస్ట్రేషన్ అండ్ రిజిస్ట్రేషన్ డిపార్ట్‌మెంట్) అన్నీ ఇందులో ఉన్నాయి. గతంలో రిజిష్ట్రార్ ఆఫీస్‌కి ప్రజలు వెళ్లి బారులుగా నిలబడేవారు.

ఉ.11.00

ఒకవేళ రిజిస్ట్రేషన్ చేసుకొంటే, ఒక వారం రోజుల తరువాత వచ్చి ఆ రిజిస్టర్డ్ డాక్యుమెంట్స్ తీసుకు వెళ్లే పరిస్థితి ఉండేది. ఎన్‌కంబరెన్స్ సర్టిఫికెట్ తీసుకోవాలంటే నాలుగు రోజుల తరువాత తీసుకోవాల్సి వచ్చేది. అటువంటి పరిస్థితుల నుండి నేడు తప్పించడం జరిగింది. 239 సబ్ రిజిస్ట్రేషన్ ఆఫీసులు పూర్తి స్థాయిలో, వంద శాతం ఈ 'క్యాడ్' ని ఇంట్రొడ్యూస్ చేయడం జరిగింది. కస్టమర్స్ వెళ్లి ఒక గంట సేపట్లో రిజిస్ట్రేషన్ కార్యక్రమాన్ని పూర్తి చేసుకోవచ్చు. 20 సంవత్సరాల క్రితం టైటిల్ డీడ్స్ కావాలంటే కేవలం 15 నిమిషాల్లో వెరిఫికేషన్ చేసుకొనే పరిస్థితి వచ్చింది. రిజిస్ట్రేషన్ చేసుకొన్న డాక్యుమెంట్ ని 30 నిమిషాల్లో రిజిస్ట్రషన్ ఆఫీస్ వారు ఇవ్వడం జరుగుతోంది. ఇవే కాక, అదనంగా కొన్ని సౌకర్యాలను కూడా కల్పిస్తున్నారు. గతంలో జ్యూరిసిడిక్షన్ ఉండేది. ఏ ప్రాంతంలో ల్యాండ్ ఉందో, సంబంధిత జూరిసిడిక్షన్‌లోనే రిజిస్ట్రేషన్ లావాదేవిలు జరిగేవి. నేడు హైదరాబాద్‌లో ఉండి విశాఖపట్టణం తాలుకా ప్రాపర్టీని రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చు. మన డాక్యుమెంట్స్‌ని ఇంటర్నెట్‌లో చూసుకొనే అవకాశం కూడా ఉంది. అలాగా అని It is not open to all. మన డాక్యుమెంట్ ఇతరులు చూసే అవకాశం లేదు. సీక్రెసీ మెయింటేన్ అయ్యే అవకాశం ఉంది. ఈ software on line లో ఉన్న అవకాశం, కొన్ని డాక్యుమెంట్స్ open to all ఉన్నాయి. జి.ఓ.లు యాక్ట్‌లు, రూల్స్ అందరికి ఆక్సెస్‌లో ఉంటాయి. అందరూ చూడడానికి అవకాశం ఉంటుంది. కానీ, రిజిస్ట్రేషన్ డిపార్ట్‌మెంట్‌లో కొన్ని సీక్రెసి డాక్యుమెంట్స్‌ని చేసే పరిస్థితి ఉంది. తాను తప్ప వేరే వారు చూసే అవకాశం లేదు. ప్రాపర్టీ

వ్యాల్యుయేషన్ ఏ ప్రాంతంలో ఉన్నా తెలుసుకొనే పరిస్థితి ఉంది. 'కార్డ్' విధానం రిజిస్ట్రేషన్ శాఖలో పూర్తిగా సఫలమైందని తెలియజేస్తున్నాను. ప్రజలు ఈ సౌలభ్యాన్ని ఎంజాయ్ చేస్తున్నారు.

Computerization of Police Services. పోలీసు శాఖలో అన్ని రకాలైన విషయాలను పొందుపరచడం జరుగుతోంది. శాసనసభ్యులం చైనా, మలేషియా, సింగపూర్, కొరియా వంటి ప్రాంతాలు వెళ్లినప్పుడు, మేము అక్కడ ఇదే విధానం చూడడం జరిగింది. ప్రతి వ్యక్తి యొక్క ఐడెంటిఫికేషన్, హిస్టరీ పోలీసు శాఖలో ఉండడం జరుగుతుంది. పోలీసు శాఖ వారు వారి వారి గురించి ఎప్పటికప్పుడు వివరాలు తెలుసుకోవచ్చు. ఇంటర్నెట్‌లో చూస్తే సిటిజన్స్ తాలూకా మొత్తం హిస్టరీ తెలుసుకోవచ్చు. పుట్టిన దగ్గర నుండి వ్యక్తులు చేసిన నేరాలు, వాకి బంధువులు చేసిన నేరాలు చూసుకోగలుగుతారు. ఈ సిస్టంని పోలీసు శాఖలో ఇంట్రొడ్యూస్ చేసే పరిస్థితి కల్పించడం జరిగింది. ఫస్ట్ ఫేజ్‌లొ హైదరాబాద్, విజయవాడ, విశాఖపట్టణం శ్రీకాకుళం సిటిల్లో పెట్టడం జరిగింది. రంగారెడ్డి జిల్లాలో పైలెట్ ప్రాజెక్టు క్రింద ఇంట్రొడ్యూస్ చేసే విధానం అమలుపరడం జరుగుతోంది. తరువాత కాలంలో మొత్తం రాష్ట్రానికి విస్తరించడం జరుగుతుంది.

Fully automated services of transport ( FAST ). ఈ ట్రాన్స్‌పోర్టు శాఖ ఒక విచిత్రమైన శాఖ. ఇందులో ఏమి జరుగుతుందో తెలియని పరిస్థితి గతంలో ఉండేది. రిజిస్ట్రేషన్ డిపార్ట్‌మెంట్ లాగా ఫాస్ట్ గా ఈ శాఖలో కూడా నేడు పనులు జరుగుతున్నాయి. నేడు లెర్నింగ్ లైసెన్సుని అదే రోజు ఇస్తున్నారు. పర్మనెంట్ లైసెన్స్ ఉదయం తీసుకువెళితే సాయంత్రానికి ఇచేస్తారు. రెన్యువల్ రెండు గంటల కాలంలో చేసే పరిస్థితి ఉంది. డూప్లికేట్ సర్టిఫికెట్ కావాలంటే, రెండు గంటల్లో ఇచ్చే పరిస్థితి ఉంది. వాహనాల రిజిస్ట్రేషన్ సేమ్ డే చేసే పరిస్థితి ఉంది. ఓనర్ షిప్ ట్రాన్స్‌ఫర్ కూడా అదే రోజు చేయడం జరుగుతోంది. పర్మిట్లు అదే రోజు ఇవ్వడం దరుగుతోంది. ఛేంజ్ ఆఫ్ అడ్రస్ చేయాలంటే కూడా అదే రోజు చేసి ఇవ్వడం జరుగుతోంది. ట్యాక్స్ టోకెన్‌లు ఇవ్వాలంటే కేవలం రెండు గంటల్లో చెల్లించే పరిస్థితి నేడు ఉంది. ఈ 'ఫాస్ట్' కార్యక్రమం ద్వారా ట్రాన్స్‌పోర్టు శాఖలో ఫిబ్రవరి నాటికి 26 లక్షల మంది వినియోగించుకోవడం జరిగింది.

Human Resources Management System (HRMS) ద్వారా అన్ని రకాలైన సాంఘీక కార్యక్రమాలు , పోలీసు శాఖ, పురపాలక సంఘ కార్యక్రమాలు పొందుపరిచే విధంగా అక్టోరు 2003 నాటికి 500సెంటర్లును ప్రారంభించడానికి తగిన చర్యలు తీసుకోవడం జరుగుతోంది. ఈ విభాగంలో వినియోగదారులకు కావాల్సిన అన్ని సదుపాయాలు పొందుపరిచే చర్యలను తీసుకోవడం జరిగింది. ఐ.ఎఫ్.ఐ.ఎస్. Integrated financial information system (I.F.I.S.) ఇప్పటికే పూర్తి స్థాయిలో ఇంట్రొడ్యూస్ చేయడం జరిగింది. ఆర్థిక శాఖలో 400 సైట్లను పెట్టడం జరిగింది. ఆడిట్, ట్రెజరీ, స్మాల్ సేవింగ్స్ ఫైనాన్స్ శాఖకు సంబంధించిన బ్యాంకింగ్ వ్యవస్థ గానీ ఇవన్నీ ఐ.ఎఫ్.ఐ.ఎస్. లో ఇంట్రొడ్యూస్ చేయడం జరిగింది. దీనిని ఫిబ్రవరిలోనే పైలెట్ ప్రాజెక్టు క్రింద పూర్తి చేశారు. ఆర్థిక శాఖ మంత్రి, ముఖ్యమంత్రి ఇతర మంత్రులు ఒకే చోట కూర్చొని ఎక్కడెక్కడ ఏ ఏ స్థాయిల్లో ఏ ఏ సబ్ ట్రెజరీల్లో ఎంతెంత సొమ్ము ఉంది, ఎంత ఎక్స్‌పెండీచర్ జరిగింది, ఎంత బ్యాలెన్స్ ఉంది మొదలైన సమాచారాన్ని వెను వెంటనే ఇంటర్నెట్ ద్వారా తెప్పించుకొనే సౌకర్యం ఈ ఐ.ఎఫ్.ఐ.ఎస్. లో ఉంది. గతంలో ఆడిట్ విభాగాల్లో, ట్రెజరీల్లో పది సంవత్సరాలైనా అడిట్‌ని నిర్వహించకపోవడం వల్ల, రిపోర్టు సబ్మిట్ చేసే పరిస్థితి ఉండేది. నేడు at a glance రాష్ట్రంలో ఎక్కడ ఎటువంటి ఆర్థిక పరిస్థితి ఉందో చాలా స్పష్టముగా తెలుసుకొనే పరిస్థితి ఈ ఐ.ఎఫ్.ఐ.ఎస్.వల్ల వచ్చింది. ఇది ప్రభుత్వ అత్యధిక ఎఛీవ్‌మెంట్ అని తెలియజేస్తున్నాను. దీనిని పూర్తి స్థాయిలో ఇంట్రొడ్యూస్ చేయడం వల్ల ఆర్థిక వ్యవస్థ చిన్నాభిన్నమయ్యే పరిస్థితి లేకుండా మంచి క్లారిటీ ప్రభుత్వానికి రావడం జరిగింది.

కె.యు. బ్యాండ్ సెట్‌కమ్ ప్రాజక్టు ఐ.ఎస్.ఆర్.ఓ. ద్వారా అనేక రకాలైన సేవలు అందించడం జరుగుతోంది. ఇందులో ప్రధానమైనది డిస్టాన్స్ ఎడ్యుకేషన్. ప్రతి వారూ కాలేజీకి, యూనివర్శిటీకి వెళ్లి చదువుకొనే అవకాశం లేదు. కొందరికి మాత్రమే

సీట్లు వస్తాయి. తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఎన్నో కాలేజీలను, విశ్వవిద్యాలయాలను ప్రారంభించింది. అయినప్పటికి, డిస్టాన్స్ ఎడ్యుకేషన్ పై ఆధారపడిన వారు చాలా మంది ఉన్నారు. ఉద్యోగం చేసుకొంటూ చదువుకొనే అవకాశం కల్పించడం జరుగుతోంది. స్కూల్ ఎడ్యుకేషన్, కాలేజీ ఎడ్యుకేషన్, యూనివర్శిటీ ఎడ్యుకేషన్, ఓపెన్ యూనివర్శిటీ ఎడ్యుకేషన్ ఇవన్నీ డిస్టాన్స్ ఎడ్యుకేషన్ ద్వారా కల్పించే అవకాశం ఉంది.

హెల్త్ డిపార్ట్‌మెంట్ లో టెలీ మెడిసిన్ ద్వారా అన్ని రకాలై న డాక్టర్ల సేవలు వినియోగించుకోవచ్చు. ఒక ఫ్యాకల్టీలో స్పెషలైజేషన్ చేసిన డాక్టరు ఉంటే తన సేవలను ఏ ఆసుపత్రిలో నైనా అవసరమైన సమయంలో వినియోగించుకోవచ్చు. ఈ అవకాశాన్ని phase by phase విస్తరించడం జరుగుతోంది. ఈ రోజు రాష్ట్రంలో సాంఘీక సంక్షేమ కార్యక్రమాల్లో అభివృద్ధి కార్యక్రమాల్లో ప్రాధాన్యమైన పాత్ర వహిస్తున్న సెల్ఫ్ హెల్ప్ గ్రూప్స్ అన్నింటికి అవేర్‌నెస్ ప్రోగ్రామ్ కూడా దీని ద్వారా తీసుకోవడం జరుగుతోంది.

ఉ. 11.10

అదే విధంగా మన టీవి తాలూకు కార్యక్రమాలను కూడా ఇంకా సంతృప్తి కరంగా నిర్వహించవలసిన అవసరం ఉంది. దానిని పూర్తి స్థాయిలో , పూర్తి సామర్థ్యంతో నిర్వహించడం జరగడం లేదు. దానిని పూర్తి సంపూర్ణ స్థాయిలో అభివృద్ధి చేయవలసిన అవసరం ఉంది. అదే విధంగా మల్టీపర్పస్ హౌస్ హోల్డ్ సర్వీసెస్ ద్వారా కూడా ఈ రోజు ఐడెంటిటీ కార్డులను ఇవ్వడం జరుగుతోంది. దీనిని ఇవ్వడంలో పూర్తి స్థాయిలో ప్రతి మనిషి తాలూకు సోషియో ఎకనమిక్ ఇన్ఫర్మేషన్‌ను కూడా అందులో పొందుపరచడం జరుగుతోంది. దీనిని upto date చేసి వాటిని ప్రతి ఒక్కరికి ఇవ్వాలని ఉద్దేశించడం జరిగింది. విదేశాలలో అంటే అగ్రరాజ్యాలలో ఏ విధంగా ఈ ఐడెంటిటీ కార్డులను ఇస్తున్నారో ఆ విధంగా ఇక్కడా ఇచ్చేలా చర్య తీసుకోవాలని ఈ సాఫ్ట్‌వేర్ ద్వారా ఏర్పాటు చేయడం , ఇవ్వడం జరుగుతోంది. కార్పొరేషన్స్ విషయానికి వచ్చినట్లైతే విశాఖపట్నం, గుంటూరు కార్పొరేషన్స్ సివిక్ అర్బన్ ఇన్ఫర్మేషన్ మేనేజ్‌మెంట్ సిస్టం ద్వారా ఒక సౌకర్యాల విభాగం ఉంది. దాని ద్వారా ఈ రోజు అన్ని సౌకర్యాలను ఈసేవా కేంద్రాల ద్వారా కల్పించడమన్నది జరుగుతోంది. అదే విధంగా విజయవాడ మునిసిపల్ కార్పొరేషనులో ఈ సౌకర్యాన్ని అందించడం జరుగుతోంది. ఈ విధంగా అన్ని కార్యక్రమాలను వినియోగదారులకు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవడం జరిగింది. ఎస్‌విఎంఎస్ ద్వారా సోషల్ బెనిఫిట్స్, వెల్ఫేర్ యాక్టివిటీస్ అన్నీ కూడా సాఫ్ట్‌వేర్‌లో పొందుపరచడానికి చర్యలు తీసుకుంటున్నాము. వాయిస్ ద్వారా విజయవాడకు సంబంధించిన మునిసిపల్ కార్పొరేషనులో ఈ వినియోగదారులకు కావలసిన సదుపాయాలు ఇవ్వడం జరిగింది. మండల స్థాయిలో ఆన్‌లైను ద్వారా ఒఎల్‌టిపి అన్ని రకాల ప్రభుత్వ సమాచారం కూడా పొందుపరచే కార్యక్రమం ప్రయోగాత్మకంగా రెండు మండలాలలో చేపట్టడం జరిగింది. భువనగిరి, షాద్ నగర్ మండలాలు నల్గొండ, మహబూబ్ నగర్ జిల్లాలకు సంబంధించినవి. ఈ రెండు మండలాలలో పైలెట్ ప్రాజెక్టు మోడల్ ప్రాజెక్టు కింద తీసుకోవడం జరిగింది. వీటిని అన్ని మండలాలలోనూ విస్తరింపజేసే విధంగా చర్యలు తీసుకోవలసిందిగా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. అదే విధంగా రూరల్ ఏరియాలలో కూడా ఈ సేవా కేంద్రాల తాలూకు సౌలభ్యాన్ని అందజేయడానికి ఫస్ట్ ఫేజ్‌లో అన్ని మండల కేంద్రాలలో ఈ సేవా కేంద్రాలను మునిసిపాలిటీలలో పెట్టినట్లు ప్రజలకు అందుబాటులో ఉండేలా తగిన చర్యలు తీసుకోవలసిందిగా ప్రభుత్వాన్ని తమ ద్వారా కోరుతున్నాను. ప్రభుత్వం నడిపే అన్ని కార్యక్రమాలూ కూడా ఈ విధానంలో సాఫ్ట్‌వేర్ ద్వారా ప్రజలకు శీఘ్రంగా అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవడం ప్రభుత్వ లక్ష్యం. దీనిని అధిగమించడం కోసం సాఫ్ట్‌వేర్ విభాగాన్ని అభివృద్ధి చేయాలని, ప్రపంచంలోనే భారతదేశం అగ్రగామిగా ఉండగా, భారత దేశంలో మన రాష్ట్రం చంద్రబాబు నాయుడు గారి సారథ్యంలో అగ్రగామిగా ఉండేలా చర్యలు తీసుకోవడంలో ఉన్న ఈ ప్రభుత్వ విధానాలను అభినందిస్తూ, నాకీ అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలుపుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ బి. గోపాలకృష్ణా రెడ్డి :- అధ్యక్షా, పెద్దలు ఎన్నికలలో చెప్పారు. కంప్యూటర్లు కూడు పెడతాయా అని చెప్పి ఎలక్షన్స్ మ్యానిఫెస్టోలో గట్టిగా అరచి చెప్పారు రాజశేఖర్ రెడ్డి గారు. కంప్యూటర్స్ కూడా పెడతాయని , టిడిపి ఎన్నికల మ్యానిఫెస్టోలో కూడా మేము చెప్పాము. ఈ రోజు అవినీతిని అంతం చేయాలంటే, ప్రజలకు మెరుగైన సేవలందించాలంటే ....

డా. వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి :- అధ్యక్షా, మేము ఎలక్షన్స్‌లో చాలా గట్టిగా చెప్పింది ఏమిటంటే, గవర్నమెంటు రైతులకు కరెంటు కనెక్షన్స్ ఇవ్వమంటే ఇచ్చే గతి లేదు. కానీ ప్రతి గ్రామంలోనూ కంప్యూటర్ పెడతారట , కంప్యూటర్‌ను ఇంటర్నెట్‌తో కనెక్ట్ చేస్తారట , ఇదెక్కడి న్యాయం? రైతులకు కరెంటు ఇస్తే ఎంతమందికి తినడానికి తిండి దొరుకుతుందని అని అన్నాం . తప్ప మరొకటి కాదు . మేము టెక్నాలజీకి ఏ ఒక్కరోజు వ్యతిరేకం కాదు. Late Sri Rajiv Gandhi brought in new technology into the country. కానీ టెక్నాలజీని దేనికి వాడుకోవాలి? . సర్వీసెస్‌కు వాడుకోవాలా? మీరు సర్వీసెస్‌ను చూసుకుని ఇది ఏదో ఆకాశంలో ఉన్నాము అనుకొని బేసిక్‌గా వున్న అగ్రికల్చర్, ఇండస్ట్రీస్ , ప్రైమరీ సెక్టార్స్‌ను పూర్తిగా నెగ్లెక్ట్ చేసి ఇవ్వాళ ఆకలి చావులకు , ఆత్మహత్యలకు కారణం అవుతున్నారు. ఇది తప్పు అంటున్నాము తప్ప we are not against technology.

శ్రీ బి. గోపాలకృష్ణా రెడ్డి :- నేను పేపర్లో చూశాను. ' కంప్యూటర్స్ కూడు పెడతాయా ' అని పెద్ద హెడ్డింగ్‌లో ఉంది. అయితే ఈ రోజు నిజంగా హైదరాబాద్ నగరంలో, మనం ప్రపంచంలో ఎక్కడా లేని విధంగా ముందు ట్విన్స్ అని పెట్టాము. తర్వాత ఈ సేవ అని చెప్పి మార్చిన తరవ్వాత నేను కూడా విచారించాను. ఈ రోజు ఒక మనిషి వెళ్లి కరెంటు, ఫోను, వాటర్ బిల్స్ గానీ, మునిసిపల్ టాక్స్‌లు గానీ కట్టాలంటే పెద్ద పెద్ద క్యూలు ఉంటున్నాయి. మనం వెళ్లి మన డబ్బును కట్టడానికి ప్రయత్నిస్తూ వుంటే ఆఫీసుల చుట్టూ తిరగడమే కాకుండా , అక్కడ ఈ క్యూల మూలంగా సమయం గడచి పోవడమే కాకుండా క్యూలో ముందుకు చేరుకోగానే, 500 రూపాయల నోటు చెల్లదనీ, ఇది ఒరిజినల్ ప్లానా? అది ఏది? అప్రూవల్ వుందా? అది ఎక్కడ? గతంలో కట్టిన బిల్లు ఏదని , డిమాండు నోటీసు ఏదని యక్ష ప్రశ్నల వర్షం కురిపిస్తారు. మనం కట్టే డబ్బుకు నీవు ఏమిస్తావు? ఎంతిస్తావు అంటూ అడిగి, ఇవ్వక పోతే కొర్రీలు వేసి పంపిస్తారు. ఇన్ని ఇబ్బందులు వున్నాయి. అందువల్ల ఈ రోజు ప్రభుత్వం strongly believes that the interface of the people with the Government has to be reduced so as to avoid harassment, corruption, delay etc. అందుకే దీనిని ప్రవేశ పెడితే దానిలో కూడా చాలా ఇబ్బందులు వచ్చాయి. కారణం ఇక్కడ బిల్స్ పే చేసిన వారి వద్దకు అవినీతికి అలవాటు పడిన వారు వచ్చి చూసి ఈ సేవలో కట్టిన బిల్‌తో మాకు సంబంధం లేదంటూ కరెంటు డిస్కనెక్ట్ చేసే పరిస్థితికి వచ్చారు. అంత నాన్ కోపరేటివ్‌గా వాళ్లు వెళ్లారు. దానితో ఈ విషయంలో ముఖ్యమంత్రి గారు ప్రత్యేక శ్రద్ధ తీసుకుని దానిని ఇంటర్ డిపార్ట్‌మెంట్ ఈ సేవ సెంటర్స్‌ను గవర్నమెంట్ టు గవర్నమెంట్ , గవర్నమెంట్ టు సిటిజన్ ఈ విధంగా దాదాపు 30 సేవలను ఒకే సెంటర్ కిందకు పోయి కట్టే సిస్టం అడాప్ట్ చేశారు. ఈ రోజు ప్రజలు దీనిని చూసి ఇది కలా నిజమా అన్న భావనలో వున్నారు. ఈ రోజు ఈ సేవల ద్వారా ఈ బిల్స్ పేమెంట్స్ విధానమే కాకుండా తొందరలో యుటిలిటీస్‌తో బాటు , కొత్తగా బస్ టికెట్స్, రైల్వే టికెట్స్ తొందరలో రాబోతున్నాయి. అలాగే సినిమాలకు టికెట్స్ అవీ కుడా ఇవ్వడం జరుగుతుంది. అదే విధంగా తిరుపతికి పోయి దర్శనం చేసుకోవడంలో రోజుల తరబడి మనం క్యూలలో నిలబడవలసి రావడం జరుగుతోంది. పిల్లాపాపలతో బాటు, ముసలి వారు కూడా క్యూలలో నిలబడటమే కాకుండా మనం ఏదో తప్పు చేసిన వారిలా జైళ్లలో పెట్టినట్లు , సెల్స్‌లో పెట్టినట్లుగా ఉంటోంది. అందువల్ల దీనిని గమనించిన టిడిపి ప్రభుత్వం ముఖ్యమంత్రి గారు సుదర్శన్ అనిచెప్పి ఈ జీ దర్శనం, ఎలక్ట్రానిక్ దర్శనం forming of ques outside the que complex. ఆ విధంగా మీరు ఎన్ని గంటలకు దర్శనం చేసుకుంటారో టైము పెట్టుకుని దాని ప్రకారం దర్శనం చేసుకునే అవకాశం కల్పించారు. సంవత్సరంలో రెండు కోట్ల మంది తిరుమలలో భక్తులు దర్శనం చేసుకుంటున్నారు. ఈనాడు

కంప్యూటర్స్ మూలంగా క్యూల బాధ తగ్గిపోయింది. ఇది మీ అందరికీ తెలుసు . దీని వలన మనం సమయాన్ని సేవ్ చేసుకోగలుగుతున్నాము, మనం అనుకున్నపుడు, అనుకున్న సమయంలో దర్శనం చేసుకునే విధంగా రెండు మూడు నెలలలో ఈ సేవలకు ఈ సుదర్శన కార్యక్రమాన్ని కనెక్టు చేయాలనుకుంటున్నారు. దాని ద్వారా రాకపోకలు, ఫార్వర్డ్, బ్యాక్‌వర్డ్, ఇంటిగ్రేటెడ్ రైల్ టికెట్స్, బస్ టికెట్స్, టూరిస్ట్ సర్వీసెస్ అన్నీ ఇందులో ఇంటిగ్రేట్ చేసే ఒక వినూత్న కార్యక్రమాన్ని చేయాలని, దాని ద్వారా తిరుమల దేవాలయానికి వెళ్లేందుకు ఎటువంటి ఇబ్బందీ లేకుండా , ఎక్కడనుంచి అయినా స్వామి వారి దర్శనానికి ఏర్పాట్లు చేసుకునేలా ఇంటర్నెట్ ద్వారా ఏర్పాటు చేయడం జరుగుతోంది. ప్రపంచంలో ఎక్కడా లేని విధంగా ఈ సేవలు చేసే కార్యక్రమాలున్నాయి. వాటిని చూసి ప్రపంచంలో ఎక్కడా లేని విధంగా సేవలు ఈ ఈ సేవలో వున్నాయని ప్రతి ఒక్కరూ దీనిని పొగడుతున్నారు. వండ్రఫుల్‌గా ఉంది అంటున్నారు.

ఉ.11.20

అధ్యక్షా, ఈ సేవ అగస్టు 25, 2001 మొదలు పెట్టాము ఫిబ్రవరి 28, 2003 వరకు 63.35 లక్షల మంది ట్రాన్‌జాక్షన్స్ ద్వారా 1906 రూపాయలు కలక్షన్ చేశాము. దీని వల్ల ప్రజలకు టైము వేస్టు కాకుండా సర్వీస్ బ్రహ్మాండంగా జరుగుతుంది. ఏప్రియల్ ఫస్టు నుంచి 50 సెంటర్సు ఒపెన్ చేస్తున్నాము, 117 మున్సిపాలిటీస్‌లో 200 పైచిలుకు ఈ సేవా సెంటర్సు ఒపెన్ చేస్తున్నాము. హైద్రాబాదులో ఫెసిలిటీస్ ఎట్లా ఇస్తున్నారో ఆ విధంగా 37 యుటిలిటిస్ ఉన్నాయి. కరెంటు చార్జీస్, మున్సిపల్ వాటర్ టాక్సీ, రైల్వే టికెట్సు ఇవి అన్నీ కూడా ఉన్నాయి. All these fecilities will also be extended to other municipalities in the State. హైద్రాబాదులో వుండి కడపకు సంబంధించిన మున్సిపల్ టాక్సీ కట్టాలన్నా, కడపలో ఉండే ప్రాపర్టీస్ హైద్రాబాదులో రిజిష్టర్ చేయాలన్నా కూడా సంబంధించిన ట్రాన్‌జాక్షన్సు చేసుకోవాలనుకున్నప్పుడు ఆఫీసులకు పోకుండానే ఈకార్యక్రమాలు చేసుకొనే అవకాశం ఉంటుంది. ఈ సేవకు సర్వీస్ చార్జీ పే చేయాలా అనే అభిప్రాయం మైసూరారెడ్డిగారు వ్యక్తం చేశారు. ఈరోజువరకు మనం సిటిజన్సు దగ్గర సర్వీస్ చార్జీస్ తీసుకొనడం లేదు. ఉదాహరణకు విద్యుత్ బిల్లు వుంటే వాళ్లు సొంత మనుష్యులను పెట్టి వసూలు చేస్తే జీతాలు ఖర్చు వుంటుంది. కాబట్టి బిల్లుకి 2 రూపాయలుచొప్పున ఈ సేవ వాళ్లకి ఇస్తారు.ప్రభుత్వంలో కంప్యూటర్సు వాడకపోయినట్లయితే ఈ రోజు పరిస్థితి మీకు తెలుసు. ఎంత ఖర్చు పెడుతున్నాము ట్రెజరీలో ఎంత ఎమౌంటు డ్రా చేస్తున్నాము అవగాహన లేకుండా పోయే పరిస్థితి వస్తుంది. ఎక్కువ ట్రాన్‌జాక్షన్సు డిఫరెంటు డిపార్టుమెంట్సు ఉండేటప్పటికి ఎప్పుడో పబ్లిక్ అకౌంట్సు కమిటికి లేదా ఎ.జి.కి వచ్చేటప్పటికి అన్నీ అయిపోతావుంటాయి. స్కాలర్‌షిప్సు స్కాండిల్ ఇవి అన్నీ కూడా కంప్యూటర్సువల్లనే ఎప్పటికప్పుడు వెలుగులోకి వచ్చే పరిస్థితి వుంది. లేకపోతే హెడ్ ఆఫ్ అకౌంట్సు నుంచి ఎవరు ఎక్కడెక్కడ డ్రా చేస్తున్నారో తెలియని పరిస్థితి వుంది. ఒక సిష్టమటైజ్ చేసి గవర్నమెంటులో జవాబుదారి తనం తీసుకొచ్చి పారదర్శకత తీసుకొనివస్తే , తప్పులను పట్టుకొన్నప్పుడు అపోజిషన్ దానిని అభినందించవలసింది పోయి ఈ గవర్నమెంటులో ఎక్కువ తప్పులు జరిగిపోతున్నాయి, తప్పులు పట్టుకోకపోతే ఏమి అడగరు. తప్పులు దొరికినప్పుడు పట్టుకుంటే ఎందుకు తప్పులు చేస్తున్నారు అనే భావన వస్తుంది. ఇవి అన్నీ కూడాతొలగించడానికి ఈగవర్నెన్సును మనం తీసుకొనిరావలసిన అవసరం వుంది. ఇప్పటికే కార్డు, ట్రాన్సుపోర్టు డిపార్టుమెంటులో ఫాస్టు, స్మార్ట్ గవర్నెన్స్, ఒఎల్‌టిపి, హ్యూమన్ రిసోర్‌సెస్ మేనేజమెంటు సిష్టమ్, సోషల్ టెక్నికల్ మేనేజమెంటు సిస్టమ్, ఈ ప్రొక్యూర్‌మెంటు , ఎపినెట్, ల్యాండ్ రికార్డ్సు, మేనేజమెంటు అండ్ ఇన్‌ఫర్మేషన్ సిస్టమ్, ఈ రోజు కర్నాటకలో రైతుసేవ పెట్టారు. దాని గురించి మన వాళ్లు సాఫ్టువేర్ డెవలప్ చేశారు. రైతులకు సంబంధించిన ల్యాండ్ రికార్డ్సు కోసం ఎన్నో తిప్పలు పడుతున్నారు. రైతులు ఏ పైర్లు పెట్టుకోవాలి,సాయిల్ కండిషన్సు, ఒక మ్యాపింగ్ అంతా చేసుకొని తెచ్చి ఇంటర్‌నెట్‌లో రైతులకు అసిస్టెన్సు ఇవ్వాలని ఆ విధంగా మెరుగైన సేవలను రైతులకు ఇవ్వాలని , పండించిన ఉత్పత్తులకు ఎక్కడ మార్కెటింగ్ రేట్సు బాగా ఉన్నాయి ఇన్‌ఫర్మేషన్ యాక్సిస్‌బుల్టిగా ఇవ్వగల్గితే రైతులకు దీనివల్ల ఎంతో ఉపయోగపడుతుందని మీ ద్వారా గౌరవ సభ్యులకు తెలియచేస్తున్నాను. సెక్రటేరియట్‌లో ఫైల్ మూమెంటు, జిఒలు , ప్రభుత్వంలో కొన్ని నిర్ణయాలు తీసుకున్నప్పుడు అవి జిఒ ఫార్మ్‌లో ఏ విధంగా వస్తున్నాయో మీ ద్వారా గౌరవ సభ్యులకు తెలియచేస్తున్నాను. జి.ఒ.లు కావాలంటే ఎంతో ఇబ్బంది

పడుతున్నారు ఇవి అన్ని కూడా ఇంటర్‌నెట్‌ల్లో పెడతాము ఎప్పటికప్పుడు ఎవైల్‌బిల్టీతో ఉండేటటువంటి చర్యలు తీసుకొనడంలో స్మార్టు గవర్నెస్ కూడా ఉపయోగపడుతుంది. ఇంకా కూడా మెరుగైన సేవలు అందించే దానికి కోసం సలహాలు ఇవ్వాలని, దానిని పెంపొందింప చేయాలని ఆ విధంగా మనం పోవలసిన
అవసరం వుంది. ఈరోజు భారదేశంలో జరిగేటటువంటి ఐ.టి. ఇన్నియేషన్ ఎక్కడ జరగడంలేదని చెప్పి అభివృద్ధిచెందిన దేశాల నుంచి వచ్చిన పెద్దలు కూడా హైద్రాబాదులో జరిగేటటువంటి ప్రక్రియను చూసి అభినందించిన విషయాలను కూడా సభ దృష్టికి తీసుకొని వస్తున్నాను. ఈ రోజు ప్రపంచం అంతా కూడా ఆంధ్రప్రదేశ్‌లో ఏ విధంగా మార్పులు తీసుకొనివస్తున్నారు అని గమనిస్తొవున్నారు. కేంద్రంలో మన ముఖ్యమంత్రిగారు ఒత్తిడి తీసుకొచ్చి సోబర్ పరిపాలన ఇవ్వాలని, మంచి ప్రభుత్వం ఈ గవర్నెస్ ఇవ్వాలని అ విధంగా పరిపాలనలో పారదర్శకత తీసుకొనివచ్చి ప్రజలకు ఇబ్బంది లేని పరిపాలన ఇచ్చినప్పుడు అది నిజమైన పరిపాలన ఉంటుందనే ఉద్దేశ్యంతో ప్రాజెక్ట్సు అన్నీ కూడా తీసుకురావడం జరిగిందని ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను. డిఎఫ్ఐడి బ్రిటీష్‌కు సంబంధించిన సెంట్రల్ ఫర్ గుడ్ గవర్నెస్ అని ఒక మంచి పరిపాలన ఇచ్చే దానికోసం సిస్టమ్‌తో పని మార్పులు తీసుకొనివచ్చే దానికోసం హైద్రాబాదులో 50 కోట్ల రూపాయల గ్రాంటు ఇచ్చి ఒక మంచి సెంటర్ ఒపెన్ చేసి ఇక్కడ రీసెర్చి చేసి ఆ విధంగా మిగతా రాష్ట్రాలకు వారికి ప్రపంచానికి ఇక్కడ నుంచి సెంటర్ ఫర్ గుడ్ గవర్నెస్ తీసుకొచ్చిన ఘనత ఈ ప్రభుత్వానికే వుందని మీ ద్వారా తెలియచేస్తున్నాను. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుగారు తీసుకొచ్చిన ఇన్నియేషన్‌కు నేను అబినందిస్తున్నాను. బూజుపట్టిన విధానాలు ఉన్నాయి వాటి అన్నిటిలో కూడా పెనుమార్పులు తీసుకొనివచ్చి అప్లికేషన్ ఆఫ్ ఇన్‌ఫర్మేషన్ టెక్నాలజీ కంప్యూటర్ వాడుకొని ఈ రోజు మంచి పరిపాలన అందించాలని దిశలో ఈ ప్రభుత్వం నడుస్తుందని చెప్పి ఈ సభాముఖంగా మీకు తెలియపరుస్తునాను.

శ్రీ టి. జీవన్‌రెడ్డి:అధ్యక్షా, గౌర మంత్రిగారు సమాధానం చెబుతూ ప్రజలకు సౌకర్యాలు పెంచడానికి ప్రభుత్వం ఈ సేవా సెంటర్సు ఏర్పాటు చేయడం కంప్యూటర్సు సర్వీసెస్ వినియోగం లోకి తీసుకురావడం జరిగిందని చెప్పారు చాలా సంతోషం . ప్రస్తుతం ఉన్న సౌకర్యాలకు అదనంగా వినయోగదారులపైన భారంపడకుండా అదనపు సౌకర్యాలు కల్గిస్తే చాలా సంతోషం . మంత్రిగారు సమాధానం చెబుతూ మేము డైరక్టుగా వినియోగదారుల పైన ఏ భారం వేయడంలేదు కాని సంబందిత శాఖ నుంచి సర్వీస్ చార్జీ తీసుకోవడం జరుగుతుందని మనవిచేశారు. ఎలక్ట్రిసిటి డిపార్టుమెంటు వుంది మీరు వినియోగదారుల నుంచి ప్రత్యక్షంగా ఏమి తీసుకోవడం లేదు కాని ట్రాన్సుకో నుంచి they are collectint nearly Rs. 70.00 crores. అంటే 70 కోట్ల రూపాయలు ట్రాన్సుకో మీద ఈ సేవా సర్వీస్ కల్గించినందుకు పేమెంటు చేయడం జరుగుతోంది. ఇది పరోక్షంగా విద్యుత్ వినియోగదారులకు ఆ భారం మీరు వేసినట్లె కదా? They are also collecting from municipalities. మున్సిపాలిటీస్‌లో నీటిపన్ను చెల్లించడం, ఇంటిపన్ను చెల్లించడం కాని మీరు సౌకర్యాలు కల్గించడం కొరకు ఈ సేవా సెంటర్సు ఏర్పాటు చేస్తున్నారు.

ఉ.11.30

మీరు ప్రత్యక్షంగా వినియోగదారునివద్ద ఏవిధమైన పన్ను వసూలుచేయకున్నా you are collecting again from the Municipalities. In turn, Municipalities are paying to e-Seva Centres. వినియోగదారులందరూ ఇ–సేవ సౌకర్యాలను వినియోగించుకోవటంలేదు. Some may be using and some may not be using. ఎవరైతే ఉపయోగించుకుంటున్నారో వారివద్దనుండి కలెక్ట్ చేయండి. అది మెరుగ్గా ఉంటుంది. 1% లేకపోతే .1% మినిమమ్ ఛార్జెస్ ఉపయోగించుకున్నవారి వద్దనుండి కలెక్ట్ చేస్తే ఇబ్బంది ఉండదు. 30 శాఖలను ఈ ఇ–సేవతో అనుసంధానించారు. ఈ 30

శాఖలనుండి వేల, కోట్ల రూపాయల పన్ను మీరు వసూలుచేస్తున్నారు. ఇ–సేవ సౌకర్యాలను వినియోగించుకున్నా, వినియోగించుకోకున్నా ఈనాడు వినియోగదారుడు ప్రత్యక్షంగా చెల్లించే పన్నుల భారానికి అదనంగా పరోక్షంగా ఈ పన్నుల భారాన్ని కూడా వినియోగదారునిపై మోపుతున్నారు. This is nothing but part of the World Bank Agreement. మీరు క్రమేపీ ప్రభుత్వ వ్యవస్థను ప్రవేటీకరణ చేయటంలో భాగంగా ఇవి చేస్తున్నారు తప్ప మరొకటి కాదు. సెంటర్స్ నిర్వహణ ఎవరికి అప్పగిస్తున్నారు? Again you are giving it to Comp.factor which is private. మీరు కాంట్రాక్ట్ ఇస్తూ ఒక్కొక్క కంప్యూటర్ ఆపరేటర్‌కు రూ.5,000 ఇస్తున్నారు. Whether that contractor is paying Rs.5,000/- to Computer Operator or not. We would like to know as to whether any checks have been conducted. ఒక్కొక్క కంప్యూటర్ ఆపరేటర్‌కు మీరు రూ.5,000 ఇస్తుంటే ఆ కాంట్రాక్టర్ ఒక్కొక్కరకు రూ.1,000 కూడా ఇవ్వటంలేదు. It is a total exploitation.

ప్రభుత్వ ఆలోచన ఏదైనప్పటికీ వినియోగదారునిపై పరోక్షంగా భారంపడకుండా చూడాలి. వినియోగదారులపై పన్నుల భారం పెరిగేవిధంగా ఇటువంటి సెంటర్స్ పెట్టటంవల్ల ఉపయోగంలేదు. ఉదాహరణకు పోలీస్ డిపార్ట్‌మెంట్ ఉంది. మండల హెడ్‌క్వార్టర్స్‌లో కూడా పోలీస్ స్టేషన్స్ ఉన్నాయి. ఎవరైనా ప్రమాదవశాత్తు చనిపోతే గతంలో ఎఫ్.ఐ.ఆర్. కాపీ పోలీస్ స్టేషన్ స్థాయిలోనే దొరికేది. పోలీసుశాఖను ఇ–సేవతో అనుసంధానం చేసిన తరువాత ఇప్పుడు వినియోగదారుడు డిస్ట్రిక్ట్ హెడ్‌క్వార్టర్‌కు వెళ్లి అక్కడ ఎఫ్.ఐ.ఆర్. కాపీకి అప్లై చేసి అక్కడనుండి పోలీస్ స్టేషన్‌కు వ్రాయించుకోవలసిన పరిస్థితి ఉంది. గతంలో రూ.50తో అయ్యే పని ఈరోజు వెయ్యి రూపాయలకు పెరిగిపోయింది. వీటివల్ల ఎట్టి పరిస్థితుల్లో వినియోగదారులపై అదనపు భారంపడకూడదు. ప్రస్తుతం ఉన్న సౌకర్యాలను మీరు కొనసాగించండి. ఎలక్ట్రిసిటి డిపార్ట్‌మెంట్‌ను తీసుకుంటే these people are closing down all Revenue Collection Centres in towns. ఈనాడు ఎవరైనా వినియోగదారుడు ఎలక్ట్రిసిటి రెవెన్యూ కలెక్షన్ సెంటర్‌లో బిల్లు కట్టుకోవటానికి వీలులేదు. He has to go to that e-Seva Centre only. మునిసిపాలిటీలకు సంబంధించిన పన్నులు చెల్లించాలన్నా you have to go to that e-Seva Centre only. ఇదెక్కడి సౌకర్యం? ముఖ్యమంత్రిగారి ఆలోచనా విధానం హైటెక్ విధానం అంటారు. కంప్యూటర్స్‌చూపించి అన్నీ చేస్తున్నామంటే it is not correct. వినియోగదారునిపై ఆర్థికభారం ఏదైనాపడితే దానికి మీరే బాధ్యత వహించాలి. This is nothing but throwing of additional burden on the consumer. ప్రభుత్వం ప్రవేటీకరణలో భాగంగా ఇది చేస్తున్నారు తప్ప మరొకటి కాదు. దయచేసి Let the Minister answer specifically about this putting of additional burden on the consumers and continuing earlier Revenue Collection Centres.

డా. ఎమ్.ఎస్. పార్థసారథి(కదిరి): అధ్యక్షా, ఈరోజు జనాభా పెరిగిపోయింది, సర్వీసెస్ పెరిగిపోయాయి. ఉద్యోగాలైతే వాస్తవంగా ఇవ్వలేని పరిస్థితి ఉంది. పన్నుల రూపంగా మనం ప్రజలనుండి కలెక్ట్ చేసినదాంట్లో ఇప్పటికే 72% దాకా జీతభత్యాలకే సరిపోయే పరిస్థితులు ఉన్నప్పుడు ఏ ప్రభుత్వం వచ్చినా ఇంకా ఉద్యోగాలు ఇస్తారనే అవకాశం నాకు కనపడటంలేదు. దీనిని నివారించటానికి మనకు ఉన్న ఏకైక ప్రత్యామ్నాయ మార్గం కంప్యూటరైజేషన్. వాటిద్వారా ప్రజలకు అత్యంత త్వరగా సేవలు అందించవచ్చును. ఈ విషయమై రాష్ట్రప్రభుత్వం, కేంద్రప్రభుత్వాలు తీవ్రంగా కృషిచేస్తున్నాయి. మన రాష్ట్ర ప్రభుత్వం కాస్త ముందుకెళ్లి ఇ–గవరెన్స్ కోసం ప్రయత్నించటం మనం అభినందించాలి, స్వాగతించాలి. అయితే దీంట్లో మొదట వచ్చే లోటుపాట్లు అనేకం ఉంటాయి. ప్రారంభంలో బాలారిష్టాలు, లోటుపాట్లు ఉంటాయి. ఒక కమిటి వేయటంద్వారా, నేరుగా ప్రజలవద్దకు వెళ్లి వారు పడుతున్న బాధలు తెలుసుకునేవిధంగా వాటిని ప్రక్షాళన చేసినప్పుడు మాత్రమే ఈ ఇ–గవర్నన్స్ వల్ల మంచి జరుగుతుంది. అలాకాకపోతే చాలా సమస్యలు వస్తాయి. ఇ–గవర్నన్స్‌ను సబ్‌రిజిస్ట్రార్ ఆఫీసుల్లో ప్రవేశపెట్టాము. దురదృష్టం ఏమంటే కంప్యూటర్స్‌కు వైరస్ వస్తే 4, 5 రోజులు ప్రాబ్లం అవుతోంది. దానికి ఆల్టర్‌నేటివ్స్ ఆలోచన చేయాలి. టెక్నాలజీలో దానికి ఆల్టర్‌నేటివ్స్ చాలా ఉన్నాయి. ఆ ఆల్టర్‌నేటివ్స్ మనం పూర్తిగా తీసుకోలేదు. ఆ ఆల్టర్‌నేటివ్స్ పూర్తిగా తీసుకోవలసిన అవసరం ఉంది.

మినిష్టర్‌గారు మాట్లాడుతూ అవినీతిని అంతం చేయగలిగామని అన్నారు. గ్రౌండ్ రియాలిటీ అంతగా లేదు. ఇ.సి., సర్టిఫికెట్స్, రిజిస్ట్రేషన్ స్టాంప్స్ వస్తున్నాయిగాని మిగిలినవి కొన్ని డిలే అవుతున్నాయి. బ్యూరోక్రసీలో ఉన్న లాప్సెస్‌వల్ల వన్స్ ఎగైన్ ఈ ప్రాబ్లమ్స్ వస్తున్నాయి. దానిని నివారించటానికి ప్రయత్నించాలి. అప్లికేషన్స్ ఇచ్చే విషయంలో కూడా తప్పనిసరిగా తీసుకునే డేట్, ఇచ్చే డేట్ టైమ్‌తో సహా మెన్షన్ చేయాలి. అప్లికేషన్ ఇచ్చిన తరువాత ఇ–గవర్నన్స్ సహాయంతో హాఫ్ డే, వన్ డే, వన్ అవర్‌లలో ఇస్తామని అంటున్నారు. అది వాస్తవంగా జరుగుతుందా, లేదా అనేది ప్రత్యక్షంగా చూడకపోతే ఫలితం ఉండదు. చట్టాలు చేయగలము. ఇంప్లిమెంటేషన్ విషయంలో కూడా క్రింది స్థాయిలో ఉండేవారి మీద సరైన రెస్పాన్సిబులిటీ ఫిక్స్ చేయకపోతే ఇ–గవర్నన్స్‌వల్ల మరొక్కసారి దుష్ఫలితాలు వచ్చే అవకాశం ఉంది. అన్నింటికంటే ముఖ్యంగా ఎమ్.పి.హెచ్. డేటా సర్వే, బి.పి.ఎల్. సర్వే మీరు చేశారు. ఇవన్నీ చేసిన ఫలితం ప్రజలకు అందుబాటులోకి రావాలి. మా వద్దకు ఒక వ్యక్తి వచ్చాడు. వైట్‌కార్డ్ తీసుకువచ్చి సి.ఎం. రిలీఫ్ ఫండ్‌గురించి అడిగారు. అతనికి 4, 5 బిల్డింగ్స్ కదిరి పట్టణంలో ఉన్నాయి. ఆ కాలేజ్‌లో ఇంజనీరింగ్, మెడిసిన్ చదువుతున్నారు. విలేజ్‌లో అతనికి వైట్‌కార్డ్ ఉన్నది. రాజకీయంగా ఇవ్వక తప్పదు. పొరపాటున ఇస్తే ఒక పేదవానికి అందవలసిన నిజమైన సహాయం అతనికి అందదు. ఇ–గవర్నన్స్ ద్వారా ఖచ్చితంగా దానిని ఎవాయిడ్ చేయవచ్చు. జిల్లాలో కానీయండి, రాష్ట్రం మొత్తం మీద కానీయండి ఒక వ్యక్తికి ఒకే చోట సర్టిఫికెట్స్‌గాని, ప్రయోజనంగాని ఉండేవిధంగా తీసుకుని వస్తే తప్ప దీనికి మరో మార్గం లేదు. ఉదాహరణకు హౌసింగ్ ఉంది. ఎంతోమంది ఒకే మండలంలో ఇక్కడ ఒక హౌస్, అక్కడ ఒక హౌస్, వేరొకచోట మరో హౌస్ తీసుకుని ఉంటారు. వారి మీద ఏమి చర్యలు తీసుకోలేము. స్థానికంగా ఎవైలబుల్‌గా ఉన్న ఇన్ఫర్మేషన్‌నుబట్టి ఎమ్.ఎల్.ఎ. శాంక్షన్ ఇచ్చి ఉండవచ్చు. ఇ–గవర్నన్స్‌ద్వారా వీటన్నింటినీ కంట్రోల్‌చేయటానికి అవకాశం ఉంటుంది. ఆ వైపు కూడా మనం దృష్టి సారించినప్పుడే కోట్లాది రూపాయల పథకాల ప్రయోజనాలు పొందగలము. 50 సంవత్సరాలకాలంలో మనం పెట్టుకున్న బడ్జెట్ కాకుండా భారతదేశ స్థాయిలో దాదాపు రూ.20,00,000 కోట్ల రూపాయలు విదేశాలనుండి అప్పు తెచ్చుకుని ఉంటాము. గ్రౌండ్ రియాలిటీ చూస్తే ప్రయోజనం మాత్రం కలగటంలేదు.

ఉ.11.40

అందువల్ల అటువంటి విషయాలకు సంబంధించి కేంద్రీకృత సమాచారాన్ని ఇ.గవర్నన్స్ ద్వారా మనం సాధించి వాటి విషయాలలో మనం ఈ ఇ.గవర్నన్స్‌లో పరిష్కారాలు కనుగొని ఎక్కడ కూడా మిస్‌మేనేజ్ కాకుండా మనం వాటిని కంట్రోల్ చేయాలి. అప్పుడే దీనికి ప్రయోజనం కలుగుతుంది. ఆ విధంగా మిస్‌మేనేజ్ చేసిన వ్యక్తులకు కూడా కఠినమైన పెనాల్టీలు విధించేటట్లు ప్రొవిజన్ కూడా వుండవలసిన అవసరముంది. అటువంటప్పుడు మాత్రమే ఎవరూ దుర్వినియోగాలకు పాల్పడే అవకాశాలుండవు. ఇక ఇ.గవర్నన్స్ కేంద్రాలను మునిసిపాలిటీలలోఏర్పాటు చేయడం గురించి వీటిని ఎక్కడో దూరంగా ఏర్పాటు చేయకుండా ఆయా మునిసిపాలిటీలలో కాని, నగరాలలో కాని ప్రజలందరికీ అంటుబాటులో వుండేవిధంగా సాధ్యమైనంత దగ్గరలో వీటిని ఏర్పాటు చేయవలసిన అవసరముంది. అదేవిధంగా టెక్నికల్ నాలెడ్జ్ వున్నటువంటి నిపుణులతో ఒక కమిటీని వేసి ఈ ఇ.గవర్నన్స్‌ను, దాని యొక్క అవసరాన్ని ప్రాధాన్యాన్ని సామాన్య ప్రజలందరికీ తెలియజెప్పే విధంగా తగిన చర్యలు తీసుకోవాలి. అదేవిధంగా ఇ.గవర్నన్స్ గురించి గ్రామ ప్రాంతాలలోని ప్రజలందరికి అవగాహన కల్పించడానికిగాను అన్ని పాఠశాలలో కనీసం ఏడవ తరగతి నుండి కంప్యూటర్ ప్రవేశపెట్టి కంప్యూటర్లపై విద్యార్థులకు అవగాహన కల్పించాలి. అయితే ఈ కంప్యూటర్ల వాడకం గురించి గతంలో మనం దృశ్య శ్రవణ విద్యా విధానం ప్రవేశపెట్టినప్పుడు ఏర్పాటు చేసిన టెలివిజన్లు ఆ ఉపాధ్యాయుల ఇళ్లల్లోనూ, చైర్మన్ల ఇళ్లల్లోనూ ఉన్న విధంగా కాకుండా సంబంధిత పాఠశాలల్లోనే అవి వుండేటట్లు చర్యలు తీసుకోవాలి. ప్రభుత్వం నెట్ ద్వారా కె.యు.బ్యాండ్ ఏర్పాటు చేసి దానిని విద్య,టెలిమెడిసిన్ లాంటి వైద్య రంగాలకు ఏవిధంగా ఉపయోగించుకుంటున్నదో ఆ విధంగా దీనిని కూడా ఉపయోగించుకునే అవకాశాలను పరిశీలించాలి. ఈనాడు కేబుల టీ.వీ. రంగానికున్న ప్రాధాన్యత అందరికీ తెలిసిందే.

పదివేల కంటే ఎక్కువ వార్తాపత్రికలుఅమ్ముడు పోని పట్టణాల్లో కూడా 40 వేల వరకు కేబుల్ టీవీ కనెక్షన్లున్నాయంటే దాని ప్రాముఖ్యత ఎంత పెరిగిపోయిందో అర్థవువుతున్నది. కాబట్టి ఈ ఇ.గవరన్స్ విషయంలో కూడా అవసరమైతే కేబుల్ టీవీలను కూడా ఉపయోగించుకోవచ్చు. అందుకు వారు కూడా ముందుకొస్తున్నారు. కాబట్టి ప్రభుత్వం ఈ విషయాన్ని కూడా పరిశీలించి కేబుల్ ఆపరేటర్ల సేవలను కూడా ఈ ఇ.గవర్నన్స్‌ను ప్రజల ముందుకు తీసుకువెళ్లడంలో వినియోగించుకోవలసిన అవసరముందని మనవి చేస్తున్నాను.

SRI ASADUDDIN OWAISI: Sir, I feel that the Government is fascinated by the letter 'e' because it is e-Seva , e-Procurement and e- Governance. Everything starts with 'e'. In the note given also, it is "Implementation of e-Seva and other IT Services in the State". Sir, on Page 2, the Hon'ble Minister talks about Smart Government. It is stated that this project, which was launched formally in 12 departments, CS Office and CM Office, on 1-11-2002 aims at enhancing productivity of employees in the Secretariat. Sir, this has really enhanced their income productivity. In C.Ms. Office itself, there was a scam with regard to C.M.Relief Fund. I would like to know from the Hon'ble Minister that whether the implementation of these schemes has really reduced corruption for a common man. As far as the opinion of our party is concerned, it has not reduced corruption and it is still prevailing in the Government departments. This can be gazed from the fact the way the ACB raids are going on. We are not talking about All India Civil Services. We are talking about Class-I Officers and MROs. When ACB raids are being conducted, money that is being unearthed, property documents that are coming to notice are running into worth crores of rupees. Sir, this project is being implemented for the last four years. We would like to know as to the real benefit in terms of curbing corruption.

Secondly, in Hyderabad alone there are 26 e-Seva Centres. It is really disgusting to note and I feel it is really very bad also that 85% of the staff working in 26 e-Seva Centres are not from Telangana region and even in that there is not even 1% minorities representation. We would like to know the reasons for the same. Not even a single official in the Head Office is from Telangana region. That is why they are blatantly violating Six Point Formula. Will the Minister accepts the contention which I am putting forward that there is a blatant violation of Six Point Formula. He might say no .There is public participation. Six Point Formula cannot be implemented. But what we are talking about is that whether they have the sincerity in ensuring that the people of Telangana get employment in the e-Seva Centres or not. Sir, M/s.Jyothi Computers and Ram Inofrmatics are supplying Computer Operators to e-Seva Centres for the last two years. We would like to know the reasons as to why preference is not being given to the people from Telangana region. It has been rightly pointed out by my friend Sri T.Jeevan Reddy that people from Telangana region should be given preference. Your argument that educated people will not be available in Telangana will not be sustainable because you will find more educated people in Telengana region. You will find more people who know about these computers, who have software knowledge and having operating skills. How is that when you are paying Rs.4,800/- these operators are getting only Rs.2,000/- per month. We would like to know the reasons for the same.

With regard to commissions, we would like to know about the commission that is being paid by the Municipalities, A.P.TRANSCO and from various other Government agencies like Railways, Transport, etc. We would like to know about the commission that is being charged from different departments. Let the Minister give the statistics.

As far as Old City is concerned, there are only two e-Seva Centres. One is at Dar-ul-Shifa and another is at Bahadurpura. I would request the Hon'ble Minister to please take note of all the points that have been raised. I request the Hon'ble Minister to ensure that employment is given to people from Telangana region and see that M/s Jyothi Computers and Ram Informatics pay the amount to Computer Operators which is being paid to them for the supply of computer operators. Also there is an urgent need of having more number of e-Seva Centres at Charminar, Chanchalguda Electricity Office, Falaknuma, MRO, Bandlaguda Office, Yakutpura Water Works Office, Gudimalkapur MCH Office and at Water Works Office, Langar House. I hope when the Hon'ble Minister stands up to reply will respond to the points that have been raised.
ఉ.11.50

శ్రీ నోముల నర్సింహయ్య: అధ్యక్షా, మంత్రిగారు ఇచ్చినటువంటి సమాధానం కేవలం రెండు పేజలలోనే వుంది. గతంలో స్మార్ట్ గవర్నెన్స్‌కు సంబంధించిన సమాచారం నాలుగు పేజీలుండేది. కాని ఇక్కడ స్మార్ట్‌నెస్ తగ్గింది. ఇప్పుడున్న పరిస్థితులలో మంత్రిగారు ఇచ్చిన సమాధానంలో కొన్ని విషయాలకు సంబంధించి క్లారిటీ రావలసిన అవసరం వుంది. ఇప్పుడే మన మిత్రులు ఓవైసీగారు చెప్పినట్లుగా సి.ఎం . ఆఫీసుతోబాటు ఇతర పన్నెండు శాఖలలో కార్యక్రమాలు చేపట్టామన్నారు. ఫైల్స్ డిస్పోజల్స్ క్విక్‌గా అవుతున్నాయా? ఆరు మాసాలుగా డిస్పోజ్ గాని ఫైల్స్ వున్నట్లు మీ రెవ్యూలో తేలాయా? 9వ ఐటెమ్ క్రింద వున్న ఎ.పి. నెట్(కెయు బ్యాండ్) ప్రాజెక్టు గురించి చెబుతూ, ఈ సాటిలైట్ ఆధారిత సమాచార ప్రాజెక్టు – దూరవిద్య, టెలిమెడిసిన్, వ్యవసాయ విస్తరణ మొదలగు సదుపాయాలు సమకూర్చడం జరుగుతుందన్నారు. మండల్ సెంటర్లలో పెడుతున్నారు కాని విద్యుత్ సరఫరా ఏవిధంగా ఒకసారి చూస్తే తెలుస్తుంది. మొన్న ఆదివారం నకిరేకల్‌కు పోతే తెల్లవార్లు కరెంటు లేదు. ఇప్పుడే చెప్పినట్లుగా దృశ్య శ్రవణ టివి లు అటక మీద పెట్టబడ్డాయి. అదే విధంగా కెయు బ్యాండును ప్రక్కన పెట్టారు. టెక్నాలజీ వుండవలసిందే, శాస్త్రాన్ని అందరూ వాడుకుని ప్రయోజనాలు పొందవలసిందే. కాని ఇక్కడ మనం ఏ పరిస్థితుల్లో వున్నామో ఒకసారి ఆలోచించాలి. పులిని చూసి నక్క ఒళ్లంతా వాతలు పెట్టుకున్నట్లుగా వుంది ఇది.

ల్యాండ్ రికార్డ్స్ మేనేజ్‌మెంటు గురించి పదవ అంశంలో చెప్పారు. చెరువుల్లో నీరు ఎండిపోయాయి, చేపలు పట్టడానికి అవకాశం లేదని చెబుతూ ఒక సర్టిఫికేట్ ఇవ్వమని మత్స్యకారులు అడుగుతుంటే సర్టిఫికేట్ ఇచ్చే వాడే లేడు. మనకు చిత్తశుద్ధి లేదు, డిసిప్లిన్ లేకుండా చేసి పైనుంచి క్రింది వరకు ఒకే తీరుగా వున్నపుడు ఇక మంచిగా కావాలంటే ఎలా అవుతుంది? మేము చెబుతున్న విషయాలను ప్రభుత్వం స్పోర్టివ్‌గా తీసుకోవాలి. సొమ్ము సర్కారుది, సోకు ప్రైవేటు వాళ్లది అన్నట్లుగా వుంది ఈ సేవా కేంద్రాల విషయం . ఏడాది క్రింద కొన్ని స్టార్ట్ చేశారు, అంతకు ముందు కూడా కొన్ని ప్రారంభం చేశారు. వాటిని రెవ్యూ చేస్తున్నారా? లక్షల రూపాయలు ఖర్చు చేసి ప్రారంభం చేసినపుడు రెవ్యూ చేయకపోతే ఎలా? జరిగిన మిస్టేక్స్‌ను కరెక్ట్ చేయించుకోవడానికి మళ్లీ ఈ సేవా కేంద్రాలకే పోవలసి వస్తోంది. ఎప్పటికపుడు రెవ్యూ చేస్తూ జరుగుతున్నటువంటి తప్పులను సరిచేయవలసిన బాధ్యత ప్రభుత్వ మీద లేదా? మనం పెట్టే డబ్బు ఎక్కువగా ప్రైవేటు సంస్థల వారికే ఉపయోగపడేలా వుంది. మనం డబ్బు పెట్టింది ప్రజల కోసం కదా! ఆ తప్పుల జరగకుండా చేస్తున్నారా? ప్రజల ఇన్‌కన్వీనియన్స్‌ను ఎప్పుడైనా గుర్తించారా?

ఆరవ అంశం లో మానవ వనరుల నిర్వహణ పద్ధతిని పోలీసు, ఎడ్యుకేషన్, సాంఘికసంక్షేమం మరియు వాణిజ్యపన్నుల శాఖలలో అమలు చేయడం జరుగుతోందని మంత్రిగారు చాలా క్లియర్‌గా చెప్పారు. అధ్యక్షా, ఎన్ని వేల కోట్ల రూపాయలు వసూలు కాకుండా వున్నాయో పబ్లిక్ ఎకౌంట్స్ ఛైర్మన్ గార్కి, మెంబర్స్‌గా మాకు బాగా తెలుసు . ఈ సేవా కేంద్రాలను పెడితే అవి వసూలు అవుతాయా? కమర్షియల్ ట్యాక్సెస్ అవాయిడ్ కాకుండా వసూలు అవుతాయా? మనం వాడుకోవడానికి సౌకర్యాలున్నా పన్నులను వసూలు చేయడానికి మ్యాన్‌పవర్ కావాలి. ఆ విషయాలను నిర్లక్ష్యం చేసి వీటిని చేస్తామంటే ఎలా? ఈ ఈ సేవా కేంద్రాలను ఏర్పాటు చేయడం వల్ల ఎంతమంది నిరుద్యోగులకు ఉద్యోగాలు వస్తున్నాయి? దాన్ని కూడా మనం ఆలోచించాలి. నిరుద్యోగులకు ఉపాధి లేకపోవడం వల్ల వాళ్ల వినిమయం తగ్గిపోతోంది. తత్ఫలితంగా మనం వాడుకునే వస్తువుల విషయంలో మాంద్యం ఏర్పడుతోంది. కంపెనీలు నడవకుండా మూతపడతాయి. అనేక రకాలుగా నష్టం వాటిల్లుతుంది. వాళ్ల కొనుగోలు శక్తిని పెంచడానికి మనం చేస్తున్న ప్రయత్నం ఏమిటి? మంత్రిగారు చెప్పిన దానికంటె సోదరుడు దాడి వీరభద్రరావుగారే చాలా విషయాలు చెప్పారు. ఈ సేవా కేంద్రాలు ఇవ్వండి, మంచిదే. కాని అమెరికాలోనే కంప్యూటర్స్ అందుబాటులో వున్నవారు, లేని వాళ్లని రెండు విభాగాలుగా వున్నారు. మనకు ఇక్కడ మౌలిక సదుపాయాలు లేవు. మన దగ్గర నూటికి డెబ్బై మంది వ్యవసాయం మీద ఆధారపడిన వాళ్లున్నారు. ఆవిధంగా గ్రామాలలో వున్న డెబ్బైమందికి ఉపయోగపడే పని చేయండి, వారి గురించి ఆలోచించండి. మేము చేస్తున్నని కేవలం విమర్శలుగా కాకుండా సద్విమర్శలుగా తీసుకోవాలని కోరుతున్నాను.

మంత్రిగారిని మాత్రం నేను అభినందిస్తున్నాను ఎందుకంటే ఇది కలయో నిజమో వరల్డ్ బ్యాంకు మాయో అన్న చందంగా వుంది. నూటికి డెబ్బై మందికి కావలసిన పనులు చేయండి, ఈ విషయాన్ని గమనించవలసిన అవసరం వుందని మనవి చేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

డా.(శ్రీమతి) జి. ఉమ(తెనాలి): అధ్యక్షా, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీని ఉపయోగించుకుని రాష్ట్రాన్ని ఒక నాలెడ్జ్ సొసైటీగా తీర్చిదిద్దడానికి ముఖ్యమంత్రిగారు చేస్తున్న కృషిని అభినందిస్తున్నాను. ముఖ్యంగా పరిపాలనా రంగానికి, అదే విధంగా వినియోగదారులకు కూడా ఎంతో ఉపయోగపడే ఈ సేవా కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున మన రాష్ట్రంలో చేపట్టడం జరిగింది. ఈరోజు ల్యాండ్ రికార్డ్స్ మేనేజ్‌మెంట్ ఇన్ఫర్మేషన్ సిస్టం ను అమలు చేస్తున్నామని గౌరవ మంత్రిగారు చెప్పారు. అయితే ఇది కొన్ని మండలాలకే పరిమితమై వుంది. రాష్ట్రంలో వుండే ఇతర మండలాలలో కూడా దీన్ని ఎప్పటిలోగా ప్రవేశపెడతారు? డిఎఫ్ఐడి ద్వారా మున్సిపాలిటీలలో కూడా ఈ కంప్యూటరైజేషన్ జరుగుతోంది. కాని అక్కడ వున్నటువంటి స్టాఫ్‌కు పూర్తి స్థాయిలో శిక్షణా కార్యక్రమాలు జరుగలేదు. ఈ కంప్యూటరైజేషన్ ఎప్పటిలోగా పూర్తి చేసి స్టాఫ్‌కు పూర్తి స్థాయిలో శిక్షణను అందిస్తారు?

గతంలో మున్సిపాలిటీలకు ఎటువంటి ఆడిటింగ్ జరగనటువంటి పరిస్థితి వుంది. వాటన్నింటికీ ఎప్పటిలోగా పూర్తి ఆడిటింగ్ పూర్తి చేయిస్తారు, లేటెస్ట్ ఇన్ఫర్మేషన్‌తో కంప్యూటరైజేషన్ పనులు ప్రారంభిస్తారా? ఈనాడు కె.యు. బ్యాండు ద్వారా దూర విద్యకు, టెలి మెడిసిన్‌కు ఎంతో ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతోంది. ఇప్పటికీ ఎన్నో విద్యాసంస్థలకు, వైద్య రంగంలో కూడా ఎన్నో ఆసుపత్రులకు కె.యు . బ్యాండు కనెక్షన్ ఇవ్వడం జరిగింది. ఇన్ఫర్మేషన్ టెక్నాలజీకి మనం ఇంత ప్రాధాన్యతను ఇస్తున్నాం, కాని అదే సందర్భంలో సైబర్ అఫెన్సెస్ కూడా పెరిగే అవకాశం వుంది. వీటిని అరికట్టడానికి ఎటువంటి చర్యలు తీసుకుంటున్నారు?

అధ్యక్షా, సోషల్ బెనిఫిట్ మేనేజ్‌మెంట్ సిస్టం బలహీన వర్గాలకు ఎంతో ఉపయోగపడే కార్యక్రమం . అయితే దీని గురించి పూర్తిగా ప్రజల్లో అవగాహన రాలేదు. ఇది రావడానికి ప్రభుత్వపరంగా ఎటువంటి చర్యలు తీసుకుంటున్నారు? ముఖ్యంగా మార్కెటింగ్ ఫెసిలిటీస్‌ను పెంచుకోవడానికి ఏవిధంగా ఈ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ ఉపయోగపడుతుందనే విషయాన్ని ఆలోచించాలి. ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ తో ప్రత్యేకంగా మార్కెటింగ్ వ్యవస్థను రూపొందించడానికి, ప్రభుత్వ మార్కెట్ యార్డులలో అటు రైతులకు, ఇటు సెల్ఫ్ హెల్ప్ గ్రూపులకు ఉపయోగపడేవిధంగా ఎటువంటి చర్యలు తీసుకుంటున్నారో చెప్పాలని కోరుతున్నాను. ఇటీవల ఎ.పి.ఆన్‌లైన్ డాట్ కామ్‌కు నేషనల్ గోల్డెన్ ఐకాన్ అవార్డు వచ్చింది. ప్రభుత్వం ఇటువంటి చర్యలు తీసుకుంటూ ప్రజలకు ఎంతో సౌకర్యాన్ని అందించడానికి చేస్తున్న కృషిని అభినందిస్తూ సెలవు తీసుకుంటున్నాను.

డా.ఎం . వి. మైసూరారెడ్డి: స్పీకర్ సర్, మేమేమీ టెక్నాలజీకి వ్యతిరేకం కాదు. అది వుండవలసిందే, కాదనడం లేదు. కాని టెక్నాలజీ పేరుతో అవలంబిస్తున్న దోపిడీ విధానాన్ని మాత్రం వ్యతిరేకిస్తున్నాం . ఎలక్ట్రిసిటీ బిల్స్‌ను పే చేయడానికి ఈ సేవా చాలా సౌలభ్యంగా వుందని మంత్రిగారు చెప్పారు. కాని ఆ సౌలభ్యాన్ని దుర్వినియోగం చేస్తున్న విషయాన్ని మేము వ్యతిరేకిస్తున్నాము. సెంట్రల్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ ఆఫ్ ఎ.పి. లిమిటెడ్ ఛైర్మన్ గారు ఒక విషయం చెప్పారు. ఈ సేవా కేంద్రాలు ఎక్కడైతే వున్నాయో వాటికి ఒక కిలోమీటరు దూరంలో వున్న ఎలక్ట్రిసిటీ రెవెన్యూ కలెక్షన్ సెంటర్లను ఆపు చేయమని చెబుతూ ఉత్తర్వులు జారీ చేశారు. అందరూ పోయి కరెంటు బిల్లులను ఈ సేవా సెంటర్లలో పే చేస్తే, ఒక్కొక్క బిల్లుకు రూ. 5 ల చొప్పున ట్రాన్స్‌కో ఆ ఈ సేవా సెంటర్‌కు పే చేస్తుంది. ఈ రూ. 5 ల కమీషన్‌ను ట్రాన్స్‌కో పే చేసినా మళ్లీ పరోక్షంగా ఆ మొత్తాన్ని వినియోగదారుల నుంచే వసూలు చేస్తారు.

ము 12.00

ట్రాన్స్‌కోకు పే చేసే ప్రతి పైసా కుడా మరలా ఇ-సేవా కేంద్రాల్లో ఇన్‌డైరెక్టుగా .వినియోగదారుల నుంచి వసూలు చేయడం జరుగుతుంది. ఆ జీ.వోను పంపిస్తున్నాను. ఇ-సేవా కేంద్రాల్లో విద్యుచ్ఛక్తికి సంబంధించి. ఒకరకంగా విద్యుచ్ఛక్తి బిల్లులకు సంబంధించి ఇ-సేవా కేంద్రాలకు ప్రభుత్వం సంపాదించిపెట్టడం అన్నమాట. టెక్నాలజీ ప్రభుత్వం ఉపయోగించుకుంటే మేము వద్దని అనలేదు. కాని ప్రభుత్వం పదే పదే ఇప్పటికే మూడుమార్లు 304లు, కాలింగ్ అటెన్షన్‌లు ఇచ్చింది. అన్ని రిప్లయ్‌లు 3 సార్లు ఇచ్చారు. అంత ప్రచారం చేయవలసిన అవసరం ఏమి వుందని ఆలోచన చేస్తే 3 జీ.వోలో, 4 జీ.వోలో ఇస్యూ చేశారు. ఈ జీ.వోలలో పబ్లిక్ ప్రైవేట్ పార్టనర్ షిప్ ఫర్ ఈ-గవర్నెన్స్. జీ.వో.ఎం.ఎస్.నెం . 23, తేది. 29.3.2001. ఇక్కడే వుంది మతలబు అంతా . టెక్నాలజీ పేరుతో ప్రజలను దోపిడీ చేసే విధానం అంతా ఇక్కడే వుంది. మచ్చుకు ఒక ఉదాహరణ మంత్రిగారి దృష్టికి తీసుకువస్తున్నాను. డ్రైవింగ్ లైసెన్స్‌లు అన్నీ త్వరగా తీసుకోవచ్చు.. క్యూలో నిలబడకూడదు అని చెప్పారు. గతంలో ఈ డ్రైవింగ్ లెసెన్స్‌లన్నీ బిల్ క్లింటన్ గారు వచ్చినప్పుడు ఓపెన్ చేశారు. డ్రైవింగ్ లైసెన్స్‌లు త్వరగా తీసుకోవచ్చునని చెప్పారు. ఈ ప్రాజెక్టుకు వచ్చి 44.59 కోట్ల రూపాయలు బి.వో.టి. మోడల్‌లో ఇ.సి.ఐ.ఎల్. ఆఫ్ హైదరాబాదు వారికి యిచ్చారు. ఇది అంతా కేవలం 3 సంవత్సరములే అనుకుంటా. ఎందుకంటే మూడు సంవత్సరములలోనే వీళ్లు కలెక్ట్ చేసుకోవాలి యూజర్స్ దగ్గర నుంచి. డ్రైవింగ్ లైసెన్స్ ఇంతకు ముందు 70 రూపాయలు వుంటే ఇప్పుడు 150 రూపాయలు వసూలు చేస్తున్నారు. ఇవి పెట్టడానికి ఇంప్లిమెంటేషన్ అంతా అన్ని జిల్లాలలోని హార్డ్‌వేర్ రిక్వైర్‌మెంటు నా దగ్గర దొరికింది. ఈ రిక్వైర్‌మెంటు అంతా కాలిక్యులేట్ చేశాము. ఎంత కావాలో అంత హార్డ్‌వేర్ ఈ ప్రాజెక్టు ఇంప్లిమెంటేషన్ చేసేదానికి అన్ని జిల్లాల్లో అంటే కేవలం కంప్యూటర్ గాని, కెమెరా గాని, తరువాత ప్రింటర్స్ గాని ఇవన్నీ మొత్తం అన్ని జిల్లాలకు ఇండెంట్ ఇచ్చారు. ఇది గవర్నమెంటు ఇచ్చిన ఇండెంటే. ఈ ఇండెంట్ ప్రకారం మూడు కోట్ల రూపాయలు అవుతుంది. మూడు కోట్ల రూపాయలయ్యే ప్రాజెక్టును పబ్లిక్, ప్రైవేట్ పార్టనర్ షిప్ (పిపిపి) అని పెట్టడం వల్ల 44 కోట్ల రూపాయలకు వసూలు చేశారు. ప్రాజెక్టు కాస్ట్ ఎస్కలేషన్ చేశారు. ఐ.పి.పిలో మాదిరే అధ్యక్షా ఇది. మీకు చెప్పాలంటే ప్రైవేటు విద్యుచ్ఛక్తి జనరేటింగ్ ప్లాంట్ కాస్ట్, యూనిట్ కాస్ట్ పెంచి వినియోగదారులను ఎలా దోచుకుంటున్నారో వారు ఇది కూడా 44 కోట్ల రూపాయలకు ఓవర్ ఎస్టిమేట్ వేసి చేసి తీసుకొని మూడు సంవత్సరాలలో వాళ్లు వసూలు చేసుకొని వీళ్లకు ట్రాన్స్‌ఫర్ చేస్తారంట. అంటే కోట్లాది రూపాయలు టెక్నాలజీ పేరుతో దోపిడీ చేస్తున్నారు. మంత్రిగారు వండర్‌ఫుల్ అన్నారు. ఇది ప్రజలను వండర్‌గా ఫూల్ చేయడం ఎందుకంటే డిపార్టుమెంటే పే చేస్తుంది. కొన్ని చోట్లేమో కంజ్యూమర్ . ఇ-సేవా కేంద్రాలకు వచ్చేసరికి వాటినన్నిటినీ అస్మదీయులకు యిచ్చారు. అందుకని ప్రతి శాఖకు కూడా, ఎందుకంటే వాళ్లకు తాయిలం నేర్పించాలి కాబట్టి ముందుగానే మిత్రులు డి.ఎఫ్.ఐ.డి. వారు 50 కోట్ల రూపాయలు గ్రాంటు ఇచ్చి , టెక్నాలజీని అంతా ఇక్కడ ఇంప్లిమెంటేషన్ చేసి ఇవి ప్రపంచానికి చాటి చెప్పాలని ఈ డి.ఎఫ్.ఐ.డి.వారు గ్రాంట్ ఇచ్చారనుకోండి, కాదనడం లేదు. గ్రాంట్ అయితే మనం ఏమీ పే చేసింది లేదు. కాని గ్రాంట్ అంతా మొత్తం డి.ఎఫ్.ఐ.డి ఇచ్చినట్లే వుంది మళ్లా ఇక్కడ కన్సల్టెంట్స్ అంతా ఫైవ్ స్టార్ హోటల్ లో కూర్చొని 50 కోట్లు కూడా మేసిపోయారు. ఒక్క రూపాయి కూడా మిగలలేదు. అన్నీ ఈ కాగితాలలోనే కట్టి, ఈ టెక్నాలజీ అంతా మీరు ప్రైవేట్ వాళ్లకు యివ్వండి. వాళ్లు ఎట్లా దోపిడీ చేసే విధానాన్ని మాత్రం ఇక్కడ డౌన్‌లోడ్ చేసిపోయారు. వాళ్లు ఈ డౌన్ లోడ్ చేసినా దాంట్లో ఇప్పుడు అభ్యంతరం కుడా ఒకటి వచ్చింది. సి.ఐ.జీ. ఆర్థిక మంత్రిత్వ శాఖ ఉత్తర్వులు లేకుండా ప్రభుత్వ నిధుల నుంచి ఈ సేవా కేంద్రాల నిర్వహణ నిమిత్తం ప్రైవేటు కంపెనీలకు చెల్లింపులు జరపరాదు అని ఆడిటర్ జనరల్ అభ్యంతరాలు చెప్పినట్లు తెలిసింది. ఫలితంగా ఈ ఇ- సేవా కేంద్రాల ప్రారంభానికి మూలమైన రిజిస్ట్రేషన్ శాఖ నుండి ఇటీవల ప్రారంభించిన ఇ- కాప్స్ కూడా ఆర్థిక ఇబ్బందులకు గురి అవుతున్నాయి. ఈ సేవా కేంద్రాల నిర్వహణను ప్రైవేట్ సాఫ్ట్‌వేర్ కంపెనీలు చేపడుతున్నాయి. అందుకనే వాటికి వివిధ వ్యవస్థ శాఖల ఆదాయం నుండి కొంత మొత్తాన్ని చెల్లించాలని ప్రభుత్వ శాఖలు ఒప్పందం కుదుర్చుకున్నాయి. ఈ ఒప్పందం ఇప్పటికి మాత్రమే సార్, మళ్లీ యూజర్ ఛార్జీలు వసూలు చేయవచ్చన్లి ఒక మోడల్‌పేపర్ తయారు చేశారు. అదికూడా వుంది. దానిని మీకు పంపిస్తున్నాను. అదికూడా వాళ్ల కంప్యూటర్ నుండి డౌన్‌లోడ్ చేశాను. దీనిలో ఏమైనాగాని పారదర్శకత వుందా అంటే ఈ స్మార్ట్ గవర్నమెంటులో యిచ్చిన జీ.వోలో గాని, ఏవైనా గాని గవర్నమెంటులో పెట్టిన వెబ్‌సైట్ అంటారు. దాంట్లో నుండి కూడా చూస్తే ఏదీకూడా నిజమైన సమాచారం వుండదు. పాత చింతకాయ తొక్కు తప్పనిచ్చి అందులో ఏమీ దొరకదు. మంచి మంచి

జీ.వోలన్నీ కూడా ఎత్తిపెట్టుకుంటారు. వెంటబడితేనే దొరకవు జీ.వోలు. ఈ సాఫ్ట్‌వేర్‌లో పెడతారా అధ్యక్షా మంచి జీ.వోలను? మంచి జీ.వోలను ఎవరూ సాఫ్ట్‌వేర్‌లో పెట్టరు. అందువల్ల మేము చెప్పేది ఏమిటంటే ప్రభుత్వం అనవసరంగా దీంట్లో జోక్యం చేసుకొని టెక్నాలజీ పేరుతో దోపిడీ జరుగుతుందనే విధానానికి వ్యతిరేకం అని. నేను గతంలో జరిగిన దోపిడీ గురించి, ఎలక్ట్రిసిటీ బిల్లులలో జరిగిన దోపిడీ గురించి మీ దృష్టికి తీసుకువచ్చాము. అలాగే మన టెలిఫోన్ డిపార్ట్‌మెంటు వాళ్లు కూడా ఈ టెక్నాలజీ ఉపయోగించుతున్నారు. టెలిఫోన్ బిల్లులు పే చేస్తున్నారు. కాని టెలిఫోన్ బిల్లులు ఇంతకు ముందు బ్యాంకుల్లో రెమిట్ చేసేవాళ్లం . మీకు టెలిఫోన్ వుంది కాబట్టి మీకు కూడా గుర్తుండే వుంటుంది. అప్పుడు వాళ్లకు ఎంత అయితే యిస్తున్నారో, ఇ–సేవా కేంద్రాలకు కూడా ఇస్తున్నారు. ఇది కన్స్యూమర్ల మీద ఎంతైనా భారం పడుతుందని బ్యాంకుల్లోనే ఆర్.బి.ఐ. వాళ్లు ఇ.సి.యస్. కేంద్రాలను ఓపెన్ చేసిన మాట వాస్తవమా**? అని మంత్రిగారిని నేను అడుగుతున్నాను.** ఇ–సేవా కేంద్రాల్లో అటు వినియోగదారుడు గాని, ఇటు ప్రభుత్వం గాని ఎవరూ కూడా వాళ్లకు డబ్బులు పే చెయ్యడం లేదు. పైసాకూడా ప్రభుత్వం దానిమీద పెట్టడం లేదు. వినియోగదారుడు కూడా పైసా లేకుండా ఇ-సి.యస్ కేంద్రాలను టెలిఫోన్ డిపార్టుమెంటు వారికి అనుసంధానం ఆర్.బి.ఐ. వాళ్లు చేసినప్పుడు మరి ఇ–సేవా కేంద్రాలకు ఇంత ఫేవరిటిజం చూపించే దానికి కారణం ఏమిటి? ఏఏ డిపార్టుమెంట్‌లో ఏఏ సేవకు, మునిసిపాలిటీ వాళ్లగాని, ఆర్.టి.సి వాళ్లకు గాని .. 10 సేవలన్నారా మంత్రిగారు. 30 సేవలు అందించేదానికి ప్రభుత్వం 30 శాఖలా , ఇంకా 30 వస్తాయా, మంచిది. పన్నులకేమి ప్రజలు దొరికారు. 29వేల పన్నులు వసూలుచేస్తున్నారు. రెవిన్యూ రిసీట్. కాబట్టి ధారాధత్తం అని నేనుఅనడం లేదు. ఈ 30 సేవలు అందించే దానికి వివిధ ప్రభుత్వ శాఖలకు, ఈ ఇ–సేవా కేంద్రాలకు ప్రైవేట్ పి.పి.యల్ క్రింద ఎంత డబ్బు చేస్తున్నారో ముందు పారదర్శకత నిరూపించుకోండి. మెళ్లా మీ టెక్నాలజీలో వుండేది. మీ టెక్నాలజీ గురించి ఆలోచన చేద్దాం . పెడతారా ఈ సభ ముందర? ఏ ఏ డిపార్టుమెంటుకు, ఏ ఏ శాఖ ఏ కంపెనీకి ఎంత పే చేస్తున్నారు. అది ఇక్కడ పెట్టండి. లేదు. కావాలంటే తరువాత నేను పెట్టమంటే పెడతా. తొందరేమీ లేదు. అపవాదురాకుండా ముందే పెడితే మంచిది. గౌరవప్రదంగా వుంటుంది.

శ్రీ బి. గోపాలకృష్ణా రెడ్డి : అధ్యక్షా, దీనిలో ఎటువంటి అప్రెహెన్షన్స్ వుండవలసిన అవసరం లేదు. ఏవీ లేకపోయినా, ఏవో వున్నాయనుకొని ఇ-సేవా సెంటర్ల ద్వారా, ఇ – గవర్నెన్స్ ద్వారా ప్రభుత్వానికి మంచిపేరు వచ్చేస్తుందనేటటువంటి బాధతో వాళ్లు ఇది పాత చింతకాయ తొక్కని, పచ్చడని, వండర్ ఫూల్ అని, ఇంకా ఎన్నున్నాయో పాపం ఇబ్బందులు పడి చెబుతున్నారు. వాస్తవానికి ప్రజలలోకి పోయి అడిగితే తెలుస్తుంది వీటి వల్ల ఎంత వుపయోగం వుంటున్నదనే సంగతి. ఖచ్చితంగా ఈ రోజు నడుములు విరిగిపోకుండా, కూల్లో నిలబడకుండా బస్సుల్లో ఒక్కొక్క ఆఫీసు, ఒక్కొక్క ఆఫీసు తిరగకుండా, ఒకే చోటకు పోయి చేస్తున్నారు. దీనిలో ఎవరినీ బలవంతం పెట్టడం లేదు. వారు అక్కడకు వచ్చినప్పుడు బాగా చల్లగా కుర్చీల్లో కూర్చోబెట్టి చేస్తారు తప్ప.

డా. ఎం.వి. మైసూరా రెడ్డి : మంత్రిగారు వారిని బలవంతపెట్టలేదన్నారు. సెంట్రల్ పవర్ డిస్కామ్ నుంచి ఛైర్మన్ గారు పంపించిన ఆదేశాలను మీకు పంపిస్తున్నాను.

శ్రీ బి. గోపాలకృష్ణా రెడ్డి : ఇప్పుడు మీరు చెప్పేదేమిటంటే ఎలక్ట్రిసిటీకి సంబంధించి ఒక కిలోమీటరు దూరంలో వుండే వాటిని క్లోజ్ చేయమని చెప్పామని చెప్పారు. వాస్తవానికి వాళ్లకు ట్రాన్‌జాక్షన్స్ లేకుండా వాళ్లు క్లోజ్ చేస్తున్నారు. వర్క్ వాళ్లకు అక్కడ రావడం లేదు. అక్కడా, ఇక్కడా చేసే వర్క్ కూడా డూప్లికేషన్ అవుతుంది. కట్టే అతనికి అంటే వినియోగదారుని కోసం మనం ఇవన్నీ చేస్తే వాళ్లు చాలా సంతోషంగా అక్కడ పే చేస్తున్నారు. 5,6, పనులు 30 పనులు కూడా అక్కడ చేస్తున్నారు.
మ. 12.10

అధ్యక్షా, ఎలక్ట్రిసిటీ రెవెన్యూ ఆఫీసులోనుండి వచ్చేవారు లేరు. వాళ్లకు ఎందుకు భయం అంటే ఏదో రిట్రెన్చ్‌మెంట్ అవుతుందేమో, ఉద్యోగాలు పోతాయేమో, అధికారాలు పోతాయేమో అని అనుకుంటారు. వాస్తవానికి వాళ్లను తీసివేసేది లేదు. వాళ్ల ఆ స్టాఫ్‌ను వేరే పనులకు ఉపయోగించుకోవడానికి ఎలక్ట్రిసిటీ డిపార్టుమెంటును వాడుకుంటున్నారు. బిల్లు కట్టినా డిస్‌కనెక్ట్ చేయడం, ఎక్కువ వేయడం మళ్లీ తగ్గించడం, ఇవన్నీ మనం చూస్తునే వున్నాము. ఇటువంటి ఇబ్బందులు కొన్నికొన్ని జరుగుతున్నాయి. అటువంటి ఇబ్బందులు లేకుండా వుండడానికి ప్రభుత్వం we want to reduce interface of people with the Government. ప్రజలు ఆఫీసుల చుట్టూ తిరిగే విధానం పోవాలని, అక్కడికి వచ్చినప్పుడు దాని వల్ల ఇబ్బందులు వస్తున్నాయని మనందరం అంగీకరించవలసిన అవసరం వుంది. అందులో భాగంగా వీటిని టేకప్ చస్తున్నాము. దీనిని అప్రిషియేట్ చేయవలసింది పోయి, క్రిటిసైస్ చేస్తున్నారు. అది భావ్యం కాదు. జీవన్ రెడ్డి గారు ఇందులో లో సాలరీస్ పే చేస్తున్నారు, అదే విధంగా క్లోజింగ్ ఆఫ్ సెంటర్స్, వినియోగదారుడు దీంట్లో పే చేయవలసిన అవసరం వుందని అడిగారు. వాస్తవానికి, సర్వీస్ ఛార్జెస్ ఎలక్ట్రిసిటీ బిల్స్‌లోనే వేస్తున్నారు. వారు వసూలు చేస్తున్నది ఇరవై రూపాయలే అయినా, ఇక్కడ ప్రతి ట్రాన్సాక్షన్‌కి మూడు రూపాయలు అరవై పైసలు. ఈ క్లోజ్ ఆఫ్ సెంటర్స్ అనేది వాళ్ల డిపార్టుమెంట్‌కి సంబంధించింది. ఎలక్ట్రిసిటీ డిపార్టుమెంటుకు సింబంధించినది లేదా ఆర్.టి.సి కి సంబంధించినది వాళ్లు కూడా అక్కడ అనవసరం అని మూసేసుకుంటే మీరు తెరిచిపెట్టాలని ప్రభుత్వ పరంగా బలవంతం పెట్టాల్సిన పని లేదు. ఈరోజు ప్రజలకు ఇబ్బందికరంగా లేనటువంటి పద్ధతి మనకు వచ్చింది, దానిని అప్రిసియేట్ చేస్తే ఇక్కడికి రాకుండా పోయింది, దానిని గురించి ఇ.ఆర్.ఒ ఆఫీసు వాళ్లు క్లోజ్ చేసే అవకాశం వుంటుంది. ఆ విధంగా వాళ్లు చేసుకోవచ్చు. అది ఇంటర్నల్ మేటర్ అని తెలియజేస్తున్నాను. అదే విధంగా లోయర్ సాలరీస్ అనేటువంటిది ప్రభుత్వ పరంగా మన దగ్గర ఇవ్వడానికి లేదు, ఇంత జీతాలు ఇస్తామని చెప్పడం కాదు. ప్రయివేట్ పబ్లిక్ పార్ట్‌నర్‌షిప్‌తో వచ్చిందని మీరు చెబుతున్నారు. వాళ్ల రిక్రూట్‌మెంట్ ప్రాసెస్ కాని ప్రయివేట్, పబ్లిక్ పార్ట్‌నర్‌షిప్‌తో కాని ఇవ్వడానికి ఇంప్లిమెంట్ ఇవ్వడంలేదని చెప్పి నేను మీకు తెలియపరచుకుంటున్నాను. పార్థ సారధి గారు ఢిల్లీలో ఇ-గవర్నెన్స్ ప్రాజెక్టులు తీసుకున్నారని అన్నారు. కొన్ని డూప్లికేషన్ , మిడిల్‌మాన్ విషయం లేకుండా ఏ విధంగా ఈ మల్టీ పర్పస్ హౌజ్‌హోల్డ్ సర్వే కాని, బి.పి.ఎల్‌కి వున్నటువంటి లిస్ట్ ను ఆన్‌లైన్‌లో పెట్టడం, దానికి ఐ.డి.ఎ నెంబరు ఇస్తున్నామని, ఆ ఐ.డి.ఎ ను కోట్ చేస్తే పేదలకు ఇవ్వవలసిన కొంత లబ్ధి వాళ్లు తీసుకునే అవకాశం వుంటుంది. వాళ్లకు ఇచ్చినటువంటి లబ్ధి మధ్యలో వాళ్లు కొంత అబవ్ పావర్టీ లైన్‌లో వుండే వాళ్లు కూడా దానిని ఉపయోగించుకునేటువంటి పద్ధతి లేకుండా చేయాలని చెప్పారు. మనం కంప్యూటర్లను ఉపయోగిస్తున్నాము కాబట్టి, దాని ద్వారానే అది సాధ్యం అవుతుందని పార్థసారధి గారికి చెబుతున్నాను. ఒవైసి గారు సీ.యం. రిలీఫ్‌కి సంబంధించిన దానిలో మిస్టేక్ జరిగిందని అన్నారు. మనం కంప్యూటర్ ఉపయోగిస్తున్నాం కాబట్టి అలా జరిగిందని మనవి చేస్తున్నాను. వాటిని ఉపయోగిస్తున్నాం కాబట్టి ఇమ్మీడియేట్‌గా దానిని డికెట్ట్ చేయడం జరిగింది. ఆ విషయంల ముఖ్యమంత్రి గారి ఆఫీసులో ఉన్నటువంటి స్టాఫ్‌ని అరెస్ట్ చేయడం, సస్పెండ్ చేయడం వారి వద్ద నుండి మనీ కూడా రికవరీ చేయడం అది అంతా క్షణాల్లో జరిగిందని తెలియచేస్తున్నాను. అదే విధంగా 6.5 ఫార్మలా వయోలేట్ చేస్తున్నారని చెప్పారు, అది కరెక్టు కాదు. ఒవైసీ గారు 4,800/- రూపాయలకి బదులు 2,800/- ఇస్తున్నారని అంటున్నారు. That is also not correct అని చెబుతున్నాను. నరసింహయ్య గారు మాట్లాడుతూ ఫైల్స్ పెండింగ్ ఆరు నెలలుగా వున్నాయని, వాటిని శీఘ్రతరం చేసేందుకు గవర్నమెంటులో స్మార్ట్ గవర్నెన్స్‌లో చర్యలు తీసుకోవాలని చెప్పారు, అలా అయితే ఫైల్స్ పెండింగ్ లేకుండా క్విక్ డిస్పోజ్ అవుతాయన్నారు. ఆ విధంగా ఇప్పుడున్న బిజినెస్ రూల్స్ కూడా కొన్ని మార్చుకొని వాటిని ఆలస్యం లేకండా పెండెన్సీ లేకుండా క్విక్ డిస్పోజ్ చేయాలనే ఉద్దేశ్యంతో ఈరోజు స్మార్ట్ గవర్నెన్స్ తీసుకొచ్చామని తెలియజేస్తున్నాను. అదే విధంగా కె.వి. బ్యాండ్స్‌లో కొన్ని సర్వీసులలో బెటర్ సర్వీసులు ఇవ్వాలని, ఎక్కడా ఇబ్బంది లేకుండా వాళ్లు కట్టినా కాని అక్కడ లేనట్లు వచ్చేదిగా వాళ్ల దగ్గర యాక్సెప్ట్ చేయాలని వచ్చిన ఒక సెల్ పెట్టమని, వారు ఇచ్చే కంప్లెయింట్స్ తీసుకొని క్లోజ్ మోనిటరింగ్ పెట్టమని అన్నారు. ఎలక్ట్రిసిటీలో కావచ్చు, టెలిఫోన్స్‌లో కావచ్చు ఇటువంటి ఇబ్బందికర పరిస్థితులు మొదట్లో కొన్ని వచ్చాయి కాని ఇప్పుడు సమర్థవంతంగా నిర్వహిస్తున్నామని తెలియజేస్తున్నాను. డా. ఉమ గారు హాస్పిటల్స్‌కి సంబంధించి హాస్పిటల్స్‌లో, టెలి మెడిసిన్స్ ఎక్కువ తీసుకురావాలని చెప్పారు. ఆ విధంగా చర్యలు తీసుకుంటున్నామని అపోలోలో, చిత్తూరులో కొన్ని హాస్పిటల్స్‌లోని వారు

కూడా వచ్చారు, నెట్‌వర్కింగ్ సిస్టమ్స్ పెట్టమని దానిని కూడా మనం టెలి మెడిసిన్స్ కార్పొరేట్ ఆస్పత్రులలో పి.ఎస్.ఇకి ఇంటర్‌లింక్ చేసే పద్ధతి తీసుకురావాలని చెప్పి ప్రయత్నం జరిగిందని తెలియజేస్తున్నాను. టెక్నాలజీకి వ్యతిరేకంగా వుంటేనే మిగతా ఆఫీసులన్నీ మూసి వేయకూడదు, ఇక్కడికి రాకూడదు అట్లాగే వుండాలని క్యూ అట్లాగే వుండాలని మైసూరా రెడ్డి గారు అన్నారు. అది మంచి పద్ధతి కాదు.దీనిని ఇంకా బాగా తీసుకురావాలి, ఏవిధంగా తీసుకురావాలని ఆలోచన చేయాలి. This is a humble request. ఈరోజు ఇ-సేవ కేంద్రాల నిర్వహణ అధ్యయనం చేసేందుకు ప్రపంచ బ్యాంక్ పద్ధతులలో జాతీయ, అంతర్జాతీయ నిపుణులు హైదరాబాదుకు వచ్చి పనితీరును ప్రసంసించారు. ఆసియా, ఆఫ్రికా, సౌత్ అమెరికా, యూరప్ ఇ-సేవా కేంద్రాన్ని సందర్శించి ప్రశంసించారు. ప్రపంచబ్యాంక్ ప్రతినిధి హెలెన్ సర్ఫ్ పౌర సేవలు, సర్వీస్ రంగాలలో

అవినీతిని మార్చేసి అత్యుత్తమ విధానాలకు ఇ-సేవ ప్రత్యక్ష ఉదాహరణ. ఈ విధానాన్ని నేను భారీగా ప్రచారం చేస్తున్నానని చెప్పారు. ఈరోజు కూడా గవర్నమెంట్స్ కోసం, మన పనిని చేసుకోవడనికి మనం పెట్టుకున్నాం తప్ప ప్రపంచ బ్యాంక్‌కి , దీనికి సంబంధం లేదు. ఒకవేళ ప్రపంచ బ్యాంక్ చెప్పినా కూడా అది మన మంచి కోసమే తప్ప చడ్డకి కాదు. చెన్నా రెడ్డి గారు వున్నప్పుడు మీరు ఇక్కడే వున్నారు. నేను కూడా అమెరికాకు వెళ్తున్నాను ఆయన కిడ్నీ ట్రాన్స్‌ప్లాంటేషన్‌కు ప్రపంచ బ్యాంకును అడిగి కోట్ల రూపాయలు తీసుకు వస్తానని అన్నారు. వెళ్లి తీసుకొచ్చారు. అప్పుడు మాత్రం ఈ వరల్డ్ బ్యాంక్ గుర్తు రాదు. ఏదో ఒకటి తీసుకురావాలి,అన్ని తీసుకొచ్చి వరల్డ్ బ్యాంక్‌కి లింక్ చేయాలి. వరల్డ్ బ్యాంక్‌ను ఒక భూతంగా చూపించాలని ప్రయత్నం చేయడం తప్ప చిత్తశుద్ధి లేదని ప్రయత్నం చేస్తున్నాను. ఇ-సేవ నిరాటంకంగా కొనసాగించడం, ఆసియా, ఆఫ్రికా, సౌత్ అమెరికా, యూరప్ బృందం హైదరాబాదుకు వచ్చినప్పుడు జపాన్ వంటి దేశాలు కూడా ఈ విధానాన్ని హైదరాబాదు నుండి ప్రపంచ దేశాలన్నిటికి వేగంగా విస్తరించాలన్నారు. జపాన్ ఇన్‌ఫోసిస్ ప్రతినిధి సెల్‌కాఫ్ ప్రజలతో ఇది ఒక అద్భుతం అని వివరించారు. గుణవర్ధనే శ్రీలంక నుండి వచ్చినప్పుడు సమాచార సాంకేతిక రంగంలో ఇది ఒక విప్లవాత్మకమైన మార్పని చెప్పారు. త్రిపుర ముఖ్యమంత్రి గారు ఈ విషయంలో ప్రజలకు అందుతున్న సేవలు నన్ను మంత్ర ముగ్ధుడ్ని చేశాయన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు సమీకృత పౌర సేవా కేంద్రాలను సమగ్రంగా నిర్వహిస్తున్నారని నాకు తెలుసు, ఇప్పుడు నేను చూశాను, ఎంతో సంతృప్తిగా వుందని మహరాష్ట్ర గవర్నర్ పి.సి. అలగ్జాండర్ ఇక్కడికి వచ్చినప్పుడు చెప్పారు. అదే విధంగా మహరాష్ట్ర ఆర్థిక మంత్రి జయంత్ ఆర్. పాటిల్ ఇక్కడికి వచ్చి చూసి ఇటువంటి సేవలను అన్ని రాష్ట్రాలలోను తప్పనిసరిగా ప్రవేశపెట్టవలసిన అవసరం వుందన్నారు. ప్రమోద్ మహాజన్ గారు ఇతర రాష్ట్రాలకు ఇటువంటి సర్వీసులు ఆదర్శం కావాలన్నారు. ఇతర దేశాల నుండి ఇతర రాష్ట్రాల నుండి తండోపతండాలుగా వచ్చి ప్రశంసల వర్షాలు కురిపిస్తూ వుంటే, వీళ్లకు మాత్రం ఇది నచ్చలేదు. ఇటువంటి పరిస్థితి మంచిది కాదతు. తప్పకుండా ఐ.టి అభివృద్ధి కోసం ముఖ్యమైన చర్యలు తీసుకుంటామని మీ ద్వారా కోరుతున్నాను.

డా. ఎం .వి. మైసూరా రెడ్డి: సర్, నేను ముందే చెప్పాను. టెక్నాలజీకి నేను వ్యతిరేకం కాదు. వాళ్లందరు కూడా సర్టిఫికేట్ టెక్నాలజీకి ఇచ్చారు. ఇక్కడ జరిగే మతలబులకు కాదు. మళ్లీ చెప్పాలంటే రాజశేఖర రెడ్డి గారు చెప్పిన కోయ దొర కథ చెప్పాలి. అది అవసరం లేదు.

మ.12.20

DR. M.V. MYSOORA REDDY : Sir, I will read the letter . " E-Seva, Hyderabad, has requested in the reference cited to close down all the collection centres in twin cities within one kilometre distance of E-seva Kendras. All the bills will be paid through E-Seva Centres only." Sir, this letter...మీ దగ్గర వుంది. మీకు ఇచ్చాను .... Chief Minister's name was also mentioned. సి.ఎం . స్టేట్‌మెంటు వచ్చింది . Basing on that CPDPCL has decided to close down its collection operations.

శ్రీ బి . గోపాల కృష్ణారెడ్డి :–జనం రాకపోతే, అప్పుడు కూడా ఇ.ఆర్ .వో . ఆఫీసు వుండాలని చెప్పారు .

డా . ఎం .వి . మైసూరారెడ్డి :– మంత్రిగారు అక్కడ వేస్తు– ఇక్కడ వేస్తు అంటున్నారు . వారే ఏమన్నారంటె, ఎలక్ట్రిసిటిడిపార్టు మెంటువారు అన్నారు – కాదు కాదు ఎలక్ట్రిసిటి డిపార్టుమెంటు వారు కాదు చీఫ్ మినిష్టరుగారు అడ్వయిజ్‌తో ఈ సేవా కేంద్రాలు అని అన్నారు . ఇ . సేవా కేంద్రాలను పెట్టడం 70 కోట్లు రూపాయలుకు సంబంధించి లెటరు కూడా పంపించాను . Memo No. Director, Finance, dt. 1-22-2002....క్లియర్‌గా వుంది . మీకు కూడా కాపీ ఇచ్చాను . G.O.Ms.Nos. 23 and 29, dt. March 2001 Information Department and Communication Technology. ప్రైవేటు, పబ్లిక్ పార్టనర్‌షిప్ ఏమీ లేదంటున్నారు . ఇన్‌ఫర్‌మేషన్ టెక్నాలజి మరియు కమ్యునికేషన్ డిపార్టుమెంటువారు కూడా పాలసి గైడ్‌లైన్సుకు జీవో 23 రిలీజ్ చేశారు . G.O.Ms.No.23 was released with regard to public private partnership for E-Governance. పబ్లిక్, ప్రైవేటు రెండూ కలిసి వుంది . ఇది వాస్తవము కాదా? మంత్రిగారు సభను తప్పుదారి పట్టిస్తున్నారు . అటువంటిది లేదని ... Sir, " G.O.Ms.No. 147, dt. 23-11-2001, Transport, Roads and Buildings Department says " An estimated expenditure of Rs.44.59 crores amount has to be paid from out of the service charges proposed to be collected and the Committee was constituted by the Government. The Committee has approved rates proposed by the Department that should be collected towards service charges in the meeting held on 14-9-01. These proposals have also been approved by the Committee constituted for fixing service charges. No.873, Transport Department, Dt.24-8-01. Service Charges will be collected for all services, for all offices.....అన్ని డిపార్టుమెంట్లలో జరుగుతున్నది . డైరెక్టుగా గాని, ఇన్‌డైరెక్టుగాగాని, ప్రభుత్వం పే చేసి ప్రజల దగ్గర నుంచి తీసుకుంటున్నారు . యూజర్ ఛార్జెస్ వసూలు చేస్తున్నారు . టెక్నాలజీ పేరుతో దోపిడి చేస్తున్నారు . ఏ డిపార్టుమెంటులో ఏ సేవలకు అయినా ప్రభుత్వం ఎంత పే చేస్తున్నది. ట్రాన్స్‌పరెన్సీ కొరకు సభలో పెట్టండి? దానికి చెప్పండి?

శ్రీ టి . జీవన్‌రెడ్డి:– ఇ . సేవా కేంద్రాలు చూస్తే, ఒక రంగుల కలలాగా వున్నాయి . అందులో వాస్తవాలు కనిపించడం లేదు . మంత్రిగారు చెప్పినట్లు – ఇట్ ఈజ్ ఎ గుడ్ థింగ్ – 30 శాఖలను అనుసంధానం చేయడం జరిగింది . ఏ సర్వీసు వినియోగించుకుంటున్నారో వారి దగ్గర ఛార్జెస్ వసూలు చేస్తున్నాంటున్నారు . బాగానే వుంది . ఎట్లా మెయిన్‌టెయిన్ చేస్తున్నారు . ఇన్‌డైరెక్టుగా మీరు 30 డిపార్టుమెంట్ల నుంచి సర్వీసు ఛార్జెస్ తీసుకుంటున్నారు . అంటె, 30 శాఖల నుంచి వచ్చే ఆదాయం ఎంత? అట్లా కాకుండా శాఖల నుండి సర్వీసు ఛార్జెస్ తీసుకోవడం కాకుండా, ఇ .సేవా కేంద్రాలను ఎవరు అయితే వినియోగించుకుంటున్నారో వారి దగ్గర సర్వీసు ఛార్జెస్ వసూలు చేయండి? ఏమైంది అంటె, ఇ . సేవా కేంద్రాలను ఉపయోగించుకున్నా, ఉపయోగించుకోకున్నా మీరు వినియోగదారుని మీద భారం వేస్తున్నారు . సర్వీసు సెంటర్సును వారే క్లోజ్ చేసుకుంటున్నారని అంటున్నారు . ఇది తప్పు . ఆ ఆఫీసులు వినియోగదారులకు చాలా దగ్గరగా వున్నాయి . అలాంటప్పుడు ఇ . సేవా కేంద్రాలకు ఎందుకు వస్తారు? మీరు ఇ . సేవా కేంద్రాలను ఎవరు అయితే వినియోగించుకుంటారో వారి మీద భారం వేయండి అంతేగాని, హోల్ సేల్ వ్యాపారం చేయకండి? ప్రజలపై భారం పడుతుంది . Sir, with regard to payment to private operators, the Government is letting out the same to private operators by entering into an agreement. He is not paying, whatever it may be five or ten thousand. It is a breach of contract. The Government canenforce upon the contractor to make the whole payment.

శ్రీ బి . గోపాలకృష్ణారెడ్డి :– గతంలో కూడా మైసూరారెడ్డిగారు దీనిపై 304 నిబంధన కింద నోటీసు ఇచ్చారు . డిస్కషన్‌కు రాలేదు. మీకు తెలుసు . ఇది, వివిధ డిపార్టుమెంట్లలో వారు ఈ కంప్యూటీకరణపై ఏ విధంగా చేయాలని నిర్ణయం తీసుకుంటారు . దానిని ఏవిధంగా టెండరు పిలువాలి? ఏవిధంగా వారితో ఎగ్రిమెంటు చేసుకోవాలి అనేదానికి ఒక టెక్నికల్‌గా ఆంధ్రప్రదేశ్ టెక్నాలజీ సర్వీసెస్ అని వుంది . వారి దగ్గర అడ్వయిజ్ తీసుసకుని ఆ నిర్ణయం మేరకు చేస్తుంటారు . It is a big subject. It is difficult to go into details such as partnerships, quotations, how

they have given, how the rates have been fixed, how the PPAs have been entered into etc. అది తప్పకుండా సభ్యులకు ఇవ్వాలని చెప్పుతాము . శ్రీ జీవన్‌రెడ్డిగారు మాట్లాడుతూ, వినియోగదారులపై భారం వేయకూడదని చెప్పుతున్నారు .

శ్రీ టి . జీవన్ రెడ్డి :- ఇ . సేవా కేంద్రాలను ఎవరు ఉపయోగించుకుంటారో వారిపై వేయండి?

శ్రీ బి . గోపాలకృష్ణారెడ్డి :- వినియోగదారునిపై వేయకూడదని ఆర్గ్యుమెంటు చేస్తున్నారు . గవర్నమెంటు వినియోగదారుపై వేయాలని తలచడం లెదు . ఎవరు అయితే బెనిఫిట్ అవుతున్నారో .... రైల్వేస్‌గాని , సినిమా వారు గాని, కావచ్చు . వారే పే చేస్తారు .

SRI T. JEEVAN REDDY : Sir, the Minister is misleading the House. Please verify the records. ఆ డబ్బు ఎవరిది అండి .

శ్రీ బి . గోపాలకృష్ణారెడ్డి :- ఈ సందర్భంగా గౌరవసభ్యులకు రెక్వెస్టు చేసేది ఏమిటంటె, ఫస్టు అక్కడికి వారు పోవాలి . చూడాలి . జీవన్‌రెడ్డిగారు ఎప్పుడు అయినా విజిట్ చేశారా? అక్కడ సర్వీసు ఎట్లా వుంది చూడండి? అక్కడ ప్రజలతో ఇంటర్‌యాక్టు కావాలి . విషయాలు తెలుసుకోకుండా మాట్లాడుతున్నారు . ఇక్కడే అన్ని తీసుకోవచ్చు . ఆర్‌టిసి టికెట్టు తీసుకోవచ్చు . పాసుపోర్టు తీసుకోవచ్చు . It is their option. People are ready to come to E-Seva Centres. విధంగా పోతున్నారు . లాండు రికార్డ్సుకు సంబంధించి సర్వీసెస్ తీసుకెళ్లాలని అందరు అడుగుతున్నారు . ఏ విధంగా గ్రామస్థాయికి, మండలస్థాయికి తీసుకెళ్లాలో ఆలోచిస్తున్నాము .

మ. 12.30

ఒ.ఎల్.టి. ప్రాజెక్ట్ ద్వారా అందరికీ విస్తరించాలని ఉంది. కొన్నిటిలో అ విధంగా వినియోగదారుల నుంచి తీసుకునేట్లు చేస్తాము. గౌ. సభ్యులు కూడా చూడమని కోరుతున్నాను. వారి సలహాలు తీసుకుని చేస్తాము. శాలరీస్ విషయంలో ప్రభుత్వపరంగా ఏ రకంగా డెసిషన్ తీసుకోవాలో తప్పకుండా తీసుకుంటాము.

## 2003-04 వ సంవత్సరమునకు వార్షిక ఆదాయ, వ్యయ పట్టిక (బడ్జెట్)

డిమాండ్స్‌పై చర్చ

| | | |
|---|---|---|
| అభ్యర్థన నెం. **XXX (30)** | – | సహకారం |
| అభ్యర్థన నెం. **XXVII (27)** | – | వ్యవసాయం |
| అభ్యర్థన నెం. **XXXVIII (38)** | – | పౌర సరఫరాల నిర్వహణ |
| అభ్యర్థన నెం. **XXVIII (28)** | – | పశుసంవర్ధన, మత్స్యాగారము |

డా. జి. చిన్నారెడ్డిః అధ్యక్షా, అగ్రికల్చర్, యానిమల్ హజ్బెంబరీ, కోఆపరేషన్, సివిల్ సప్లయిస్ అడ్మినిస్ట్రేషన్ , ఫిషరీస్‌లకు సబంధించి డిమాండ్స్ మీద మాట్లాడేందుకు నాకు అవకాశం ఇచ్చినందుకు తమరికి ధన్యవాదాలు తెలియచేస్తున్నాను.

ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యంగా వ్యవసాయక రాష్ట్రము. దాదాపు రాష్ట్రంలో ఉండేటటువంటి 70 శాతం జనాభా వ్యవసాయం మీద ప్రత్యక్షంగా కానీ పరోక్షంగా కానీ ఆధారపడుతున్నారు. మన రాష్ట్రంలో రాష్ట్ర జి.డి.పికి వ్యవసాయం 30 శాతం కంట్రిబ్యూట్

చేస్తుంది. కానీ ఈ నాడు వ్యవసాయ రంగం తీవ్రమైన సంక్షోభంలో ఉంది. Agriculture is at the cross roads in Andhra Pradesh State. మనకు స్వాతంత్ర్యం వచ్చిన తరువాత, ఆ రోజులలో మనకు సరిపోయినన్ని తిండిగింజలు లేకపోవడం వల్ల పిఎల్-480 అనే స్కీము కింద అమెరికా వంటి దేశం తిండి గింజలు మనకు వస్తే, మనం కరవుకాటకాలను ఎదుర్కున్నాము. కానీ ఆ నాడు గల ప్రభుత్వం ముఖ్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం తిండి గింజలలో స్వయం సమృద్ధి సాధించుకోకపోతే ఏ దేశం నిలబడలేదు అనేటటువంటి ఒక సదుద్దేశంతో వ్యవసాయానికి కావలసిన అన్ని వసతులను కల్పించడానికి తక్షణ ప్రాధాన్యత ఆ రోజున ఇవ్వడం జరిగింది. వ్యవసాయానికి కావలసిన నీటి వసతి, కరెంటు వసతి, తక్షణ ప్రాధాన్యత ఉండేటటువంటి మంచి వంగడాలను రైతులకు ఇవ్వడానికి మన దేశంలో ప్రధాన పంటలయిన ఉతర భాతు దేశంలో గోధుమలు, దక్షిణభారత దేశంలో వరికి కావలసిన వంగడాలను తయారు చెయ్యడానికి ఇందిరా గాంధీ ప్రధాన మంత్రిగా ఉండగా 1960 సంవత్సరంలో హరిత విప్లవం తేవడం జరిగింది. వరి వంగడంలోపొట్టి రకం వంగడాలు కావాలి. రసాయనికి ఎరువులు వాడడం వల్ల ట్రెడిషినల్ వెరైటీస్ ఎత్తు పెరిగి పడిపోతున్నాయి. దిగుబడి తగ్గిపోతోంది. అందుకే చైనా, జపాన్ నుంచి వంగి వంగడాల జీన్స్ ఇంపోర్ట్ చేసుకుని, అంతర్జాతీయ వంగడాల బ్రీడ్ ద్వారా ఆ జీన్‌కి జోడించి, హైబ్రీడ్‌లో ఇంపార్టెంట్ వెరయిటీస్ తయారుచేసుకున్నాము. వాటి ద్వారా వరిలో గ్రీన్ రెవెల్యూషన్ చూస్తున్నాము. సరిపోయినుత ధాన్యం నిలువలు చేసుకున్నాము. ఉత్తర భారత దేశంలో గోధుమలకు కావలసిన వెరైటీస్‌కు మెక్సికో నుంచి నార్మన్ ఇ. బోర్లాగ్ అనే నోబుల్ లారెట్ సాధించిన వంగడాలను భారత దేశానికి దిగుమతి చేసుకున్నాము. వాటి ద్వారా గ్రీన్ రెవెల్యూషన్ తెచ్చి, గోధుమలలో కూడా సెల్ఫ్ సఫిషియెన్సీని సాధించాము. దక్షిణ భారతదేశానికి చెందిన గొప్ప శాస్త్రవేత్త ఎం.ఎస్. స్వామినాథన్ కలర్ ఇన్‌ఫిరియారిటీ గోధుమలు ఉంటే, మిటేషన్ బ్రీడింగ్‌తో కలర్ మార్చి, కన్‌స్యూమర్‌కి, రైతులకు నచ్చే విధంగా చేసి, హరిత విప్లవానికి కారకులయినారు. ప్రకృతి వైపరీత్యాలు చూస్తున్నాము. కరవుకాటకాలు వస్తున్నాయి. కరెంటు ఇబ్బందులు చూస్తున్నాము. ఎరువుల సరఫరా సరిగ్గా జరపడం లేదు. పురుగు మందుల సరఫరా సరిగ్గా లేదు. ఇవన్నీ సరిగ్గా ఉన్నా రైతు కష్టపడి, చెమటోడ్చి, పంట పండిస్తే, ఆ పంటకు గిట్టుబాటు ధర రాని పరిస్థితి ఉంది. వ్యవసాయం రంగంలో పెట్టుబడులు బాగా పెరుగుతున్నాయి. కానీ రైతుకు వచ్చే దిగుబడి అమ్ముకుంటే, రైతు పెట్టిన పెట్టుబడికి సరిపోక, కుటుంబాలను పోషించుకోలేక, చేసిన అప్పులు తీర్చలేక, వడ్డీ మీద వడ్డీ కట్టలేక, ఆ బాధలు భరించలేక, రైతులు ఆత్మహత్యల పాలవుతున్నారనే విషయం మనవి చేస్తున్నాను. ఆంధ్రప్రదేశ్‌లో కమతాల విషయం చూస్తే, ఒక ఎకరం భూమి ఉన్న రైతులు 63 లక్షల మంది ఉన్నారు. 3 ఎకరాల లోపు గల రైతులు 22లక్షల 62 వేల మంది ఉన్నారు. 6 ఎకరాల లోపు గల వారు 13,95,000 మంది ఉన్నారు. 15 ఎకరాల లోపు గల రైతులు 5,63,000 మంది ఉన్నారు. ఆ విధంగా చూస్తే, ల్యాండ్ హోల్డింగ్స్ ప్రకారం 85 శాతం రైతులు చిన్న, సన్న కారు రైతులే ఉన్నారు. చిన్న, సన్న కారు రైతులను ఆదుకోవలసిన బాధ్యత, కాపాడవలసిన బాధ్యత ప్రభుత్వం మీద ఉంది. ఇటువంటి రైతులకు ప్రభుత్వం అండగా నిలబడవలసిన అవసరం ఉంది. వరదలు వచ్చినా, ప్రకృతి వైపరీత్యాలు వచ్చినా, వారికి కావలసిన సహాయం చేసి, రైతులు నిలబడే విధంగా ప్రభుత్వం సహకారం ఇచ్చి, వ్యవసాయంలో 1960 ప్రాంతాలలో అభివృద్ధి చేశాము. అటువంటి అభివృద్ధి మళ్లీ ఒకసారి చేసే అవసరం ఉంది. లేకపోతే వ్యవసాయమే పూర్తిగా తుడిచిపెట్టుకుపోయే పరిస్థితి ఉంటుందని చెబుతున్నాను. భారత రాష్ట్రపతి అబ్దుల్ కలాం గారు ఈ మధ్యన మాట్లాడుతూ అన్నారు. ఒక సైంటిస్టుగా చెప్పారు. India needs second green revolutiion అన్నారు. మనకుండే వనరులు తరుగుతున్నాయి తప్ప పెరగడం లేదు. జనాభా పెరుగుతోంది. 100 కోట్ల పైన ఉంది. ఇంకొక 20 సంవత్సరాలలో ఈ జనాభా చైనా జనాభాను కూడా దాటుతుంది అని గణాంకాలు చెబుతున్నాయి. పర్ యూనిట్ ప్రొడక్షన్ పెంచకపోతే, మనకుండే జనాభాకు ఈ తిండి గింజలు చాలినన్ని ఇచ్చే పరిస్థితిలో లేము అనే మాట వారు చెప్పారనేది సభ దృష్టికి తెస్తున్నాను. మనకుండే వనరులు పర్ యూనిట్ ప్రొడక్షన్ తప్పకుండా పెంచవలసిన అవసరం ఉంది.

మ.12.40

ఆ పర్ యూనిట్ ప్రొడక్షన్ పెంచడానికి మనం తప్పకుండా ఈ రోజు బయో టెక్నాలజీని, జెనటిక్ ఇంజనీరింగ్‌ను వాడుకుంటేనే మనం ఈ రోజు ఉన్న ఉత్పత్తిని రెట్టింపు చేసుకోవడానికి మూడింతలు, నాలుగింతలు చేసుకోవడానికి అవకాశం

ఉంటుంది. పెరిగే జనాభాకు చాలినన్ని తిండి గింజలు ఇవ్వడానికి అవకాశం ఉంటుంది. ఈ ప్రపంచంలోనే అత్యధిక జనాభా ఉండే చైనాలో ఒకసారి చూస్తే వ్యవసాయానికి అనుకూలంగా ఉన్న భూమి ఈ రోజు 100 మిలియన్ హెక్టార్లు. అలాంటి 100 మిలియన్ హెక్టార్లలో ఈ రోజు చైనాలో 400 మిలియన్ మెట్రిక్ టన్నుల ధాన్యం పండిస్తున్నారు. భారత దేశంలో వ్యవసాయానికి అనుకూలంగా ఉన్న పొలం 147 మిలియన్ హెక్టార్లు ఉంది. ఇలాంటి 147 మిలియన్ హెక్టార్లలో పండిస్తున్న ధాన్యాలు కేవలం 200 మిలియన్ టన్నులు అన్న విషయం మనవి చేస్తున్నాను. చైనా కన్నా ఎక్కువ అనుకూలంగా ఉండే భూమి భారత దేశంలో ఉన్నా కూడా మన ఉత్పత్తి మాత్రం చైనాలో సగమే ఉంది అని చెప్పడానికి చింతిస్తున్నాను. దానికి కారణం పర్ యూనిట్ ప్రొడక్షన్ చాలా తక్కువగా ఉంది. అదే కనుక మన ఆంధ్ర ప్రదేశ్‌లో చూసుకుంటే వ్యవసాయం మనం పండిస్తున్న విస్తీర్ణం యావరేజ్ 135 లక్షల హెక్టార్లు మాత్రమే ఉంది. 135 లక్షల హెక్టార్లలో మనం పండిస్తున్నా ఈ రోజు తిండి గింజలు 160 లక్షల టన్నుల మాత్రమే మనం పండించగలుగుతున్నాము. మనకు వ్యవసాయానికి అనుకూలంగా ఉండే పొలంలో 40 శాతానికి మాత్రమే సాగునీరు అందించగలుగుతున్నాము. మన రాష్ట్రంలో రెండు గొప్ప జీవ నదులు ఎన్నో ఉప నదులు ఉన్నాయి. మనకు స్వతంత్రం వచ్చి దాదాపు 55 సంవత్సరాలు అయింది. అయినా కూడా నదులలో ఉండే నీటిని సద్వినియోగం చేసుకోలేకపోతున్నాము. రైతుకు కావలసిన సాగునీరు పూర్తి స్థాయిలో ఇవ్వలేకపోతున్నాము. రైతుకు కావలసిన పూర్తి స్థాయిలో కరెంటు కూడా ఇవ్వలేకపోతున్నాము. అలాగే 40 శాతం పొలానికి మాత్రమే సాగు నీరు అందే పరిస్థితి వస్తున్నది. మిగతా 60 శాతం పొలం మెట్ట సేద్యంగా ఈ రోజు రైతులు చేయడం జరుగుతున్నది. ఒకసారి చూస్తే ఎక్కడైతే రైతుకు సాగు నీరు అందిస్తున్నామో అక్కడ రైతు గొప్ప ఎత్తున బాగు పడడం చూస్తున్నాము. అధిక శాతం తిండి గింజలు పండిస్తున్న విషయం చూస్తున్నాము. కాని అత్యధిక భాగం 60 శాతం మెట్ట సేద్యం చేస్తున్నారు. రైతులు తెలంగాణా కాని రాయలసీమ కాని కోస్తా ఆంధ్రలో ఉన్న మెట్ట ప్రాంతాలు వర్షం పైన ఆధార పడి ఈ రోజు వ్యవసాయం చేస్తున్న రైతు పరిస్థితి చూస్తే చాలా దయనీయంగా ఉందన్న విషయం తమరి ద్వారా మనవి చేస్తున్నాను. ఎందుకంటే మనకు వర్షం ఉంటేనే వ్యవసాయం. అలాంటిది వర్షాలు ప్రతి సంవత్సరం తక్కువ పడుతున్నాయి. దీనికి ప్రధాన కారణం మనకు వర్షాలు ఎక్కువగా రావడానికి మేఘాలను ఆకర్షించడానికి ఉపయోగపడే చెట్ల శాతం చాలా పెద్ద ఎత్తున తరిగి పోతున్నాయి. మనకు ఈ రోజు ఈ వాతావరణ సమతుల్యం ఉండడానికి భూభాగంలో కనీసం 33 శాతం అడవులతో కప్పబడి ఉండాలి. అలాంటి అడవులు మన రాష్ట్రంలో కేవలం 18 శాతం మించి లేవు. 18 శాతం ఉన్న అడవులను 33 శాతానికి పెంచకపోతే కరవు కాటకాలు తప్పవు అన్న విషయం తెలియజేస్తున్నాను. కనుక 33 శాతం అడవులను పెంచడానికి పెద్ద ఎత్తున చెట్లు పెంచవలసిన అవసరం ఉంది. ఫారెస్టు డిపార్టుమెంటు తరఫున చెట్లు నాటడానికి ప్రపంచ బ్యాంకు నుంచి అప్పు తెచ్చుకుంటున్నాము. వందలాది కోట్ల రూపాయలు అప్పు తెచ్చుకుంటున్నాము. కాని చెట్లు విస్తీర్ణం, అడవుల శాతం పెరగడం లేదు అని లెక్కలలో కనపడుతున్నది. అందుకని ఈ డబ్బు దుర్వినియోగం అవుతున్నది. ఏ మాత్రం అడవుల శాతం పెంచడానికి ఉపయోగపడడం లేదు.

ఇజ్రాయిల్‌లో చాలా గొప్ప ఎత్తున ఆ ప్రాంతంలో ఉన్న వ్యవసాయానికి అనుకూలంగా లేని పొలాలలో కొండలపైన వర్షా కాలానికి మొదలు హెలికాప్టర్ల ద్వారా పెద్ద ఎత్తున సీడ్స్ బ్రాడ్‌కాస్ట్ చేస్తున్నారు. చెట్లకు సంబంధించిన విత్తనాలు హెలికాప్టర్ల ద్వారా చల్లుతున్నారు. వర్షాలు పడగానే విత్తనాలు మొలకెత్తి అడవులు అవుతున్నాయి. గౌరవ ముఖ్యమంత్రి గారు హెలికాప్టర్ లో ఆంధ్ర ప్రదేశ్ మొత్తం అన్ని జిల్లాలు విపరీతంగా తిరుగుతున్నారు. వారి వెనుక ఫారెస్టు డిపార్టుమెంట్ అధికారిని వెంట కూర్చో పెట్టుకుని విత్తనాలు చల్లుకుంటూ పోతే పెద్ద ఎత్తున చెట్లు పెరగడానికి అవకాశం ఉంటుంది. అడవులు పెరగడానికి అవకాశం ఉంటుంది. ప్రపంచ బ్యాంకు నుంచి తెచ్చిన అప్పు సద్వినియోగం కావడానికి అవకాశం ఉంటుంది. చెట్ల శాతం, అడవుల శాతం 33 శాతం అధిగమించాలంటే ఈ అడవుల పెంపకం చాలా అవసరం. 60 శాతం మెట్ట ప్రాంతంలో వర్షం పైన అధార పడి పని చేస్తున్న రైతుల పైన ప్రభుత్వం ఎక్కువ దృష్టి పెట్టవలసిన అవసరం ఉంది. ఒకసారి గమనిస్తే ఈ మధ్య జరిగిన రైతు ఆత్మహత్యలు ఎక్కడ చూసినా కాని – నేను ఆత్మహత్యలు అంటే అవతలి పక్క వారు ఒప్పుకోరు. కాని వాస్తవాన్ని ఒప్పుకోవలసిన అవసరం ఉంది. రైతు ఆత్మహత్యలు ఎక్కువ మెట్ట సేద్యం చేస్తున్న రైతులే దానికి పాల్పడుతున్నారు. వ్యసాయం మెట్ట ప్రాంతాలలో గ్యాంబ్లింగ్

అయిపోయింది. వర్షం వస్తుంది అనే ఆశతో, కుటుంబాన్ని పోషించుకోవాలనే ఆశతో ఎక్కడ పడితే అక్కడ అప్పు తెచ్చి, చాలా పెద్ద ఎత్తున పెట్టుబడులు పెట్టి రైతు వ్యవసాయం చేస్తున్నాడు. తొలకరి వర్షాలు బాగా ఉన్నప్పుడు విత్తనం వేయడం, తరువాత వర్షాలు లేక లాంగ్ డ్రై స్పెల్స్ రావడం వల్ల ఆ పంటను నష్టపోయి పెట్టిన పెట్టుబడులు ఇంటికి రాక, వడ్డీ, చక్రవడ్డీలు కట్టలేక అప్పులు తీర్చలేక అప్పు ఇచ్చిన ఆసామి పెట్టే బాధలు, అవమానాలు పడలేక రైతు ఆత్మహత్యకు పాల్పడుతున్నాడు. 60 డ్రై ల్యాండ్ ఫార్మర్ ఎవరైతే ఉన్నారో వారికి ఎక్కువగా హార్టీ కల్చర్ పైన ఎక్కువ శ్రద్ధ వహిస్తేనే బాగుంటుంది. ఈ రోజున డ్రై ల్యాండ్ హార్టికల్చర్ వల్ల రెండు లాభాలు ఉన్నాయి. ఒకటి. రైతుకు అస్యూర్డ్ ఇన్‌కమ్ ఇవ్వగలుగుతాము. రెండవది – చెట్ల శాతం పెంచడానికి ఎంతో అవకాశం ఉంటుంది. ఈ నాడు మన అదృష్టం కొద్దీ మన ఆంధ్రప్రదేశ్‌లోనే హైదరాబాదు దగ్గర హయ్యత్‌నగర్ ప్రాంతంలో భారత దేశానికి Central Research Institute for Dry Land Agriculture ఉంది. ఈ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ ఫర్ డ్రై ల్యాండ్ ను మనం పూర్తిగా సద్వినియోగం చేసుకోవలసిన అవసరం ఉంది. అందుకని డ్రై ల్యాండ్ హార్టికల్చర్, రెగ్యులర్ హార్టికల్చర్ కాని మనం పెద్ద ఎత్తున పాప్యులరైజ్ చేయవలసిన అవసరం ఉంది.

అదే విధంగా మెట్ట సేద్యం విషయం కూడా వర్షం పైన ఆధార పడి వ్యవసాయం చేస్తున్న రైతు కేవలం కేవలం భూమి పైనే ఆధారపడకుండా ఇంటెన్సివ్ అగ్రికల్చర్‌ను ప్రోత్సహించవలసిన అవసరం ఉంది. ఇంటెన్సివ్ అగ్రికల్చర్ అంటే కేవలం పొలం పైన కాకుండా రైతు అగ్రికల్చర్ ఎలైడ్ యాక్టివిటీ పెట్టుకోవాలి. డైరీ కాని, గొర్రెల పెంపకం కాని, కోళ్ల పెంపకం కాని ఇలాంటివి రైతును పెట్టుకోమని ప్రోత్సహిస్తే బాగుంటుంది. ఏదైతే పోయిన సంవత్సరం, ఈ సంవత్సరం పెద్ద ఎత్తున వర్షాలు లేక కరవు వచ్చి ఇబ్బందులు పడుతున్నారు. ఇలాంటి కరవు వచ్చినప్పుడు వర్షాలు లేకపోయినా పంట పండకపోయినా రైతు పొలం మీదే ఆధార పడకుండా అదనంగా అతనికి రెండు గేదెలు ఉన్నా, 5, 6 మేకలు, గొర్రెలు ఉన్నా , 10, 20 కోళ్లు ఉన్నా వాటి పై వచ్చే ఆదాయంతో బతకడానికి అవకాశం ఉంటుంది.

మనం ఇంతకు ముందు మాట్లాడుకున్నట్లు మనకు ల్యాండ్ హోల్డర్స్ ప్రకారం 85 శాతం మంది సన్నకారు, చిన్నకారు రైతులే అన్న విషయం కూడా సభ దృష్టికి తీసుకు వస్తున్నాను. ఇలాటి ఇంటెన్సివ్ విషయంలో రైతును ప్రోత్సహిస్తే ఏ రైతూ ఊర్లు వదిలి, ఇళ్లు వదిలి ఇంకో ప్రాంతానికి కూలీ పనికి వలస పోవలసిన అవసరం ఉండదు. మనకు 40 శాతం సాగునీరు మొత్తం రాష్ట్రం మీద సరాసరి అనుకుంటున్నాము. కానీ మహబూబ్‌నగర్ జిల్లా పరిస్థితి చూస్తే కేవలం 10 శాతం పొలానికి కూడా సాగునీరు అందే పరిస్థితి లేదు.

మ.12.50

అందుకని 90 శాతం మెట్ట వ్యవసాయం మీద ఆధారపడిన మహబూబ్‌నగర్ జిల్లా రైతులు పోయిన సంవత్సరం, ఈ సంవత్సరం వచ్చిన కరువు కారణంగా ఇళ్లకు తాళాలు వేసుకుని వెళ్లే పరిస్థితి, పిల్లలను, వృద్ధులను వొదిలిపెట్టి వయసులో వున్న భార్యాభర్తలు పొట్ట చేతపట్టుకొని, సంవత్సరంలో ఆరు నెలలు ఊరు, ఇల్లు వదిలి బ్రతికే పరిస్థితి ఏర్పడింది. ఇటువంటి రైతును ఆదుకోవడం కోసం వ్యవసాయానికి అనుబంధంగా వున్న డైరీ, షీప్ రేరింగ్, పౌల్ట్రీ మొదలైన వాటిలో అవకాశం యిచ్చి సహాయం చేయాలి. ఈనాడు డిఆర్‌డిఏ కానివ్వండి, కన్వర్జెంట్ స్కీమ్ ద్వారా కానివ్వండి, ప్రభుత్వ సబ్సిడీ స్కీమ్స్ ద్వారా, యస్‌సి, బిసి కార్పొరేషన్స్‌ను కోఆర్డినేట్ చేసి , కన్వర్ట్ చేసి యింప్లిమెంట్ చేయడం జరుగుతోంది. రైతును ప్రోత్సహించే ప్రయత్నం చేయవలసిన అవసరం వుంది.

ఈనాడు డ్రైల్యాండ్ ఎగ్రికల్చర్‌లో రూపొందించిన మిశ్రమ పంట విధానం వుంది. ఏ పంటవేసుకున్నా ఒక పంట చాలా తక్కువ లోతుకు వేర్లు పోయే పంట, దానితోబాటు మిక్స్డ్ క్రాప్‌లో లోతుకు వేర్లు పోయే పంట వేసుకుంటే రైతుకు లాభమని చెప్పడం జరుగుతోంది. మనకు తక్కువ వర్షపాతం వున్నప్పుడు లోపలికి ఎక్కువగా వేర్లు పోయే పంటలు వేసుకుంటే కొంతవరకు

పంట నిలదొక్కుకొనే అవకాశం వుంది. అందువల్ల మిక్స్డ్ క్రాప్ విధానం పెద్ద ఎత్తున ప్రోత్సహించవలసిన అవసరం వుంది. ఈనాడు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో చంద్రబాబునాయుడు గారు ముఖ్యమంత్రి అయిన తరువాత 1996 జూన్ మధ్యలో వ్యవసాయం పైన ఒక శ్వేతపత్రం విడుదల చేశారు. ఆ తరువాత 1998 జూన్‌లో వ్యవసాయ ప్రణాళిక పేరుతో మరొక పత్రం రిలీజ్ చేశారు. 1990 నవంబర్‌లో వ్యవసాయానికి సంబంధించిన కార్యాచరణ పత్రం విడుదల చేశారు. 2000 జూన్‌లో వ్యవసాయ విధానం పైన పత్రం, 2001 లో వైట్ పేపర్‌ను స్ట్రాటజీ పేపర్‌గా రిలీజ్‌చేయడం జరిగిందనే విషయం సవినయంగా మనవి చేస్తున్నాను. ఈనాడు వ్యవసాయ రంగం ఆంధ్రప్రదేశ్‌లో ముందుకు పోయే పరిస్థితి కనబడడం లేదనే విషయం మనవి చేస్తున్నాను. వ్యవసాయ కేటాయింపులు మనకు సంవత్సరానికి, సంవత్సరానికి తగ్గుతున్నాయి. ఇది ఏమాత్రం ప్రాధాన్యం లేని విషయంగా ప్రభుత్వం గుర్తించడం జరుగుతోంది.

ఉత్పత్తి విషయం మనం చూసినప్పుడు, వర్షాలు బాగా వున్నప్పుడు ఉత్పత్తి టార్గెట్స్‌ను రీచ్ అవుతున్నాము. వర్షాలు సరిగా లేనప్పుడు ఉత్పత్తి లక్ష్యాలను రీచ్ కాలేకపోతున్నామనే విషయం సవినయంగా తెలియజేస్తున్నాను. వ్యవసాయ శాఖ ఎంత అధ్వాన్నంగా పని చేస్తున్నదంటే వ్యవసాయ అధికారులు, మల్టీ పర్పస్ ఎక్స్‌టెన్షన్ ఆఫీసర్స్ , అసిస్టెంట్ డైరెక్టర్స్, డెప్యూటీ డైరెక్టర్స్, జాయింట్ డైరెక్టర్స్ ఆఫ్ అగ్రికల్చర్ అన్ని పోస్టులు ఈ రాష్ట్రంలో చాలినన్ని లేకుండా వుండడం చూస్తున్నాము. అదేవిధంగా మిగతా రాష్ట్రాలతో పోల్చినప్పుడు మనకు సాగుకు అనుకూలంగే వుండేటటువంటి భూమి విస్తీర్ణం 106.10 లక్షల హెక్టార్లు. ఇక్కడ వ్యవసాయ అధికార్ల సంఖ్య 2070. అదే విధంగా సబ్ అసిస్టెంట్స్ సంఖ్య 4312. మహరాష్ట్రలో సాగుకు అనుకూలంగా వున్న భూమి విస్తీర్ణం 120 . 21 లక్షల ఎకరాలు. వ్యవసాయ అధికారుల సంఖ్య శాంక్షన్డ్ స్ట్రెంగ్త్ 5910 అధ్యక్షా. సబ్ అసిస్టెంట్స్ సంఖ్య 12,110 . కర్నాటకలో భూ విస్తీర్ణం మనతోబాటుగా వుంది. విస్తీర్ణం 107 . 90 లక్షల హెక్టార్లు వుంటే, వ్యవసాయాధికార్ల శాంక్షన్డ్ స్ట్రెంగ్త్ 3101. మనకు 2070 వుంది. కర్నాటకలో సబ్ అసిస్టెంట్స్ 4,853 మంది వున్నారనే విషయం సవినయంగా మనవి చేస్తున్నాను. మన దగ్గర అగ్రికల్చరల్ ఆఫీసర్స్ తక్కువగా వున్నారని ఒకవైపు అనుకుంటూ వుంటే, యింకా 700 పోస్టులు ఖాళీలు వున్నాయి. సబ్ అసిస్టెంట్స్ విషయంలో 1000 ఖాళీలు వున్నాయనే విషయం తమ ద్వారా సభ దృష్టికి తీసుకువస్తున్నాను. ఈ విషయాలను దృష్టిలో పెట్టుకొని , వ్యవసాయానికి అత్యధిక ప్రాధాన్యత యిచ్చి ఖాళీలను ఫిలప్ చేయకపోతే , వ్యవసాయ రంగం ఈనాడున్న పరిస్థితులను అధిగమించి ముందుకు పోలేదని తెలియజేస్తున్నాను. మన రాష్ట్రంలో 70 శాతం జనాభా వ్యవసాయ రంగం మీద ఆధారపడుతోంది. ప్రత్యక్షంగానో, పరోక్షంగానో వారు వ్యవసాయం మీద ఆధారపడి బ్రతుకుతున్నారు. గ్రామసీమలు బాగుంటేనే రాష్ట్రం ముందుకు పోతుంది. వ్యవసాయ రంగంలో ఈ పోస్టులను వెంటనే ఫిలప్ చేయవలసిన అవసరం వుంది. మనం శాసనసభలో బడ్జెట్ పాస్ చేసినప్పుడు 2070 వ్యవసాయాధికార్ల పోస్టులకు బడ్జెట్ పాస్ చేస్తాము. ఈ పోస్టులు ఫిలప్ కాకపోవడం వల్ల బడ్జెట్ మిగిలిపోయి సరండర్ చేయవలసి వస్తోంది. మేము కొత్త పోస్టులు కావాలని అడగడం లేదు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగా లేకపోవడం వల్ల కొత్త పోస్టులు యివ్వము అని రాష్ట్ర ప్రభుత్వం అనవచ్చు. ఉన్న శాంక్షన్డ్ పోస్టులను అయినా ఫిలప్ చేయండి. మన రాష్ట్రంలో 1127 మండలాలు వున్నాయి. ప్రతి మండలానికి ఒక వ్యవసాయ అధికారి వుండాలి. కాంట్రాక్ట్ బేసిస్ మీద కాకుండా రెగ్యులర్ బేసిస్ మీద ఫిలప్ చేయవలసిందిగా కోరుతున్నాను.

వ్యవసాయానికి కావలసిన మొట్టమొదటి యిన్‌పుట్ నీటివసతి. నిన్న యిరిగేషన్ పైన పూర్తి స్థాయిలో చర్చ జరిగింది. నిన్న మంత్రిగారు సమాధానం కూడా చెప్పారు. రాష్ట్రంలోని నీటివనరులను పూర్తిగా సద్వినియోగం చేసుకోవాలి. 40 శాతం వున్న నీటి పారుదల వనరులను వీలయినంత ఎక్కువ చేయాలి. మనం ఇందులో నేషనల్ ఏవరేజ్ కంటే తక్కువ వున్నాము. దాన్ని పెంచవలసిన అవసరం వుందని సవినయంగా మనవి చేస్తున్నాను.

వ్యవసాయానికి సంబంధించి విత్తనం కూడా చాలా ముఖ్యమైన యిన్‌పుట్. అటువంటి విత్తనాలను రాష్ట్రప్రభుత్వం ఏమాత్రం రైతులకు అందించే పరిస్థితిలో లేదని సవినయంగా మనవి చేస్తున్నాను. ఈ సంవత్సరం పెద్ద కరువు వచ్చింది. రేపు

2003 ఖరీఫ్‌లో, అంటే 2003 జూన్‌లో వర్షాలు పడితే రైతుకు కావలసిన విత్తనాలను ఏవిధంగా సరఫరా చేస్తారనేది కార్యాచరణ పథకం ప్రభుత్వం తయారు చేయవలసిన అవసరం వుంది. ఈ విషయం తమ ద్వారా గౌరవ వ్యవసాయ శాఖ మంత్రిగారికి తెలియజేస్తున్నాను. నేను వింటున్నది ఏమంటే వేరుశనగ విత్తనాల విషయంలో ఆయిల్ ఫెడ్ ద్వారానో, సీడ్స్ కార్పొరేషన్ ద్వారానో ఆదరాబాదరాగా విత్తనాలు కొంటాము. ఈనాడు అనంతపురం జిల్లాలో వేరుశనగ పంటను మోనో క్రాప్‌గా వేస్తున్నారు. అక్కడ వేరుశనగ తప్ప మరొక పంట వేయని పరిస్థితిని చూస్తున్నాము. పోయిన సంవత్సరం పంట ఫెయిల్యూర్, ఈ సంవత్సరం టోటల్ ఫెయిల్యూర్. అటువంటి పరిస్థితుల్లో రాష్ట్ర ప్రభుత్వం ఓపెన్ మార్కెట్ నుండి టెండర్ విధానం ద్వారా విత్తనాలను కొంటోంది. ఈనాడు గ్రౌండ్ నట్‌కు ధర చాలా ఎక్కువగా వుంది. ఖరీఫ్ రైతుకు ఆ విత్తనాలను సరఫరా చేసేటప్పుడు , ప్రభుత్వం క్వింటాల్‌కు యిచ్చే రు. 400, రు. 500 సబ్సిడీని కలిపినా , ఓపెన్ మార్కెట్‌లో విత్తనం ఏ రేటుకు దొరుకుతుందో అదే ధరకు సబ్సిడీ విత్తనం దొరుకుతోంది. రైతుకు లాభం లేదు, డిపార్ట్‌మెంట్‌కు డబ్బు ఖర్చవుతోంది. మధ్య దళారులు బాగుపడుతున్నారు. గతంలో సీడ్స్ కార్పొరేషన్ తరఫున వేరుశనగ విత్తనాలు కొనడంలో జరిగిన కుంభకోణానికి సంబంధించి ఎసిబి ఎంక్వయిరీ, విజిలెన్స్ వారి ఎంక్వయిరీ జరిగాయి. వారి రిపోర్టు నా దగ్గర వుంది. ఈనాటికీ వారిపైన తగు చర్యలు తీసుకోని విషయం తెలియజేస్తున్నాను. రైతుకు ప్రధానమైన యిన్‌పుట్ అయిన విత్తనాలలో తప్పు జరగకుండా , స్పూరియస్ విత్తనాలు కాకుండా నాణ్యమైన విత్తనాలను సరియగు క్వాంటిటీలో యివ్వడానికి ప్రభుత్వం తన బాధ్యతగా గుర్తించి సప్లయ్ చేయవలసిన అవసరం వుంది. ఈనాడు ఎగ్రికల్చర్ డిపార్ట్‌మెంట్ ఆధ్వర్యంలో 41 సీడ్ ఫార్మ్స్ వున్నాయి. వ్యవసాయ యూనివర్శిటీలో రిసెర్చ్ జరిగిన తరువాతబ్రీడర్ సీడ్ తయారు చేస్తారు. ఒక ఎగ్రికల్చరల్ సైంటిస్ట్ తన జీవిత కాలం అంతా రీసెర్చ్ చేసి , తన టెన్యూర్‌లో ఒక వంగడం రిలీజ్ చేయడం కోసం తన జీవితాన్ని ధారపోస్తే , అటువంటి సైంటిస్ట్ తయారు చేసిన బ్రీడర్ సీడ్‌ను వ్యవసాయ శాఖకు అగ్రికల్చరల్ యూనివర్శిటీ సప్లయ్ చేస్తుంది. వ్యవసాయ శాఖ వారి సీడ్ ఫార్మ్స్‌లో బెటర్ సీడ్‌ను ఉత్పత్తి చేసి దాన్ని ఫౌండేషన్ సీడ్‌గా సీడ్ కార్పొరేషన్‌కు యివ్వవలసిన అవసరం వుంది.

మ.1.00

ఆ ఫౌండేషన్ సీడ్‌కు రైతు ఎవరైతే సీడ్ కార్పొరేషన్ దగ్గర రిజిష్టర్ అయి ఉంటారో దానిని మళ్లీ ప్రొక్యూర్ చేసి రైతుకు సప్లయ్ చేయవలసిన బాధ్యత సీడ్స్ కార్పొరేషన్ పైన ఉంది. అలాంటి సీడ్ ఫారమ్స్ ఈ రాష్ట్రంలో 41 ఉంటే దానిని పెంచుకోవడం పోయి 17 సీడ్ ఫారమ్స్‌ను మిగతా డిపార్టుమెంటులకు వ్యవసాయ శాఖ డిపార్ట్‌మెంట్ హేండోవర్ చేయడం జరిగింది. ఈనాడు కేవలం 24 సీడ్ ఫారమ్స్ మిగిలి ఉన్నాయి. మనకు ఇంకా బ్రీడర్స్ సీడ్ పెంచుకోవలసిన అవసరం ఉంది. రైతులకు కావలసిన క్వాంటిటీ ఎక్కువ ఇవ్వలసిన అవసరం ఉంది. ఇలాంటి సమయంలో మనం ఉంటే సీడ్ ఫారమ్స్‌ను మిగతా డిపార్టుమెంటులకు ఇవ్వడం వ్యవసాయ శాఖకు సరైన చర్య కాదు. దాని తరువాత ఈరోజు సీడ్స్ కార్పొరేషన్ తరఫున దాదాపుగా 24 ప్రాసెసింగ్ యూనిట్స్ ఉన్నాయి. హైదరాబాదుతో కలుపుకుని 23 జిల్లాల్లో కేవలం 24 మాత్రమే సీడ్ ప్రాసెసింగ్ యూనిట్స్ ఉన్నాయి. కొన్ని జిల్లాలో రెండు, కొన్ని చోట్ల రెండు మూడు జిల్లాలకు కలిపి ఒకటి ఉంది. ఇలాంటి సీడ్ ప్రాసెసింగ్ యూనిట్స్ 24 ఉంటే 14 మూసి వేయడానికి ప్రభుత్వం జీఓ కూడా ఇవ్వడం జరిగింది. దాని తరువాత మా దగ్గర వనపర్తి లో కాని, మహబూబ్ నగర్ జిల్లాకు సంబంధించి సీడ్స్ ప్రాసెసింగ్ యూనిట్ ఉంటే దానిని క్లోజ్ చేయవద్దని పెద్ద ఎత్తున ఉద్యమాలు చేయడం జరిగింది. జానారెడ్డి గారి కాన్‌స్టిట్యూట్‌లో ఉన్న సీడ్స్ ప్రాసెసింగ్ యూనిట్ కాకుండా ఇంకో 14 సీడ్స్ ప్రాసెసింగ్ యూనిట్స్ మూసి వేయడానికి ప్రభయత్వం ప్రయత్నం చేస్తున్నది. ఇవన్నీ కూడా వరల్డ్ బ్యాంక్ నిబంధనలకు కట్టుబడి చేస్తున్నది తప్ప మరొకటి కాదు. సీజ్ చేయడానికి, మూసి వేయడానికి ప్రయత్నం చేస్తున్నది. కాని ఈ రోజు మనం ఎన్నో సీడ్స్ ప్రాసెసింగ్ యూనిట్స్ పెంచుకోవలసిన అవసరం ఉంది అని సవినయంగా మనవి చేస్తున్నాను. ఉన్న వాటిని మూసి వేయడం కాదు, సీజ్ చేయడం కాదు అవసరం అయితే ప్రతి రెవిన్యూ డివిజన్‌కు ఒకటి పెట్టవలసిన అవసరం ఉంది. ఆ విధమైన నాణ్యమైన విత్తన ఉత్పత్తిని పెంచి రైతుకు ఇవ్వడానికి ప్రయత్నం చేయాలని నేను ప్రభుత్వానికి సవినయంగా మనవి చేస్తున్నాను.

ఈ నాడు సీడ్ విలేజ్ కాన్సెప్ట్ చాలా పాతది. ఈ సీడ్ విలేజ్ కాన్సెప్ట్‌లో మీరు ఉత్పత్తి చేసే ఫౌండేషన్ సీడ్‌ను రైతుకు ఒక ఎకరానికి ఇవ్వగలిగితే ఆ ఎకరంలో రైతు ఉత్పత్తి చేసిన విత్తనాన్ని కనీసం ఆ గ్రామానికే కాకుండా మండలానికి మొత్తానికి అందజేయడానికి అవకాశం ఉంటుంది. ఈ సీడ్ విలేజ్ కాన్సెప్ట్ కూడా వ్యవసాయ అధికారికే బాధ్యత పెట్టి ఆయన గ్రామాలను ఐడెంటిఫై చేసి, ప్రోగ్రెసివ్ రైతులను ఐడెంటిఫై చేసి, వారి ద్వారా విత్తన ఉత్పత్తి చేయించి ఆ విత్తనాన్ని ఆ మండలానికి సరిపడా అందజేస్తే బాగుంటుందని సభాముఖంగా తెలియజేస్తున్నాను.

ఈ మధ్య పత్రికలలో చదివాను. ప్రపంచ దృష్టి అంతా ఏ. పి పైన ఉంది అని చెప్పడం జరిగింది. విత్తన ఉత్పత్తిలో ఏ.పి మరీ ముఖ్యంగా డ్రై ఏరియాస్ అయిన తెలంగాణా, రాయలసీమ ప్రాం తాలలో గాలిలో తేమ తక్కువగా ఉంటుంది. ఈ ప్రాంతాలలో ఉత్పత్తి చేసిన విత్తనం పాడు కాకుండా ఉండే అవకాశం ఉంటుంది. ప్రపంచ దేశాలు ఈ ప్రాంతాల పైన దృష్టి పెట్టాయని చెప్పడం జరిగింది. నిజామాబాద్, అంకాపూర్ విలేజ్ నుంచి భారత దేశంలో ఉన్న ప్రాంతాలకు విత్తనం పోతుంది. ఇలాంటి డ్రై ల్యాండ్ ప్రాంతాలు ఏవైతే ఉన్నాయో, ఎక్కడైతే నీటి వసతి ఉన్నదో ఆ ప్రాంతాలను వ్యవసాయ అధికారుల ద్వారా, యూనివర్శిటీ ప్రొఫసర్ల ద్వారా, సైంటిస్టుల ద్వారా నాణ్యమైన విత్తనాన్ని ఉత్పత్తి చేసినట్లయితే రైతులకు లాభం ఉంటుంది. దేశానికి మొత్తం కూడా విత్తనం ఉత్పత్తి చేయడానికి అవకాశం ఉంటుంది. ఈ విత్తనాల ఉత్పత్తి విషయంలో మాత్రం ప్రభుత్వం చాలా కఠినంగా వ్యవహరించవలసిన అవసరం ఉంది. విత్తన నాణ్యతను పరీక్షించే సీడ్ టెస్టింగ్ ల్యాబ్స్ కూడా కేవలం మూడే మన రాష్ట్రంలో ఉన్నాయి. వీటికి సరైన స్టాఫ్ లేరు. జాప్యం చేయకుండా నిర్లక్ష్యం లేకుండా కావలసిన స్టాఫ్‌ను తీసుకోవలసిన అవసరం ఉంది. మనకు విత్తనం తరువాత కావలసినది ఎరువులు. ఎరువులు ఈ రోజు ధరలు విపరీతంగా పెరిగిపోతున్నాయి. ఈ మధ్య కేంద్ర బడ్జెటు వచ్చిన తరువాత మళ్లీ ఎరువుల ధరలు పెరిగిపోతున్నాయని పేపర్లలో చదవడం జరిగింది. యూరియా మీద బస్తాకు రు.12.00 లు, కాంప్లెక్స్ ఎరువుల మీద ధర పెరుగుతుందని పేపర్లలో చూడడం జరిగింది. తరువాత కేంద్ర ఆర్థిక శాఖా మంత్రి గారు పెంచిన ధరలను వాపస్ తీసుకుంటున్నామని చెప్పి చెప్పడం జరిగింది. ఎరువుల ధరలు పెరిగినట్లయితే రైతుకు అందుబాటులో లేకుండా పోతాయి. ఈ రోజు ఎరువుల విషయంలో సబ్సిడీ ఇవ్వవద్దు అన్న ఆలోచన చేయడం రైతు వ్యతిరేక చర్య అని మనవి చేస్తున్నాను. ఆ రోజు పి. వి. నర్సింహారావు గారు ప్రధాన మంత్రిగా ఉన్నప్పుడు బలరామ్ ఝక్కర్ గారు అగ్రికల్చర్ మినిష్టర్‌గా ఉన్నప్పుడు ఒకేసారి రు.5000 లు సబ్సిడీ విత్‌డ్రా చేస్తే రైతు అభిమానిగా పార్టీలో ఉన్నా కూడా బాధపడడం జరిగింది. నాలాగా ఎందరో బాధ పడ్డారు. ఇది సరైన చర్య కాదని చెప్పడం కూడా జరిగింది. అందుకని ఎరువుల పై ఇచ్చే సబ్సిడీ పెంచవలసిన అవసరం ఉంది. రైతును ఆదుకోవలసిన అవసరం ఉంది. కరవులో ఉండే రైతు పైన ఈనాడు ఎరువుల ధరలను పెంచుతూ పోతే కూడా ఆ భారం మోసే పరిస్థితి లేదు. ఎరువుల సబ్సిడీ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం వీలైతే ఎక్కువ సబ్సిడీ ఇవ్వడానికి ప్రయత్నం చేయాలి. అది కూడా సకాలంలో అందజేయాలి. అదే విధంగా ఎరువుల నాణ్యత, ఫెర్టిలైజర్స్ టెస్టింగ్ ల్యాబ్స్ సమర్థవంతంగా పని చేసే మాదిరిగా ప్రయత్నం చేయాలి. తప్పు చేస్తే కఠిన శిక్ష ఉండాలి. అదే విధంగా పురుగుల మందుల విషయంలో కూడా భారత దేశంలోనే అత్యధికంగా పురుగు మందులు వాడుతున్న రాష్ట్రం మన ఆంధ్ర ప్రదేశ్. దానిని తగ్గించడానికి వ్యవసాయ శాఖా మాత్యులు అనేక పర్యాయాలు చెప్పడం జరిగింది. అవి చాలా వరకు తగ్గించవలసిన అవసరం ఉంది. అలాంటి పురుగుల మందులు గుంటూరు, కృష్ణా జిల్లాల్లో ఎక్కువగా వాడతారు. అక్కడ నకిలీ మందులు, స్పూరియస్ మందులు వాడడం జరిగింది. మెట్ట ప్రాంతాలలో పత్తి, పొగాకు, మిర్చి పంటల పైన పురుగుల మందులు ఎక్కువగా వాడుతున్నారు. దానిపైన ఎక్కువ ఇన్వెస్ట్ చేయడం జరుగుతున్నది. ముఖ్యంగా తెలంగాణా ప్రాంతంలో వరంగల్‌లో ఈ రైతుల ఆత్మహత్యలు ఎక్కువగా ఉన్నాయి. అక్కడ దీనికి కారణం ఏమిటీ అని చూస్తే షావు కారు దగ్గరకు అప్పుకు వెళ్లినప్పుడు ఆయన డబ్బు రూపంలో కాకుండా వ్యవసాయానికి కావలసిన ఇన్‌పుట్స్ విత్తనాలు కాని, స్పూరియస్ మందులు కాని సప్లయ్ చేస్తున్నాడు. అందువల్ల రైతులు మోసపోతున్నారు. కొన్నిసార్లు రైతు విసిగి వేసారి వ్యవసాయం చేయలేక తెచ్చిన పురుగుమందు తాగి చనిపోవడానికి ప్రయత్నించినా అతను చనిపోలేకపోతున్నాడు. ఆ పురుగుల మందుల డబ్బాలో పురుగులు పట్టి తీసుకు వచ్చి వేసినా ఆ

పురుగులు కూడా చనిపోవడం లేదు. అందుచేత పురుగుల మందులు టెస్ట్ చేసే ల్యాబరేటరీస్ సమర్థవంతంగా పని చేయడానికి తప్పకుండా ప్రయత్నం చేయవలసిన అవసరం ఉంది.

దాని తరువాత విషయానికి వస్తే ఇది కాకుండా రైతు పంట పండించిన తరువాత ఈనాడు మార్కెటింగ్ ముఖ్యమైనది. ధాన్యం మార్కెట్‌కు తీసుకు పోతే గవర్నమెంటాఫ్ ఇండియా ఏదైతే అగ్రికల్చర్‌లో కాస్ట్ అండ్ ప్రైస్ కమీషన్ వారు డిక్లేర్ చేసిన మినిమమ్ సపోర్ట్ కూడా రైతుకు రాని పరిస్థితి ఉంది. ఇది చాలా విచిత్రకరమైన పరిస్థితి. ఈ సంవత్సరం ధరలు ఉన్నాయి. కారణం ఈ సంవత్సరం ఉత్పత్తి చాలా తక్కువగా ఉంది. ఉత్పత్తి ఎక్కువగా ఉన్నప్పుడు రైతుకు కనీస మద్దతు ధర ప్రభుత్వం ప్రకటించినా ఆ ధర రాని పరిస్థితి చూస్తున్నాము. దీని వల్ల వ్యవసాయం ఏ మాత్రం గిట్టుబాటు కావడం లేదని రైతు ఆవేదన చెందుతున్నాడు. ప్రభుత్వం యొక్క ప్రధాన విధిగా ఏదైతే పంట వేస్తున్నామో సీజన్‌లో ప్రభుత్వం మార్కెట్ లో మద్దతు ధర ఇప్పించే విధంగా పెద్ద ఎత్తున గట్టిగా ప్రయత్నం చేయాలని కోరుతున్నాను.
మ.1.10

నేను కోరేది, అగ్రికల్చర్ కాస్ట్ అండ్ ప్రైస్ కమిషన్ ఏదైతే ఉందో అది ఇన్‌పుట్స్ కాస్ట్ గాని, పంటకు కావలసిన పెట్టుబడి గాని, శాస్త్రీయంగా విశ్లేషించడం లేదు. వాళ్లు నిర్ణయించిన ధర చాలా తగ్గించింది. ఎవరో కొందరు ఉన్నతాధికారులు వ్యవసాయం అన్నా, పొలం అన్నా, పంట అన్నా తెలియని వాళ్లు ఢిల్లీలో ఏ.సి. రూముల్లో కూర్చుని పంటలకు ధరలు నిర్ణయిస్తున్నారు. రైతులుబాధ పడుతున్నారు. ఒకసారి ఇజ్రాయిల్ ఎగ్జాంపుల్ తీసుకుంటే అక్కడ ప్రతి పంటకు కమోడిటీ బోర్డు ఉంది. గోధుమ, ఆరంజి మొదలైన ప్రతి పంటకూ ఒక కమోడిటీ బోర్డు ఉంది. ఈ బోర్డులలో 50 శాతం పైగా రైతుల భాగస్వామ్యం ఉంది. హోల్ సేలర్స్, రిటైలర్స్, యూనివర్శిటీ సైంటిస్ట్‌లు వంటి ప్రతి ఒక్కరి భాగస్వామ్యం ఈ బోర్డులలో ఉండి రైతుకు లాభం వచ్చే దిశగా రేటు నిర్ణయిస్తారు. ఒకసారి సీజన్ మొదలై ధర ప్రకటిస్తే ఆ ధర ఇంటర్నేషనల్ ధరకంటే ఎక్కువ ఉంటే ఎట్టి పరిస్థితులలోనూ కాంప్రమైజ్ కాకుండా రైతుకు వాగ్దానం చేసిన ధరకే కొనడం జరుగుతుంది. ఒక వేళ ధర తక్కువ ఉంటే కమోడిటీ బోర్డే అ నష్టాన్ని భరించి రైతుకు నష్టం రాకుండా చేస్తుంది.

మన తెలుగుదేశం గవర్నమెంటు వారు రైతుకు అండగా ఉంటామంటారు. ఇజ్రాయిల్ టెక్నాలజీ కావాలని కుప్పంలో ఇంప్లిమెంట్ చేస్తున్నాము. రాష్ట్ర వ్యాప్తంగా ఇజ్రాయిల్ డ్రిప్ ఇరిగేషన్, స్ప్రింక్లర్ ఇరిగేషన్ పద్ధతులతో పోతున్నాము. రైతుకు లాభం కలిగే విధంగా కమోడిటీ బోర్డులను మన రాష్ట్రంలో ఒక పద్ధతి ప్రకారం ఇంప్లిమెంట్ చేస్తే ఈ దేశానికి మనం మార్గదర్శకంగా ఉంటామని సవినయంగా తెలియజేస్తున్నాను.

ఈ రోజు తిండి గింజలను సెల్ఫ్ సఫీషియెంట్‌గా సాధించాము. కానీ పల్సెస్‌లో సఫీషియంట్‌గా లేము. మన రాష్ట్రంలో మనకు 12 లక్షల టన్నుల అపరాలు అవసరం అయితే మన ఉత్పత్తి కేవలం 8 లక్షల టన్నులు ఉంది. కానీ భారత దేశ వ్యాప్తంగా పల్సెస్ విషయంలో స్వయంసమృద్ధి సాధించాము. ఆ క్రెడిట్ అంతా అప్పటి ప్రధాని రాజీవ్ గాంధీ గారికి దక్కుతుంది. పల్సెస్ టెక్నాలజీ మిషన్ పెట్టి ఇది సాధించాము.

ఆయిల్ సీడ్స్‌లో స్వయంసమృద్ధి లేదు. చాలా పెద్ద ఎత్తున ఎడిబుల్ ఆయిల్స్‌కు ఇంపోర్ట్స్ మీద ఆధారపడ్డాము. పామాయిల్ మీద ఆధారపడ్డాము. ఇటువంటి సందర్భంలో ఆయిల్ సీడ్ టెక్నాలజీ మిషన్ ఏర్పాటు చేశారు. ఆనాడు రాజీవ్ గాంధీ గారు దీనిని ఏర్పాటు చేసినప్పటికీ ఈ నాటికీ కూడా సత్ఫలితాలు సాధించలేకపోయాము. మనం రాష్ట్రంలో చూస్తే ఆయిల్ సీడ్స్‌లో అత్యధిక శాతం అనగా 80 శాతం నూనెగింజలు కేవలం వేరుసెనగకు మాత్రమే ఉంది. కానీ వేరుసెనగ వేసే రైతు ఎంత బాధలో ఉన్నాడంటే కాస్ట్ ఆఫ్ ప్రొడక్షన్ చాలా పెరిగింది. విత్తనం 2,500 క్వింటాళ్లు కొంటున్నాము. ఫెర్టిలైజరు గాని, పెస్టిసైడ్స్

గాని వాతావరణంలో ఉండే వర్షాభావ పరిస్థితుల వల్ల, పంట చాలా తగ్గిపోవడం వల్ల వేరుసెనగ వేయాలంటే రైతు భయపడి పోతున్నాడు. మనకు ఈ వేరుసెనగ గిట్టుబాటు కాదని గ్రహించాడు. Malasia is the largest producer of Palm oil . India is the largest consumer of Palm oil . మలేషియాలో ఉన్న వాతావరణం వంటిది ఉభయ గోదావరి జిల్లాలలోను, గుంటూరు, ఖమ్మం, కృష్ణా జిల్లాలలోనూ ఉన్నందున మలేషియా ుంచి జెనిటిక్ మెటీరియల్ ఇంపోర్ట్ చేసుకుని దానిని పెంచడానికి ప్రయత్నం చేస్తున్నాము. ఈ రోజు కాస్ట్ ఆఫ్ ప్రొడక్షన్ పెరగడం వల్ల చాలా మంది రైతులు బాధపడుతున్నారు. నేను గౌరవ మంత్రి గారి దృష్టికి తెచ్చేది, ఎడిబుల్ ఆయిల్స్‌లో సెల్ఫ్‌సఫీషియన్సీ సాధించాలంటే పామాయిల్ ఒక్కటే మార్గం తప్ప ఇంకొకటి కాదు. రైతు నష్టపోతున్న నష్టాన్ని ప్రభుత్వ పరంగా భరించవలసిన అవసరం ఉంది. అప్పుడే స్వయం సమృద్ధి సాధించగలుగుతాము. మనం టెక్నాలజీని ఇంకా ఇంప్రూవ్ చేసుకోవలసిన అవసరం ఉంది. క్రషింగ్ ప్లాంట్స్ ఇంకా ఎక్కువ రావాలి. ఆ దిశగా దృష్టి సారించాలి. అనంతపురం, మహబూబ్‌నగర్, చిత్తూరు ప్రాంతాలలోని వేరుసెనగ రైతుకు కాస్ట్ ఆఫ్ ప్రొడక్షన్ పెరిగి పోవడం వల్ల గిట్టుబాటు ధర రాక ఆత్మహత్య చేసుకుంటున్నాడు. ఈ రోజు కమర్షియల్ క్రాప్ వేసుకున్న రైతు ఆత్మహత్య చేసుకుంటున్నాడు. అనంతపురంలో ఆత్మహత్యలు చేసుకుంటున్నది వేరుసెనగ రైతులే. పరిస్థితి ఈమాదిరిగా ఉంటే ఈనాడు ఆయిల్ ఫెడరేషన్ తరఫున క్రషింగ్ ప్లాంట్స్, రాజీవ్ గాంధీ గారు ఏర్పాటు చేసిన ఆయిల్ టెక్నాలజీ మిషన్ ద్వారా , నేషనల్ డైరీ డెవలప్‌మెంట్ ద్వారా ప్రొఫెసర్ కురియన్ గారు దూరదృష్టితో మన రాష్ట్రంలో 3-4 ప్లాంట్స్ ఏర్పాటు చేయడం జరిగింది. మహబూబ్ నగర్ జిల్లా బీచ్‌పల్లిలో విజయవర్ధని సీడ్ ప్లాంట్ ఏర్పాటు చేశారు. అనంతపురంలోను, చిత్తూరు జిల్లాలో పీలేరులో కృష్ణదేవరాయ సీడ్ ప్లాంట్ -- వీటన్నింటినీ ఈనాడు మూసివేసి లిక్విడేట్ చేయడానికి సిద్ధమౌతున్నారు. కోపరేటివ్ సిస్టంలో ఎన్‌డిడిబి ఆధ్వర్యంలో రైతులకు ఇన్‌పుట్స్ ఇస్తున్నారు. రైతులకు గోడౌన్స్ కట్టిస్తున్నారు. పంటలకు ఈ ప్రాసెసింగ్ ప్లాంట్స్ ద్వారా లాభం చేయడానికి ప్రయత్నం చేస్తూ ఉంటే మీరు ఆయిలేసీడ్ ప్లాంట్స్ తీసి వేయడం సరైన చర్య కాదు. ఈరోజు మార్కెట్‌లో వేరుసెనగ విత్తనం కొనడం, శుద్ధి చేసి మళ్లీ విత్తనంగా ఎక్కువ ధరకు అమ్ముతున్నారు. లేకపోతే మలేషియా నుంచి దిగుమతి చేసిన క్రూడ్ పామ్ ఆయిల్ అమ్ముకోవడం వల్ల లాభాలలో నడుస్తుందని చెబుతున్నారే తప్ప రైతులకు లాభం కలిగే విధంగా ఉపయోగపడటం లేదు . ఈరోజు ఇటువంటి పెద్ద ప్లాంట్లను మూసివేయడానికి ప్రయత్నం చేయవద్దని మనవి చేస్తున్నాను. నేను కోరేది ఈ ప్రాంతాలలో వ్యవసాయాన్ని మనం అభివృద్ధిచేయడానికి మనం తప్పకుండా చర్యలు తీసుకోవలసిన అవసరం ఉంది. రైతుకు అండగా నిలబడవలసిన అవసరం ఉంది.

రేపు ఏప్రిల్ మొదటి వారంలో ' సాయిల్ టెస్టింగ్ వీక్ ' అంటున్నారు. సాయిల్ శాంపిల్స్ రాష్ట్ర వ్యాప్తంగా కలెక్టు చేసి, రైతుకు ఏ ఏ పంటలు వేస్తే బాగుంటుందో, ఏ రకాల ఎరువులు వేస్తే బాగుంటుందో చెప్పడానికి ప్రయత్నం చేస్తున్నారు. రాష్ట్రంలో మొదటి నుంచి 23 సాయిల్ టెస్టింగ్ ల్యాబరేటరీస్ ఉన్నాయి. దాని తర్వాత 1999 ఎన్నికలకు ముందు ఆదరాబాదరాగా అగ్రికల్చర్ మార్కెట్ కమిటీస్ డబ్బుతో ప్రతి రెవిన్యూ డివిజన్ హెడ్ క్వార్టర్స్‌లో 54 కొత్త సాయిల్ టెస్టింగ్ ల్యాబరేటరీస్‌ను పెట్టడం జరిగింది. సంవత్సరానికి 25 లక్షల మట్టి నమూనాలను పరీక్షించవలసి ఉండగా కేవలం 4 లక్షల నమూనాలను మాత్రమే పరీక్షిస్తున్నారు. అందుకు 77 లేబరేటరీస్ మాత్రమే మన రాష్ట్రంలో ఉన్నాయి. విచిత్రం ఏమిటంటే ఎక్విప్‌మెంట్ మాత్రం మనం కొన్నాం గానీ వాటిని పనిచేయించడానికి సిబ్బంది మాత్రం లేరు. ఆదరాబాదరాగా ఏదో చేయాలని చాలా ప్రయత్నం చేసినప్పటికీ సత్ఫలితాలు రావు . సద్వినియోగం కావు. ప్రతి సాయిల్ టెస్టింగ్ లేబరేటరీలో ముగ్గురు అగ్రికల్చర్ ఆఫీసర్లు ఉండాలి. మట్టి నమూనాల కోసం తర్ఫీదు పొందిన ఫీల్డ్ అసిస్టెంట్స్, ఇతర స్టాఫ్ ఉండాలి. రైతులను చైతన్య పరచి నమూనాలు తీసుకురా గలిగితే చాలా గొప్పగా ఉంటుంది.

మెట్ట సేద్యంలో సాయిల్ కన్సర్వేషన్ , మాయిస్చర్ కన్సర్వేషన్ చాలా ముఖ్యమైనవి. ఈ రెండూ చేయకపోతే మెట్ట రైతు బాగుపడడు. సాయిల్ కన్సర్వేషన్ అనేది కొత్త కాదు. ఒకప్పుడు అగ్రికల్చర్ డిపార్ట్‌మెంట్ ఆధ్వర్యంలో సాయిల్

కన్సర్వేషన్ గొప్పగా జరిగింది. వాలుకి అడ్డంగా కట్టలు కట్టి, దాని ద్వారా టాప్ సాయిల్ సారవంతమైనది కొట్టుకు పోకుండా ఆపు చేయడానికి ప్రయత్నం చేస్తున్నాము.

ను 1 . 20

సాధ్యమయినంతవరకు తద్వారా మనం వర్షం రనాఫ్‌ను ఆపడానికి ప్రయత్నం చేస్తున్నాము . మెట్టసేద్యం ద్వారా రైతు బాగుపడాలంటే వీలయినంతవరకు మెట్టపొలాలు చదును చేసుకుంటే రైతు నష్టపడవలసిన అవసరం ఉండదు . ఆ విధంగా ప్రభుత్వం కూడా ప్రయత్నించాలి . పొలం చదును అయినప్పుడు నీరు ఇంకడానికి అవకాశం ఉంటుంది . పెట్టుబడి రైతు ఏదయితే పెడతాడో ఒంద్రుమట్టి, ఫెర్టిలైజర్ వేసినదానిని భూమిలో ఇంకించడానికి అవకాశం ఉంటుంది . దీనివలన సారం రనాఫ్ కాదని మనవిచేస్తునానను . వాటర్‌షెడ్ కార్యక్రమం జరుగుతుంటే ఈ కార్యక్రమం పెద్దఎత్తున వర్షాభావ ప్రాంతాలలో, వర్షపీడిత, దుర్భిక్షప్రాతాలలో ఎక్కువగా చేయాల్సిన అవసరం ఉంది . ఇంతవరకు కొన్ని మండలాలు డార్క్, గ్రే మండలాలుగా గుర్తించడం జరిగింది . అలాంటి మండలాలో వాటర్‌షెడ్ కార్యక్రమం పెద్దఎత్తున చేయాల్సిన అవసరం ఉంది . 60 శాతం వరకు రైతులు మెట్టవ్యవసాయం మీద ఆధారపడ్డారు కాబట్టి దీనిని అభివృద్ధి చేయడానికి మనం ప్రయత్నించాల్సిన అవసరం ఉంది . మెట్ట వ్యవసాయంలో జెజెటొబా, జెజెదోబా అనే రిజనస్ ఫ్యామిటీకి చెందిన ఆముదం వంటి చెట్లకు సంబంధించి ప్లాంటేషన్స్ ఉన్నాయి . ఇవన్నీ ఆయిల్ ప్లాంట్స్ . వీటిద్వారా వచ్చే ఆయిల్ మనకు సబ్బుల తయారీలో, మెడిసెన్స్, పెస్టిసైడ్స్, మోటారు వెహికల్స్ ఇంధనంగా ఉపయోగపడుతుందని చెప్పడం జరుగుతున్నది . ఈ విధంగా కొత్త టెక్నాలజీ రైతులకు ఇవ్వడానికి ప్రయత్నం చేయాల్సిన అవసరం ఉంది . దీని విషయానికి వస్తే ఈనాడు మనం రైతాంగం పండించిన పంట గిట్టుబాటు కాకపోవడానికి ప్రధానకారణం డబ్ల్యు టి వో ఆర్గనైజేషన్ తప్ప మరొకటి కాదు . ఎవరైనా అనవచ్చు . మీరే సంతకం పెట్టారు కదా దానికి బాధ్యులు మీరే అని . మేము సంతకం పెట్టినా పివి నరసింహా రావుగారు ప్రధానమంత్రిగా వున్నప్పుడు సంతకం పెడితే 2003 లో క్వాంటిటేటివ్ రెస్ట్రిక్షన్ ఉంది . 2003 వరకు ఇంపోర్ట్స్ అనుమతి చేయవద్దు అనే నిబంధన ఉంది . దానిని పాటించకుండా 1999 లో కామర్స్ మినిస్టరుగా వున్న మురసోలి మారన్ గారు అమెరికా వెళ్లి క్వాంటిటేటివ్ రెస్ట్రిక్షన్స్ 14 వందల కమొడిటిస్ మీద తీసివేయడానికి సంతకం పెట్టడం జరిగింది . వారు ఎందుకు ఆ విధంగా సంతకం పెట్టారో చెప్పాల్సిన బాధ్యత ఉంది . పివి నరసింహా రావుగారి గవర్నమెంట్ ఆలోచన చేసింది 2003 ఇంకా 5 సంవత్సరాలు ఉంది . ఈ కాలంలో రైతు కొంతవరకు దీనికి అలవాటు పడతాడు, పోటీ తట్టుకోడానికి సిద్ధ పడతాడు అనే ఉద్దేశ్యంతో క్వాంటిటేటివ్ రెస్ట్రిక్షన్ పెట్టారు . దీనిని 4 సంవత్సరాలు ముందుగానే తీసివేయడం జరిగింది . ఉదాహరణకు పామ్ ఆయిల్ ఇంపోర్ట్ విపరీతంగా పెరగడం వలన గ్రౌండ్‌నట్ క్రాప్ పూర్తిగా నాశనం అయింది . వేరుశనగకు గిట్టుబాటు ధర రావాలంటే ఆయిల్ ధర కనీసం రు 40, 50 మధ్యలో ఉంటేనే వస్తుంది . మనం ఇంపోర్ట్ చేసుకునే పామాయిల్ రు 25 కిలో ఉంది . దీనితో రు. 45 కు దొరికే గ్రౌండ్‌నట్ ఆయిల్ ఏ విధంగా కాంపిటీటివ్ అవుతుంది ? వేరు శనగ రైతును బ్రతికించడానికి మీరు తప్పనిసరిగా పామాయల్‌పై ఇంపోర్ట్ డ్యూటీ వేయాల్సి ఉంటుంది . అమెరికా లాంటి దేశాలు ఇక్కడ నుండి చక్కెర ఇంపోర్ట్ చేసుకుంటే 244 శాతం ఇంపోర్ట్ డ్యూటీ వేస్తున్నారు . గ్రౌండ్ నట్‌కు 173 శాతం పాల పైన 82 శాతం ఇంపోర్ట్ డ్యూటీ వేస్తునానరు . యూపర్‌లో చూస్తే వీట్ పైన 167 శాతం ఇంపోర్ట్ డ్యూటీ వేస్తున్నారు . జపాన్ వీట్ ప్రొడక్ట్స్ పైన 387 శాతం ఇంపోర్ట్ డ్యూటీ వేస్తున్నారు . మన భారతదేశానికి వచ్చే గోధుమలు, మొక్కజొన్నలకు కేవలం 50 శాతం కూడా ఇంపోర్ట్ డ్యూటీ వేయడంలేదు . వాళ్లు 380, 350 శాతం వేస్తుంటే మనం 50 శాతం వేస్తే రైతు ఏ మాదిరిగా తట్టుకుంటాడు ? ఇంపోర్ట్ స్థాయికి మన రైతు ఎదగనంతవరకు మన రైతును కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వం మీద ఉంది . సిల్క్, సెరికల్చర్ రైతు చేస్తున్నాడు . సెరికల్చర్ అంటే ఒకనాడు సిరి, కల్చర్ రెండూ వున్నాయనే మాట చెప్పుకునే వారు . అది కూడా లాభం లేకుండా పోయింది . ముడి సిల్క్ చైనా నుండి చాలా తక్కువ ధరకు ఇంపోర్ట్ చేసుకుంటున్నారు . దీనిద్వారా మన ప్రాంత సిల్క్ అంతధర పెట్టి కొనే పరిస్థితి లేదు . ఇంపోర్ట్ సిల్క్‌ను కాంపిటీట్ చేయడానికి మన రైతులను ధర తగ్గించమనే పరిస్థితి ఉంది కాబట్టి గిట్టుబాటు ధర రావడంలేదు కాబట్టి అక్కడ కూడా కాంపిటీట్ చేయలేక పోతున్నాడు .

ఇంపోర్ట్ డ్యూటీలు మన పరిధిలో లేకపోవడంతో గవర్నమెంట్ ఆఫ్ ఇండియాకు చెప్పాల్సిన అవసరం ఉందని మనవిచేస్తునాను . ఆ విధంగా రైతును కాపాడాల్సిన అవసరం ఉందని మనవిచేస్తున్నాను . పంట యావరేజ్ పర్ హెక్టార్ ఈల్డ్ చూచినపుడు పక్కరాష్ట్రాలతో కంపేర్ చేస్తే మహారాష్ట్ర, కర్ణాటక, తమిళనాడు, వెస్ట్ బెంగాల్ చూచినపుడు వెస్ట్ బెంగాల్‌తో ఎక్కువగా పోలుస్తారు ఎందుకంటే అక్కడ కమ్యూ నిస్ట్ గవర్నమెంట్ ఉంది . పక్కనే వునన కర్ణాటక కాంగ్రెస్, మహారాష్ట్ర లో కూడా కాంగ్రెస్ వుంది . ప్రతి మాటకు ఈ రాష్ట్రాలతో పోల్చే మన ప్రభుత్వాన్ని ఈ విషయంలో కూడా పోల్చాలని కోరుతున్నాను . పర్ హెక్టారు ఈల్డ్ చెల్లించేవారు మన భారతదేశంలోనే 6, 7 సంస్థలు వునాయని మనవిచేస్తున్నాను . ఈల్డ్ పెంచడానికి ప్రయత్నం చేస్తేనే రైతుకు లాభసాటిగా ఉంటుందనే విషయం మనవిచేస్తున్నాను . సబ్సిడీలు తగ్గించడం ఒక అలవాటు, ఫ్యాషన్‌గా మారింది . దీనిని ఎందుకు తగ్గిస్తున్నారు . రై తు ఒక సంవత్సరం పట వేయకపోతే దేశ పరిస్థితి , రాష్ట్ర పరిస్థితి ఆలోచించాల్సిన అవసరం ఉంది . ఈ రోజు రైతు పండించిన పంట బఫర్‌స్టాక్స్ ఉంది కాబట్టి రెండు సంవత్సరాలు కరువు వచ్చినా 35 డడ 5 లక్షల టన్నుల బియ్యం తెచ్చుకున పనికి ఆహారం పథకం పెట్టి భోజనం చేయడం జరిగింది . వరద వచ్చినా మనకు వచ్చే బఫర్‌స్టాక్స్ వలన మూడు సంవత్సరాల వరకు ఇబ్బంది లేని పరిస్థితి ఉన్నపుడు అలాంటి రైతుకు సబ్సిడీ కొనసాగించాల్సిన అవసరం ఉంది . చాలా అభివృద్ధి చెందిన దేశాలలో చూస్తే ఆ దేశాలలో ఉండే వ్యవసాయ ఉత్పత్తుల మొత్తం విలువలో సబ్సిడీ శాతం జపాన్ 72 . 5 శాతం, కొలంబియా 54, దక్షిణ కొరియా 61, యూరప్ 37, చైనా 34 శాతం చొప్పున కమ్యూనిస్ట్ దేశాలు 1 . 7 వ్యవసాయ ఉత్పత్తుల మొత్తం విలువలో 34 శాతం సబ్సిడీ ఇస్తున్నాయి . పాకిస్థాన్ మనకంటే ఎకనామిక్‌గా పేదదేశం . పాకిస్థాన్ కూడా 24 శాతం , అమెరికా 28 .8 శాతం సబ్సిడీ ఇస్తుండగా ఇండియాలో మూడుశాతం మాత్రమే రైతుకు ఇస్తున్నారు . మూడు శాతం ఫెర్టిలైర్ పైన కూడా తీసివేశాము . మన జస్వంత్‌సింగ్‌గారు ఫెర్టిలైజర్ పై సబ్సిడీ తగ్గించారు దానిని విత్‌డ్రా చేయవద్దని దేశావ్యాప్తంగా వస్తే ప్రధానమంత్రిగారిని అడిగారు . ఈ విధంగా విజ్ఞప్తి వస్తుంది ఏమిచేయాలి అంటే ఆయన అది మీ అంతరాత్మకే వదిలివేస్తునాను అన్నారు . వారి అంతరాత్మ ఏమి చెప్పిందో తెలియదు గానీ సబ్సిడీ ఎత్తివేతను యధావిధంగా ఉంచారు . ఈ ప్రభుత్వంలో వుండే వ్యవసాయ శాఖ మంత్రి, ముఖ్యమంత్రిగారు గానీ ఒకసారి వారి అంతరాత్మలను ప్రశ్నించుకోవాలని తమద్వారా కోరుతున్నాను . రాష్ట్రంలో రైతు పరిస్థితి ఈ సబ్సిడీ కొనసాగిస్తే రైతు బ్రతికే పరిస్థితి ఏమిటని ఆలోచించాలని కోరుతున్నాను .

CHAIRMAN: You please continue in the next sitting.

## ప్రకటన

## గౌ. సభ్యుడు శ్రీ ఆర్. సాయినాథ్‌గౌడ్ అరెస్ట్ గురించి

CHAIRMAN: I am to announce to the House that the Superintending of Police of Ananthapur district informed that Sri R. Sainath Gowd, MLA was arrested at 9.50 a.m. on 12th March, 2003 under section 151 of Cr.P.C. while he along with others trying to stop certain express trains as part of rail roko programme at Guntakal.

The House is adjourned to meet again at 8.30 a.m. on Monday, the 17th March, 2003.

(The House then adjourned at 1.30 p.m. to meet again at 8.30 a.m. on Monday, the 17th March, 2003.)